

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 322, పేజీలు : 12 వెల : 6.50


సిఇసి, ఇసిల బిల్లుకు పార్లమెంటు ఆమోదం

5లో

తాజ్‌మహల్ కంటే అందంగా అయోధ్య మసీదు నిర్మాణం

# డిజిటల్ విద్యలో ముందంజ

## పేద పిల్లలకూ ఆధునిక విద్యావకాశాలు

## వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతాం

## 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణి చేసిన సిఎం జగన్



గురువారం చింతపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన సిఎం జగన్. చిత్రంలో మంత్రులు బొత్స, అమర్‌నాథ్

**పాడేరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నాకు కొండత అండ అడవితల్లి బిడ్డలేనని దేవుడుదయ మీ అందరి చల్లని దీవెనలతో ఈ రోజు మరో మంచి కార్య క్రమం ఇక్కడ నుంచి చేస్తున్నామని నా గిరిపుత్రుల స్వచ్ఛమైన మనసులు మధ్య నాకు కొండంత అండగా నిలబడే అడవి తల్లి బిడ్డల మధ్య, పేదల బిడ్డల బంగారు భవిష్యత్ కోసం ఒక గొప్ప కార్య క్రమం ఇవాళ్ల ఇక్కడ నుంచి జరుగుతుందని, ఈ మంచి కార్యక్రమం నా పుట్టిన రోజున మీ అందరి ఆశీస్సులు కోరుతూ మీ అందరి చక్కటి చిరు నవ్వుల మధ్య మీ అందరి ప్రేమానురాగాలు, ఆప్యా యతల మధ్య జరుపుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ట్యాబులు ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా చింతపల్లివచ్చిన సిఎం లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సిఎం ప్రసంగించారు. ఈ రోజు ఈ కార్యక్ర మానికి ఇక్కడికి వచ్చిన నా చిట్టి తల్లులు, పిల్లలు నా అక్కా చెల్లెమ్మలు, అవ్వాతాతలు సోదరులు, స్నేహితులు మధ్య ఈ కార్యక్రమం జరుపుకుంటూ మీ అందరి ప్రేమానురాగాలకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు అని అన్నారు.

**మన పిల్లలే మన భవిష్యత్ ... మన వెలుగు.....**

ఈరోజు ఇక్కడ నా ఎదుట ఉన్న పిల్లలు, రాష్ట్రంలో ప్రతి ఇంట ఉన్న పిల్లలు... ≫2

# అంగన్‌వాడీల డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలం

## 62 యేళ్లదాకా కొనసాగే అవకాశం

## కార్యకర్తల సేవా ప్రయోజనం పెంపు

## మహిళా, శిశుసంక్షేమ మంత్రి ఉషాశ్రీచరణ్



**విజయవాడ,ప్రభాతవార్తప్రతినిధి, డిసెంబరు 21:** అంగన్వాడీ కార్యకర్తలు సహాయకుల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని బాలింతలు, గర్భిణీలకు ఇక ఏమాత్రము ఇబ్బంది కలిగించకుండావెంటనే నిరసనను విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర స్త్రీ, శిశు వివలాంగులు మరియు మయో వృద్దుల సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. గురు వారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో వె.ఎస్ జమన్మోహన్ రెడ్డిఇచ్చిన హామీలను అన్నింటిని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నెరవేర్చడం జరిగిందన్నారు. అదే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు డిమాండ్లను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని ఇప్పటికే ప్రభుత్వంపలు ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 60 ఏళ్ల గిరిష్ట వయో పరిమితిని62 ఏళ్లకు పెంచడం జరిగిందన్నారు. సేవా ప్రయోజనంగా కార్యకర్తలకు ప్రస్తుతం చెల్లిస్తున్న ≫2

# పెన్షన్ ఇక 3 వేలు

## సామాజిక పింఛన్‌ను పెంచిన సర్కార్

## జనవరి నుంచి అమలు

**విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని సామాజిక పెన్షన్‌దారులకు ఫించను మొత్తాన్ని రూ.2750 నుంచి రూ.3000లకు పెంపు చేసింది.ఆ మేరకు ముఖ్యమం త్రి వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసారు.తాజా ఈ తీర్మానాన్ని అనుసరించి గురువారం ప్రభుత్వం జీవోను విడుదల చేసింది.సీఎం జగన్ ఎన్నికల వాగ్దానంలో పెన్షన్ మొత్తాన్ని ఏడాది రూ.250వరకు పెంచుకుని వెళ్తామని,గరిష్టంగా తమ పాలన కాలంలో రూ.3000లకు పెంచుతామని స్పష్టం చేసారు.ఆయన అన్నట్లు అధికారం చేపట్టిన వెంటనే ≫2

# 'తరలింపు' త్రిసభ్య ధర్మాసనానికి..

## ప్రభుత్వ కార్యాలయాలు విశాఖకు తరలింపుపై హైకోర్టు సింగిల్ బెంచి ఆదేశం

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ కార్యాలయాలు విశాఖకు తరలింపు వ్యవహారంపై దాఖలైన వ్యాఖ్యాలను త్రిసభ్య ధర్మాసనం పంపుతూ హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేసారు.మజిలీ కార్యాలయాల ముసుగులో ఎపి ప్రభుత్వ ప్రధాన ప్రధాన కార్యాలయాలన్నింటి విశాఖకు తరలిస్తోందని పిటిషనర్లు వాదించారు.దీనిపై ప్రభుత్వ అఫిడవిట్ దాఖలు చేసింది.అమరావతి రైతుల కొందరు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసారు.అమరావతి నుంచి కార్యాలయాన్ని విశాఖకు తరలిస్తున్నారని రాజధాని రైతుల వాదన,ఈ క్రమంలో గరువారం పిటిషనర్ తరపు వాదనలు విన్పించిన సందర్భంలో ఈ కేసులో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సిద్దమని స్పష్టం చేసారు.ఈ కేసు త్రిసభ్య ధర్మాసనానికి పంపాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు.ఆ పరిధిలో హైకోర్టు నిర్ణయం తీసుకునే లోపల ప్రభుత్వం ఎటువంటి కార్యాలయాలు ప్రభుత్వం చేయదని తెలిపారు.ఈ క్రమంలో పిటిషన్‌పై విచారణ జరిపిన నిమ్మగడ్డ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు కేసు త్రిసభ్య ధర్మాసనానికి పంపారు.

# మరో ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

## లోక్‌సభ నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** లోక్‌సభలో విపక్ష ఎంపిల సస్పెన్షన్‌ల పర్వం గురువారం కూడా కొనసాగింది. తాజాగా మరో ముగ్గురు ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిలు దీపక్ బైజ్, డికె సురేశ్, నకుల్‌నాథ్ అనుచితంగా ప్రవర్తించారంటూ స్పీకర్ ఓం బిర్లా వారిపై వేటు వేశారు. ఈ శీతాకాల సమావేశాల మొత్తానికి వీరిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇప్పటివరకు లోక్ సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎంపిల ≫2






గురువారం గుణదల మేరీమాత ఆలయంలో ప్రార్థనలు చేస్తున్న చంద్రబాబు దంపతులు

## గుణదల మేరీమాత ఆలయంలో
# చంద్రబాబు ప్రార్థనలు

**విజయవాడ,డిసెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ గుణదల మేరి(లూర్దు) మాత ఆలయంలో విపక్షనేత చంద్రబాబు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.తన సతీమణితో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకుని రోమన్ క్యాథిలిక్ సంప్రదాయక విధానంలో ప్రార్ధనలు చేసారు.బైబిల్‌లోని కొన్ని వ్యాక్యాలను ఆయన పఠనం చేసారు.ఏసుక్రీస్తును ఉద్దేశించి ఆయన ప్రార్ధనలు జరిపారు.గుణదల మేరిమాత ఆలయానికి విచ్చేసిన రోమన్ క్యాథలిక్ మత పెద్దలు క్రైస్తవ సంప్రదాయక విధానాల్లో ఘన స్వాగతం పలికారు. ఆయన కోసం వారు ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.విశాఖ నుంచి గురువారం విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబు,భువనేశ్వరి దంపతులు నేరుగా గుణదల మాచవరం డౌన్‌లోని మేరిమాత అమ్మవారి ఆలయానికి వచ్చారు. అక్కడ భారీ స్థాయిలో టిడిపి శ్రేణులు ఆయన స్వాగతం పలికాయి.

చంద్రబాబు వారితో క్లుప్తంగా మాట్లాడి ఆలయంలోకి వెళ్లి ప్రార్ధనలు చేసారు.వర్లరామయ్య, జవహర్‌బాబు.దేవినేని ఉమా,పర్చూరి అశోక్‌బాబు, కొల్లు రవీంద్ర,నాగుల్ మీరాల తదితర టిడిపి నాయకులు చంద్రబాబు ప్రార్ధనలు చేస్తున్న సందర్భంలో ఆయనతో ఉన్నారు. ప్రార్ధనల అనంతరం బాబు ఉండవల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.

## పెన్షన్ ఇక 3 వేలు

≫ ఈ పెన్షన్ మొత్తాన్ని రూ.2250కి పెంచి, ఏడాదికేడాది పెంచుకుంటూ వచ్చారు.గురువారం పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ జీవో ఎంఎస్‌నెంబరు 96ను ప్రభుత్వం జారీ చేసింది.వచ్చే ఏడాది జనవరినుంచి సామాజిక పెన్షన్లు రూ.3000లకు పెంచి లబ్దిదారులకు అందిస్తారు.పెన్షన్ పెంపు వృద్దులకు,వితంతు,ఒంటరి మహిళలకు ఇతర ఆ పరిధి లబ్దిదారులకు వర్తిస్తుంది.ఇక పెన్షన్ మొత్తాన్ని వచ్చే అయిదేళ్లలో రూ.6000లకు పెంచే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం!

## కొవిడ్‌తో మూగబోయిన గొంతు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** కొవిడ్ 19 సోకడం వల్ల 15 ఏళ్ల బాలికకు మాట పడిపోయిన ఉదంతం అమెరికాలో వెలుగు చూసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్ 2 వైరస్ నాడీ మండలాన్ని దెబ్బ తీస్తుందనడానికి ఇది సంకేతమని మెసాచుసెట్స్ కన్ను చెవి ఆస్పత్రి వైద్యులు చెప్పారు. 15 ఏళ్ల బాలిక కొవిడ్ 19 సోకిన 13 వారాలకు శ్వాస సమస్యతో ఆస్పత్రిలో చేరింది.

పరీక్షలు చేశాక ఆమె స్వరపేటికలో రెండు స్వర తంత్రులూ నిస్తేజమై గొంతు సంబంధ పక్షవాతం వచ్చినట్లు కనుగొన్నారు. ఆమె గొంతుకు వైద్యులు శస్త్రచికిత్సతో రంధ్రం చేసి గొట్టం పెట్టి ఊపిరి ఆడేట్టు చేశారు. ఇలా 13 నెలల పాటు కొనసాగింది.

# డిజిటల్ విద్యలో ముందంజ

≫ వీరే మన భవిష్యత్... వీరంతా మన వెలుగులు... వీరంతా మన తర్వాత, మనం వెళ్లిపోయిన తర్వాత కూడా మన రాష్ట్ర భవిష్యత్తును నిలిపి మన వారసులు... వీరి భవిష్యత్తు గురించి ఆలోచించి, మన రాష్ట్రంలో ఉన్న ప్రతి బిడ్డ, ప్రపంచంలో పోటీ పడే పరిస్థితిలోకి రావాలి. ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని ఆశిస్తూ... అధికారంలోకి వచ్చిన వెంటనే 55 నెలలుగా ప్రతి అడుగు కూడా ఒక విప్లవాత్మక మార్పును తీసుకొచ్చే దిశగా పడింది. అందులో భాగంగా వరసుగా రెండో ఏడాది ఈ రోజు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న 8వ తరగతి పిల్లలకు ట్యాబులిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజులు ట్యాబులు పంపిణీ....**

రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజుల పాటు ప్రతి ఎమ్మెల్యే ప్రతి మండలాన్ని సందర్శిస్తూ... ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్టుగా 10 రోజుల పాటు 8వ తరగతి పిల్లలకు ట్యాబులిచ్చే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

**ట్యాబులు పంపిణీ దశ్దాంలోనే గొప్ప మార్పు.....**

ఇవాళ మనం ఇచ్చేవి కేవలం ట్యాబులు మాత్రమే కాదు.. ప్రతి చెల్లెమ్మకూ ఒక మంచి అన్నగా, ప్రతి పిల్లాడికి, పాపకు ఒక మంచి మేనమామగా మన పిల్లలు మీద, మన పేద కుటుంబాల మీద మమకారంతో, తరతరాల పేదరికం సంకెళ్ల తెంచేందుకు భవిష్యత్తును మార్చేందుకు తీసుకొస్తున్న అనేక గొప్ప మార్పుల్లో ఈ ట్యాబులు పంపిణీ కూడా గొప్ప మార్పుగా రాబోయే దశాబ్దకాలంలో నిలిచిపోతుంది. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 8వ తరగతి పిల్లలకు 4,34,185 మందికి రూ.620 కోట్లు ఖర్చు చేస్తూ మన పిల్లల చేతుల్లో ట్యాబులు పెడుతున్నాం.. డిజిటల్ విప్లవంలో భాగంగానే గతేడాది కూడా నా పుట్టిన రోజున రూ.686 కోట్లతో 5.18 లక్షల ట్యాబులను పిల్లలకు, చదువులుచెబుతున్న టీచర్లకు పంపిణీ చేశాం. పిల్లలకు అవసరమైన బైజూస్ కంటెంట్‌నుకూడా ప్రతి ట్యాబులోనూ ఆఫ్‌లైన్‌లో సైతం పనిచేసేటట్టుగా అప్‌లోడ్ చేసి మరి ట్యాబులు పంపిణీ చేస్తున్నాం... ప్రతి పిల్లాడికి పాఠాలన్నీ పూర్తిగా సులభంగా అర్థం అయ్యేటట్టుగా, కష్టాన్నితగ్గించేటట్టుగా బైజూస్ కంటెంట్ లోడ్ చేసి పిల్లలకు అండగా నిలబడుతున్నామని తెలిపారు.ఈ ట్యాబుల విషయంలో నేను పిల్లలకు చెబుతున్నా... ట్యాబులు రిపేరుకు వస్తే ఎవరూ కంగారు పడకండని మీ హెడ్‌మాస్టారు దగ్గరికి వెళ్లి చెడిపోయిందని రిపేరుకిచ్చినా... లేదా తల్లిదండ్రులతో పాటు గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి ఇచ్చినా రెండు చోట్ల రశీదు ఇస్తారు.. వారం రోజుల్లోనే మీ ట్యాబ్ రిపేరు చేసి ఇస్తారు.. ఒక వేళ రిపేరు చేయలేకపోతే ఇంకో ట్యాబు మీ చేతిలో పెడతారు. ఈ ట్యాబులు విషయానికొస్తే... ఇవి సెక్యూర్డ్ మొబైల్ డివైస్ మేనేజ్‌మెంట్ అనే సాఫ్ట్‌వేర్ పెట్టడం జరిగిందని దీని వల్ల పిల్లలు పాఠాలు, లెర్నింగ్‌కు సంబంధించిన అంశాలు మాత్రమే చూడగలుగుతారు. పిల్లలు ఏం చూశారు... ఏం చదివారు అన్నది టీచర్లకు, తల్లిదండ్రులకు ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా తెలుస్తుంది. కాబట్టి తల్లిదండ్రులకు ఎలాంటి ఆందోళన, భయాలు అవసరంలేదు. ఈ ట్యాబులన్నీ పిల్లాలకు వాళ్ల చదువుల్లో మంచి చేసే ఒక గొప్ప ఇంధనంగా ఉంటుందని చెబుతున్నానన్నారు.

**రూ.33 వేల ఖరీదు చేసే ట్యాబ్, కంటెంట్ ఉచితంగానే....**

ఒక్కో పిల్లాడు చేతిలో పెడుతున్న ఈట్యాబ్ మార్కెట్ విలువ రూ.17,500. దీనికితోడు బైజూస్ కంటెంట్‌ను ఇస్తున్నామని, ఎవరైనా శ్రీమంతులు పిల్లలు బైజూస్ కంటెంట్‌ను కొనుగోలు చేసి, డౌన్లోడు చేసుకోవాలంటే రూ.15 వేలు కడితే తప్ప డౌన్లోడ్ చేసుకోలేని పరిస్థితి ఉందని అలాంటి ఈ కంటెంట్ ఉచితంగా డౌన్లోడ్ చేసి, ఈ ట్యాబులతో సహా ఇస్తున్నామని, ఇవాళ 8వ తరగతి విద్యార్థి తన చేతిలో పెట్టుకున్న ఈ ట్యాబ్, కంటెంట్ విలువతో కలుపుకుంటే రూ.33 వేలు విలువ చేస్తుందని అన్నారు. మరో ముఖ్య విషయం కూడా చెప్పాలి.. పిల్లలందరూ ఆంధ్రరాష్ట్రంలో బెస్ట్‌గా చూడాలని కాదు నేను పోటీపడుతున్నది. దేశంలోనే కాదు. ప్రపంచంలోనే నా పిల్లలు బెస్ట్‌గా ఉండాలని చూస్తున్నానని దాని కోసం ప్రయత్నం చేస్తున్నానన్నారు.

కాసేపటి క్రితం నా చెల్లెమ్మ భాగ్యలక్ష్మి ఈ నియోజకవర్గానికి సంబంధించి కొన్ని పనులు మంజూరు కోసం అడిగింది. బీటీ రోడ్లు, బ్రిడ్జిలు కోసం అడిగింది. అన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేసి అడుగులు వేగంగా వేయిస్తానన్నారు. ట్రైబల్ ప్రాంతాన్ని ఒక్కసారి చేస్తే ఆశ్చర్యం కలిగించే మార్పులు కనిపిస్తున్నాయని సాలూరులో మొట్టమొదటిసారిగా ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం వేగంగా జరుగుతోందని పార్వతీపురం, నర్సీపట్నం, పాడేరులో మూడు మెడికల్ కాలేజీలు వస్తున్నాయని, ఐటిడిఏ పరిధిలో పార్వతీపురం, సీతంపేట, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగంగా జరుగుతోందని కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ వేగంగా నిర్మాణం జరుగుతుందని, ఇవన్నీ గతంలో లేనివి కేవలం 55 నెలల్లో మీ బిడ్డ హయాంలో మాత్రమే జరుగుతున్నాయని మర్కొసారి గుర్తు పెట్టుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాని సీఎం వైఎస్ జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్నాథ్, బొత్స సత్యనారాయణ, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్, ఎంపీ మాధవి, విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్, ఓ.అభిషేక్, ఎమ్మెల్యేలు ఫాల్గుణ, ధనలక్ష్మి, పుష్ప శ్రీవాణి, చైర్‌పర్సన్ సుభద్ర, డా.శోభ స్వాతి రాణి, ఎమ్మెల్సీ రవిబాబు, అనంతబాబు, గిరిజన మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



గురువారం చింతపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్

# ప్రభుత్వం సానుకూలం

≫ రూ.50 వేలను, రూ.లక్షకు, సహాయకులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.20 వేలను రూ.40వలేకు పెంపు చేయడం జరిగిందని మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. అంగన్వాడీ సహాయకులకు కార్యకర్తలుగా నియమించేందుకు ప్రస్తుతం ఉన్న గరిష్ఠ వయస్సు 45ఏళ్లను 50 ఏళ్లకు పెంపుచేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రాజక్టు / సెక్టర్ సమావేశాలకు హాజరయ్యే అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు టిఎ/డిఎ క్లైమ్ చేసుకునే అవకాశం కూడా కల్పించడం జరిగిందని అందుకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ ఉత్తర్వులను ఇప్పటికే జారీ చేసినట్లు ఆమె తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అంగన్వాడీలకు గ్రాట్యుయిటీ చెల్లించే అంశంపై కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగిందని కేంద్ర నుండి సమాధానం రాగానే ఈ విషయాన్ని కూడా పరిశీలిస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతం అంగన్వాడీల గౌరవ వేతనం పెంచేందుకు ఇది సరైన సమయం కాదని ఆమె స్పష్టం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో ఉన్న 16,575 పట్టణ సముదాయల్లో గల 6,705 అంగన్వాడీ కేంద్రాల అద్దె భవనాలకు నవంబరు వరకు గల అద్దె బకాయిలు రూ.66.54 కోట్లను చెల్లించడం జరిగిందని మంత్రి ఉషశ్రీ చరణ్ వెల్లడించారు. అలాగే అంగన్వాడీ భవనాల నిర్వహణకు రూ.6.36 కోట్లు పరిపాలనా పరమైన ఖర్చులకు రూ.7.81 కోట్లు వెచ్చించడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు సహాయకులు ప్రతి ఒక్కరికీ యూనిఫారమ్ కింద ఆరు చీరలు అందించేందుకు 16 కోట్ల లను వారి విధి నిర్వహణ సులభతరంగా సాగేందుకు వీలుగా 85 కోట్ల రూ.లతో మొబైల్ ఫోన్లను కూడా సమకూర్చడం జరిగిందని అన్నారు. అంగన్వాడీల ద్వారా నాణ్యమైన సరుకులను పంపిణీ చేసే అంశాన్ని పర్యవేక్షించేందుకు దాదాపు 500 మంది సూపర్వైజర్లను కూడా ఈ ప్రభుత్వం నియమించినట్లు మంత్రి తెలిపారు. పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ అంగన్వాడీ కేంద్రాల తాళాలను ఎవరూ పగుల కొట్టలేదని, బాలింతలకు గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకై ఆయా జిల్లా కలెక్టర్లు కేంద్రాలను నడిపెలా చర్యలు తీసుకున్నారని ఆమె తెలిపారు.

# ఎంపీల సస్పెన్షన్

≫ సంఖ్య 100కి చేరింది. అలాగే ఉభయ సభల్లో కలిపి ఆ సంఖ్య 146గా ఉంది. మరోవైపు లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. సిఇసి, ఇసితో పాటు ది ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు 2023 లకు ఆమోదం తెలిపిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కన్నా ఒకరోజు ముందుగానే లోక్‌సభ సమావేశాలను ముగించారు. తొలుత గురువారం లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభం కాగానే పెద్ద సంఖ్యలో విపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడంపై ఈ ముగ్గురు ఎంపిలు నిరసన తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభలో ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా వారికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా వినకపోవడంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ ముగ్గురు ఎంపిల సస్పెన్షన్‌కు సంబంధించి తీర్మానం చేయడంతో ఈ ముగ్గురు ఎంపిలపై వేటు పడింది. ఇటీవల లోక్‌సభలో భద్రతా వైఫల్యంపై చర్చించాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ అంశంపై ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 143120
2nd Prize Rs.7000/- 34901
3rd Prize Rs.3500/-
01105 17650 42980 73426 76306
83252 84964 88146 98151 99619
4th Prize Rs.200/-
0021 1847 2816 3174 3843 4253 5817
6180 6877 8735
5th Prize Rs.100/-
0566 2325 2790 3084 4606 4665 4704
6158 6226 8404
6th Prize Rs.50/-
0209 1510 3375 4814 6175 7165 8467
0277 1588 3433 4843 6339 7221 8593
0292 1831 3562 4931 6468 7264 8618
0301 2104 3571 5059 6485 7350 8692
0472 2131 3639 5102 6629 7627 8801
0494 2237 3947 5358 6659 7633 8887
0536 2268 4071 5399 6729 7744 9229
0596 2422 4338 5475 6814 7880 9310
0854 2542 4475 5599 6833 7889 9555
0859 2582 4524 5621 6871 7952 9853
1014 2603 4546 5789 6993 7991
1087 2758 4595 5812 7065 8036
1133 3193 4625 5840 7123 8188
1192 3275 4705 5850 7133 8382
1413 3286 4707 6174 7146 8409

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 266757
2nd Prize Rs.7000/- 21018
3rd Prize Rs.3500/-
26679 28405 28755 57692 78098
83574 85093 92969 93312 94149
4th Prize Rs.200/-
0219 1423 1468 2668 2905 3409 5497
6144 8069 8646
5th Prize Rs.100/-
0570 1187 1417 1573 2095 3808 5241
6066 6759 7435
6th Prize Rs.50/-
0067 1114 2909 5098 7263 8381 9193
0291 1243 2910 5481 7449 8615 9222
0329 1324 2975 5660 7644 8698 9376
0332 1359 3059 5837 7662 8776 9758
0430 1426 3099 6088 7782 8786 9794
0456 1627 3671 6151 7795 8797 9841
0494 1831 3684 6161 7804 8856 9873
0499 1962 3695 6211 7846 8857 9915
0606 1996 3735 6275 7898 8945 9942
0621 2138 3922 6579 7958 8973 9974
0646 2233 4110 6976 7998 9070
0781 2324 4817 7001 8105 9089
0911 2509 4838 7118 8221 9109
0960 2613 4903 7161 8249 9111
1038 2851 4990 7253 8358 9120

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 756431
2nd Prize Rs.7000/- 99408
3rd Prize Rs.3500/-
12766 13119 21516 36919 55672
59465 60913 74260 80075 98173
4th Prize Rs.200/-
1268 2104 2973 3967 4203 5402 6594
9075 9372 9810
5th Prize Rs.100/-
0054 0381 2012 2350 4512 5617 6359
6738 7433 9822
6th Prize Rs.50/-
0092 2032 3047 4490 5880 7604 9030
0176 2112 3070 4554 6004 7682 9101
0292 2143 3268 4696 6115 7894 9172
0366 2217 3359 4799 6325 8158 9314
0371 2220 3485 4900 6599 8213 9326
0545 2263 3581 4901 6630 8219 9558
0597 2437 3602 4958 6654 8363 9638
0661 2455 3777 5190 6745 8405 9646
0736 2508 3795 5191 7044 8454 9739
0853 2684 3830 5244 7135 8481 9963
0996 2700 3854 5313 7235 8709
1006 2733 3931 5471 7272 8757
1746 2949 4246 5583 7338 8834
1903 3003 4272 5752 7374 8942
2025 3025 4469 5826 7537 8967

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 345929
2nd Prize Rs.7000/- 27930
3rd Prize Rs.3500/-
01034 03864 26203 28751 33525
34304 62291 74628 94705 98627
4th Prize Rs.200/-
0685 2062 3341 3641 4692 5808 6667
7406 9091 9668
5th Prize Rs.100/-
0046 2144 5394 7029 7288 7291 7644
7662 8009 9148
6th Prize Rs.50/-
0074 1242 2389 3529 5663 7616 9325
0092 1310 2447 3626 5817 7636 9349
0184 1385 2541 3735 6231 7876 9369
0197 1585 2737 3786 6397 7900 9405
0255 1656 2751 3848 6445 8141 9425
0278 1850 2771 4076 6825 8203 9483
0384 1971 2824 4527 6924 8313 9499
0501 2038 2930 4684 6960 8363 9625
0525 2078 2944 4989 7122 8391 9643
0674 2160 3041 5053 7163 8468 9747
0875 2172 3256 5064 7313 8510
0982 2231 3413 5532 7394 8706
1033 2284 3473 5585 7519 8717
1122 2361 3506 5600 7556 8774
1201 2372 3507 5646 7561 9184

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 518568
2nd Prize Rs.7000/- 92279
3rd Prize Rs.3500/-
00079 06305 06709 28335 36718
44502 50254 52902 67267 87113
4th Prize Rs.200/-
1802 1863 2618 4262 7837 7890 8100
8161 9127 9334
5th Prize Rs.100/-
0462 1455 1587 2766 3108 3410 4068
6454 9288 9971
6th Prize Rs.50/-
0234 2317 3623 5177 6943 8249 9038
0412 2400 3894 5306 6987 8417 9084
0523 2442 3911 5344 7052 8434 9154
0593 2474 4014 5473 7150 8435 9513
0742 2491 4175 5482 7206 8443 9543
0870 2550 4307 5512 7244 8531 9621
0928 2635 4332 5538 7254 8561 9650
1010 2722 4652 5678 7359 8619 9767
1220 2846 4680 5759 7410 8642 9856
1417 2905 4848 5902 7477 8712 9873
1441 2975 4866 5929 7654 8768
1590 3001 4886 6011 7765 8820
1864 3235 4903 6230 7968 8838
2143 3403 4961 6312 8170 8840
2187 3466 5098 6701 8237 9023

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 479497
2nd Prize Rs.7000/- 85373
3rd Prize Rs.3500/-
19576 25154 34471 46331 58938
73721 82645 85975 92854 94674
4th Prize Rs.200/-
2270 4054 4443 4446 6295 6668 6904
7075 9388 9432
5th Prize Rs.100/-
0429 0808 1206 2101 2623 3499 3812
7904 8937 9120
6th Prize Rs.50/-
0026 1452 3265 5053 6839 8244 9054
0062 1543 3290 5134 6847 8305 9119
0360 1544 3400 5270 6937 8521 9311
0560 1656 3435 5562 6989 8572 9355
0857 1674 3561 5609 7139 8579 9375
0863 2022 3876 5672 7156 8589 9672
0935 2119 3934 5696 7205 8649 9748
0954 2256 4073 5802 7206 8699 9784
0961 2351 4182 5896 7320 8755 9794
0994 2678 4285 6577 7563 8817 9917
1052 2721 4294 6594 7801 8822
1106 3008 4482 6603 7922 8886
1212 3014 4486 6619 7927 9011
1220 3071 4518 6767 8128 9015
1369 3234 4556 6828 8187 9016

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 621141
2nd Prize Rs.7000/- 18014
3rd Prize Rs.3500/-
12271 23943 25857 36018 46588
55301 79278 86365 97199 99663
4th Prize Rs.200/-
1007 2905 3041 7109 7429 7883 8358
9248 9669 9772
5th Prize Rs.100/-
0596 0758 0786 1726 4060 4328 4469
8152 9387 9451
6th Prize Rs.50/-
0044 1770 3155 4687 6489 7557 9203
0329 1775 3169 4715 6582 7728 9303
0538 1959 3278 4739 6656 7783 9315
0757 2134 3298 4867 6706 7868 9413
0922 2232 3327 4996 6768 7912 9514
1009 2345 3441 5536 6870 8010 9541
1216 2388 3645 5551 6871 8117 9674
1326 2409 4230 5624 6891 8239 9801
1373 2510 4297 6048 6944 8304 9847
1415 2553 4326 6131 7195 8384 9970
1440 2583 4442 6139 7235 8505
1454 2712 4467 6153 7309 8681
1479 2822 4587 6160 7383 8874
1583 2975 4600 6228 7432 9090
1649 3079 4634 6325 7504 9118

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 843720
2nd Prize Rs.7000/- 23481
3rd Prize Rs.3500/-
00023 40334 41136 69637 77335
84763 86323 92904 96597 97563
4th Prize Rs.200/-
0384 1234 1285 1287 1765 1974 2685
3654 3873 4918
5th Prize Rs.100/-
1061 3006 6980 7099 7308 7611 7756
8673 9217 9826
6th Prize Rs.50/-
0007 1783 3441 4434 6259 7865 8705
0008 1816 3463 4648 6333 7938 8801
0408 1865 3505 4921 6388 7983 8965
0522 2161 3660 5049 6704 8002 9088
0565 2169 3827 5122 6858 8092 9094
0577 2323 3857 5285 6945 8154 9148
0660 2571 4037 5318 7210 8207 9277
0865 2594 4078 5492 7318 8244 9476
1142 2765 4096 5741 7354 8335 9523
1232 2788 4233 5753 7392 8378 9702
1249 2804 4289 5860 7428 8445
1379 2817 4311 5898 7429 8467
1508 2954 4362 5996 7514 8499
1547 3137 4386 6164 7619 8628
1574 3332 4404 6170 7801 8680

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 934286
2nd Prize Rs.7000/- 53763
3rd Prize Rs.3500/-
03228 09597 12537 36908 53046
57922 63393 79035 82944 84231
4th Prize Rs.200/-
0222 0892 1037 1544 4341 4774 6578
6861 7127 8619
5th Prize Rs.100/-
0084 0652 1689 3887 4452 4618 5597
5731 7643 9441
6th Prize Rs.50/-
0259 1846 2852 4489 5538 7377 8695
0446 1902 2914 4536 5574 7397 8799
0537 1925 2990 4548 5719 7534 8993
0706 2108 3031 4554 5761 7618 8999
0996 2124 3051 4564 5925 7776 9157
1018 2211 3071 4751 6147 7786 9178
1109 2409 3511 5019 6309 7838 9360
1236 2472 3566 5158 6365 7944 9525
1338 2570 3865 5188 6600 7977 9655
1482 2595 3938 5195 6736 7990 9883
1535 2602 4040 5234 6826 8061
1560 2610 4063 5328 6905 8131
1579 2613 4255 5444 6942 8177
1587 2757 4401 5447 6949 8294
1627 2847 4419 5464 6959 8650

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 732918
2nd Prize Rs.7000/- 67502
3rd Prize Rs.3500/-
02223 03429 06277 16956 23835
39121 64964 65712 93706 97882
4th Prize Rs.200/-
0981 1624 3635 3826 6243 6716 6794
7661 8261 8465
5th Prize Rs.100/-
1664 3450 3896 4853 5139 6517 7050
8327 9043 9632
6th Prize Rs.50/-
0133 1544 3273 4728 5953 7028 8745
0164 1560 3308 4736 5995 7107 8855
0184 1610 3349 4744 6205 7381 8870
0243 1682 3572 4886 6218 7501 8952
0290 1830 3617 4921 6285 7627 8994
0371 1934 3668 4949 6373 8059 8997
0474 2153 3813 5101 6379 8239 9135
0514 2234 4106 5212 6414 8243 9646
0537 2306 4222 5358 6474 8307 9894
0540 2373 4263 5458 6711 8415 9947
0636 2490 4390 5549 6733 8455
0728 2635 4504 5698 6849 8543
0786 3105 4543 5845 6922 8576
0873 3141 4599 5879 6971 8579
1422 3221 4690 5917 6990 8708

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 258328
2nd Prize Rs.7000/- 82144
3rd Prize Rs.3500/-
14419 25338 25802 36865 47401
58658 69521 69878 71527 93287
4th Prize Rs.200/-
0062 0514 0714 0767 1105 1177 7510
7631 8150 8185
5th Prize Rs.100/-
1330 2978 5900 7559 8032 8300 8687
9108 9414 9973
6th Prize Rs.50/-
0000 1363 2841 4501 6227 7742 9273
0005 1445 2845 4612 6310 7870 9585
0035 1716 3002 4709 6416 7887 9630
0227 1733 3079 4783 6621 7918 9659
0267 2056 3094 4824 6646 8078 9684
0440 2218 3175 4853 6666 8178 9706
0572 2223 3489 4955 6697 8268 9813
0590 2293 3601 5000 6913 8293 9881
0651 2370 3907 5298 7103 8302 9902
0958 2374 3993 5302 7288 8363 9912
1041 2421 4011 5383 7350 8716
1257 2426 4156 5596 7434 8743
1287 2442 4207 5633 7541 8805
1288 2542 4319 5725 7629 8851
1294 2811 4442 5929 7637 8940

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 135990
2nd Prize Rs.7000/- 79224
3rd Prize Rs.3500/-
13971 24678 35471 46544 57151
68654 79864 81281 81871 92980
4th Prize Rs.200/-
0124 1509 2712 3809 3844 3996 4578
6469 6760 8836
5th Prize Rs.100/-
0746 1392 3136 5302 5910 6626 8766
8903 9735 9835
6th Prize Rs.50/-
0050 1373 2828 4326 5304 7244 8907
0119 1490 2853 4329 5727 7288 8923
0197 1536 2872 4375 5950 7316 9045
0219 1759 2981 4428 5982 7580 9426
0354 1764 2990 4813 6011 7649 9595
0383 1765 3192 4823 6041 7727 9705
0533 1768 3193 4828 6199 7792 9782
0623 1835 3313 4877 6525 7866 9913
0696 1935 3529 4921 6553 8207 9932
0708 2171 3538 5012 6561 8280 9959
0784 2263 4036 5058 6650 8487
0969 2285 4043 5108 6680 8505
1237 2624 4054 5141 6781 8527
1319 2627 4072 5163 6974 8785
1360 2665 4312 5176 7196 8828

# ఆహారశుద్ధిలో కొత్త విధానాలు

## ఈ రంగంలోకి ఉద్యానసాగు పరిధిలోని అన్ని పంటలు

## శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంకు: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు ఆదేశించారు.రైతులను ఉద్యానపంటల సాగులో ప్రోత్సహించేందుకు అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థికవనరుగా గుర్తించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు. అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు.ఆహరశుద్ధి రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు. రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు. ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్థితి గతులకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ధి విధానం అమల్లోకి వచ్చినందున రైతుభరోసా కేంద్రాలు ప్రాధమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమ ంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్ష కేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో వ్యవసాయ, ఉద్యానశాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ప్రాసెసింగ్ రంగంలో మామిడి,అరటితో ,చినీ,బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన రంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందనా న్నరు,దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టంకాగలమనే నమ్మకం,గ్యారెంటీని కలుగుతుందన్నారు.రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు,ఇతరంశాలపైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఆయా పథకాలను అమలుచేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలు మార్గదర్శకాలు, సూచనలు చేసారు.రైతులకు అవసరమై పనిముట్లను రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహరశుద్ధిలో కొత్త విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడంతో ప్రభుత్వం రాష్ట్రంలో అందుబాటులో వున్న వివిధ వనరుల్ని దృష్టిలో ఉంచుకుని ఈ విధానాన్ని రూపొందించినట్లు స్పష్టం చేసింది. ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు కోసం విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి అధికారయంత్రాంగం కార్యచరణ చేపట్టింది. ఇందుకు అనుగుణంగా భూమిని సిద్ధం చేసే దిశలో చర్యలు చేపట్టింది.ఈ కార్యకలపాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమాచారాన్ని సేకరించారు.ఎంత వరకు ల్యాండ్‌బ్యాంకు ఏర్పాటు చర్యలో పురోభివృద్ధి చోటు చేసుకున్నదనే అంశంపై అధికారులతో చర్చించారు.ఆహారశుద్ధి విధానంలో భాగంగా చేపట్టే చర్యలకు అనుగుణంగా రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకుఅందుబాటులో ఉందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.

వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల కోసం కూడా ఇది ఉపయోగపడుతుందని సిఎం జగన్ తెలిపారు. ఆహారశుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు..వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే అనుమతులు జారీ చేసినందున ఆ దిశలో నియామకాలు వెంటనే పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పోరేట్ ఆస్పత్రులకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు మనం రూపొందించుకున్న కార్యచరణకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరగాలన్నారు.రాష్ట్ర, జిల్లా స్థాయిలో డాక్టర్లు, వైద్య సిబ్బందిని పెద్ద సంఖ్యలో నియమించడానికి ప్రభుత్వ పరంగా ఇందుకు అనుమతులను ఇచ్చినట్లు తెలిపారు.

త్వరలోనే నియామక ప్రకియ పూర్తి చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో డైరెక్టర్ మెడికల్ విద్య, ఎపి వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కింత ఆస్పత్రుల్లో మొత్తం 7,590 రెగ్యులర్ పోస్టుల భర్తీకి అనుమతించి ఇప్పటివరకు 6,106 పోస్టులను భర్తీ చేసినందున మిగిలిన నియామకాలు వెంటనే జరగాలన్నారు. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ మెడికల్ విద్య, ఎపి వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కింద 2,120 పోస్టులు మంజూరును మనం చేసినప్పటికి 1,528 పోస్టులను భర్తీ చేశామన్నారు.మిగిలినవాటి పరిస్థితి ఏమిటని అధికారులను సీఎం జగన్ ప్రశ్నించారు. 592 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు వైద్య శాఖ అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. జిల్లా స్థాయిలో మిగతా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని వీలైనంత త్వరగా భర్తీ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.వీటితో పాటుగా నూతనంగా ప్రకటించిన నోటిఫికేషన్‌లకు అనుగుణంగా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.8.16, అశ్విని రా.9.35,
వ.సా.5.41-7.15, దు.ఉ.8.45-9.30
2) మ.12.28-1.12
శుభసమయం ఉ.6.00-6.40, మూల కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దురభ్యాసాలకు దూరంగా ఉంటారు. నూతనమైన ఉద్యోగ అవకాశాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గుడుపుతారు. ఆరోగ్య జాగ్రత్తలు అవసరం.

**మిథునం :** పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి.

**కర్కాటకం :** పరపతిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకోగలుగుతారు. వస్తు లాభం

**సింహం :** అనుమానాస్పదమైన వ్యవహారాలకు దూరంగా ఉంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**కన్య :** కార్యాలయాలలో ఉద్యోగస్తులు ఉన్నతాధికారుల మందలింపులను చవి చూడవలసి వస్తుంది.

**తుల :** వ్యాపారాలలో లాభాలు మీరు ఆశించిన మేరకు ఉంటాయి. గ్రూపు రాజకీయాలను నడుపుతారు.

**వృశ్చికం :** పోటీ పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. పక్షపాత వైఖరిని అవలంబిస్తారు.

**ధనుస్సు :** విదేశీయాన ప్రయత్నాలలో సాంకేతిక లోపాలను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నాలను సాగిస్తారు.

**మకరం :** అలౌకిక విషయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. రహస్య చర్చలు చేస్తారు. ఫలం చెందుతారు

**కుంభం :** అంతరంగిక సిబ్బంది, మరియు ముఖ్య సహచర సిబ్బంది యొక్క పనితీరు మెరుగ్గా ఉంటుంది.

**మీనం :** అంతరంగిక చర్చలను సాగిస్తారు. విలువైన బహుమతులను అందుకునే సూచనలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కం. హైదరాబాద్

# ఘనంగా సిఎం జగన్ 51వ జన్మదిన వేడుకలు

- ప్రధాని నరేంద్రమోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, మహేష్‌బాబు, నాగార్జున పలువురు నేతలు, ప్రముఖుల శుభాకాంక్షలు



కేక్ కట్ చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ. డిసెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి 51వ జన్మదిన వేడుకలను వైకాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసారు. జన్మదిన కార్యక్రమం సందర్భంగా సీఎం జగన్‌కు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్,సూపర్‌స్టార్ మహేష్, కింగ్ నాగార్జున,హీరో విశాల్,నటుడు,ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మీడియా సలహాదారులు ఆలీతదితరులు శుభాకాంక్షలు తెలిపారు.కుటుంబసభ్యుల సమక్షంలో ఉదయం సీఎం జగన్ తన పుట్టిన రోజు శుభాకాంక్షలు జరుపుకున్నారు.అనంతరం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామానికి తరలివెళ్ళారు.అక్కడ ఆయన పాఠశాల విద్యార్థుల నడుమ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నట్లు సమాచారం.జన్మదినం సందర్భంగా ఆయన అధికార,విపక్షనేతలు శుభాకాంక్షలు తెలిపారు.విపక్షనేతలు చంద్రబాబు,లోకేష్,పవన్ కల్యాణ్‌లు ఆయన సామాజిక మాధ్యమాల ఆధారంగా శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్‌కు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు బొత్స సత్యనారాయణ,,ఆదిమూలపు సురేష్,పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, జోగి రమేష్,ఆర్‌కె రోజా,తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,సీఎం ఎగ్జిక్యూటివ్ ప్రధాన కార్యదర్శి ,ఎంపీలు వల్లభనేని,బాలశౌరి, ఎంఎల్‌ఎలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,ఎంఎల్ఎలు జోగిరమేష్,మల్లాది విష్ణువర్ధన్,మెరుగునాగార్జున, ఎంఎల్‌ఊ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీలు ఎలు బొక్కా మాణిక్యవరప్రసాద్,మొండితోక అరుణ్‌కుమార్, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ,ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,సీఎంవో అధికారులు సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.సీఎం జగన్ చింతపల్లి తరగతి విద్యార్థులకు సీఎం జగన్ పంపిణీ చేసేందుకు వెళ్ళడానికి ముందు ఆయన పుట్టిన రోజు సందర్భంగా తల్లి వైఎస్ విజయమ్మ ఆశీస్సులు అందించారు.ఆయన చిన్నాన్న వైవి సుబ్బారెడ్డి ఆయన సతీమణి సీఎం జగన్‌కు శుభాకాంక్షలు అందించారు.ఆయనకు భార్య భారతీరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.పుట్టిన రోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు.పుట్టిన రోజు సందర్భంగా వేదపండితులు,అర్చకస్వాములు జగన్‌ను వేదాశీర్వచనం చేసారు..వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు దీమా ఉన్నారన్నారు.ఆయన పుట్టిన రోజు వేడుకలను రాష్ట్ర ప్రజలు పండుగగా జరుపుకుంటున్నారని తెలిపారు.గత ఏడాదిన్నకార కాలంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు రూ.60వేల కోట్లు నిధులు ప్రజల అకౌంట్‌కు చేరినట్లు తెలిపారు,ప్రతి పేదవాడికి సొంత ఇళ్ళు ఉండాలనే కలకు సీఎం జగన్ శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు.వన్‌టైమ్ సెటిల్‌మెంట్(ఓటీఎస్) ద్వారా గృహరుణ లబ్ధిదారులకు ఇంటిపై సొంత హక్కులుతో పాటు రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు,.కోవిడ్ నేపథ్యంలో రాష్ట్రంలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయన్నారు.జగన్ స్ఫూర్తితో యువకులు ఈ విషయాన్ని గమనించి రక్తదానం చేయడం సంతోషమనా న్నరు.రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షులు ఎంవిఎస్ నాగిరెడ్డి కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అక్కడ జౌట్ సోర్సింగ్ సిబ్బందితో నాగిరెడ్డి కేక్ కట్ చేయించారు.ఎంఎల్‌సితలశిల రఘురామ్,ఎంఎల్‌ఏ వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో, విజయవాడ నగరంలో ఎంఎల్ఏలు మల్లాది విష్ణు,వెల్లంపల్లి శ్రీనివాస్.జగ్గయ్యపేటలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,పెడనలో మంత్రి జోగి రమేష్,ఏలూరు జిల్లాలో మాజీ మంత్రి ఆళ్ళనాని,సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి.మంత్రి చెన్నబోయిన వేణుగోపాల్,ధరాృన ప్రసాదరావు.విశ్వరూప్,కొట్టు సత్యనారాయణ తదితర మంత్రుల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో రక్తదాన శిబిరాలు జరిగాయి.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మంత్రులు,ఎంఎల్ఎలుఅన్నదాన శిబిరాలు నిర్వహించారు,సజ్జల రామకృష్ణారెడ్డి,మాజీ మంత్రులు పేర్నినాని,కొడాలి నాని సీఎం జగన్‌ను స్వయంగా పుష్పగుచ్ఛాలను అందించి,జన ్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి రోజా సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆర్కె రోజా క్రీడా సాంస్కృతిక సంబరాలు నిర్వహించారు,

సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

డిల్లీలో ఏపీ బవన్‌లో వైకాంగ్రెస్ ఎంపీలు సీఎం జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అమెరికా,బ్రిటన్, మలేషియా. థాయ్‌ల్యాండ్, గల్ఫ్‌తదితర దేశాల్లోని జగన్ అభిమానులు ఆయన పుట్టిన రోజు వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు.



## వలస నేతలతో చంద్రబాబు సభలు!

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ఆక్షేపణ

**విజయనగరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి** ప్రజా బలం కోల్పోయిన చంద్రబాబు వలస నేతలతో సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఏపీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆక్షేపించారు. జిల్లాలోని భోగాపురం మండలం పోలిపల్లిలో జరిగిన యువగళం ముగింపు సభలో టీడీపీ-జనసేన నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం సభకు రానని పవన్ కళ్యాణ్ మొరాయిస్తే బతిమాలేందుకు ఆయనింటికి వెళ్ళే దుస్థితికి చంద్రబాబు దిగజారి పోయారని కోలగట్ల ఎద్దేవా చేశారు. జనాదరణ కోల్పోయారు కాబట్టే పవన్ కళ్యాణ్, బాలకృష్ణలను వెంటేసుకుని చంద్రబాబు యువగళం సభ నిర్వహించారని అపహాస్యం చేశారు. అధికారంలోకి రావాలనే ఆరాటమే తప్పించి ప్రజలను ఏ విధంగా ఆదుకుంటారూ, ఏ విధంగా ప్రజలకు మేలు చేస్తారని యువగళం సభలో ఒక్కరు ఒక్క ముక్క కూడా చెప్పలేదని, చెప్పలేకపోయారని కోలగట్ల విమర్శించారు. టీడీపీ సభలకు జనం రారని తెలిసే రాష్ట్రవ్యాప్తంగా జన సమీకరణ చేశారని ఆక్షేపించారు. సభ ఆద్యంతం ఆత్మ స్తుతి-పర నింద తప్పించి మరొకటి లేదని, ఎంతసేపూ సీఎం జగన్‌ను విమర్శించడానికీ, ఆరోపణలు గుప్పించడంతోటే సరిపెట్టారని ఎద్దేవా చేశారు. లోకేష్ పాదయాత్రలో తన అనుభవాల గురించి గానీ ప్రజల సమస్యల గురించి గానీ యువగళం సభలో ఒక్క ముక్క కూడా చెప్పలేకపోయారన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు తెల్లవారుజామున తెరచుకోనున్న వైకుంఠద్వారం

- 2గంటల నుండి ప్రముఖులకు దర్శనభాగ్యం
- సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న వైకుంఠద్వారాలు శనివారం(రేపు) వేకువజామున తెరచుకొంటున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన తరువాత శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 1.45గంటలకు బంగారువాకిలి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరుస్తారు. అనంతరం తెల్లవారుజామున 2గంటల నుంచి తిరుమలకు చేరుకున్న ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు పరిమితంగా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. ప్రముఖులందరికీ హారతిలేని లఘు దర్శనం కల్పించేలా ఆలయంలో ఏర్పాట్లు చేశారు. ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి గత నెలరోజులుగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, పోలీసు యంత్రాంగం, ఆలయ అధికారులు కసరత్తుచేశారు. ప్రణాళికలు రూపొందించి ఆ దిశగా ప్రముఖులకు, సామాన్యభక్తులకు చిన్నపాటి ఇబ్బందులు కలగకుండా వైకుంఠద్వార దర్శనం చేయించనున్నారు.

రాజ్యాంగపరిధిలోని ప్రముఖులకు పద్మావతి విశ్రాంతి గృహం విచారణ కార్యాలయం పరిధిలోని అన్ని అతిథి,విశ్రాంత గృహాల గదులు కేటాయింపుకు వసతి కల్పన విభాగం సిబ్బందికి సూచనలు చేశారు.

ఎక్కడికక్కడ వసతి,దర్శన టిక్కెట్లు జారీకి సులభమార్గం చేపట్టారు.

**- రేపు ఉదయం స్వర్ణరథం:** ముక్తికి మార్గమైన పవిత్రంగా భావించే ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగనుంది.శ్రీదేవిభూదేవిన వేంతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పూర్తిగా టిటిడి మహిళ ఉద్యోగులు ఈ స్వర్ణరథం లాగుతారు.

## భక్తులకు సంయమనంతో సేవలు

- ఆలయంలోపల,వెలుపల భద్రత లక్ష్యం

**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో రెండురోజుల్లో తెరచుకోనున్న వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు భద్రత,సేవా భావంతో విధులునిర్వహణపై బుధవారం తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్ సమీక్షించారు. తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన



సూచనలు చేశారు. అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలతో సమీక్ష జరిగింది.

## సిఎం జగన్ రాష్ట్రాన్ని మరోసారి పరిపాలించే శక్తిని ఇవ్వాలని వేడుకున్నా :మంత్రి మేరుగ




**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కుల,మతాలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలుచేస్తున్నారని రాష్ట్రమంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఉదయం తిరుమలకు చేరుకుని అంతా మంచిజరగాలని, ప్రజలకు సంతోషం కలిగిస్తున్న జగన్ మళ్ళీ సిఎం కావాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి నాగార్జున కుటుంబంతో కలసి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయుడ్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవలోకం తలపిస్తున్న కలియుగవైకుంఠం



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనాలకు కలియుగవైకుంఠం తిరుమలను దేవలోకంలాగా తీర్చిదిద్దుతున్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులను స్వాగతిస్తూ ఈ ఏర్పాట్లు చేపడుతున్నారు. అంతేగాక దర్శన టోకెన్లు లేని భక్తులు తిరుమలకు చేరుకుని వైకుంఠంలో విహరించిన అనుభూతి పొందేలా ఈ భారీ సెట్టింగ్స్ ఆలయం సమీపంలో తీర్చిదిద్దుతున్నారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి వెండివాకిలి, ధ్వజస్తంభం, మహాద్వారం వరకు రంగురంగుల విద్యుద్దీపాలు, పుష్పాలంకరణలు,కట్‌ఫ్లవర్స్,విదేశీ పుష్పాలతో ముస్తాబుచేస్తున్నారు.



## గోదావరిలో దూకిన వధూవరులు

### కాటికి చేరిన భార్య, గట్టుకు చేరిన భర్త

**ప్రభాతవార్త:పెనుమంట్ర** పెళ్ళై ఇంకా వారం కాలేదు ఇంతలోనే మనస్పర్థలు గొడవలు, సినిమాకంటూ వెళ్ళి మార్గమధ్యలో గొడవపడ్డారు. ఆ ఆవేశంలో ప్రక్కనే వున్న గోదావరిలోకి దూకారు. భర్తను దగ్గరలో వున్న మత్స్యకారులు రక్షించారు. భార్యకు ఆయుష్షు తీరింది. ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామానికి చెందిన కె.శివ రామకృష్ణతో వడలి గ్రామానికి చెందిన కోరాడ సత్యవాణితో ఈ నెల 15న వివాహం అయ్యింది. పెళ్ళైన రెండు మూడు రోజులకే ఇరువురు మధ్య గొడవలు మొదలయ్యాయి. సినిమాకి వెళ్ళి తిరిగి వస్తూ మంగళవారం రాత్రి నిండు గోదారిలో నిండు జీవితాన్ని అర్పణం చేసారు. పెనుగొండ ఎస్ఐ. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శివరామకృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం.

## నైపుణ్య శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఉద్యోగాల్లో స్థిరపడాలి

- విశాఖలో ముగిసిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం: ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**నైపుణ్య శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ, యువకులు అయా రంగాల్లో స్థిరపడటానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎపి ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), దీన్‌దయాల్ ఉపాధ్యా గ్రామీణ కౌశల్ యోజన (డిడియుజికెవై) ద్వారా శిక్షణ పొందిన బహుళజాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీధర్‌రెడ్డి గౌరవ అతిథిగా హాజరై మాట్లాడగా, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా సీడాప్ సిఒఒ ఎంకెవి శ్రీనివాసులు సంస్థ అమలు చేస్తున్న వివరాలను వెల్లడించారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియూజికెవై) ద్వారా ప్లేస్‌మెంట్స్ పరంగా దేశలో 1వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. అదేవిధంగా సంఖ్యపరంగా దేశంలో 1స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నిలిచిందన్నారు.అదేవిధంగా సంఖ్య పరంగా 3వ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో డిడియుజికెవై కార్యక్రమం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 1,34,417 మంది యువత శిక్షణపొందితే వారంతా 30 రంగాలలో ప్లేస్‌మెంట్ లింక్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను అమలుచేసారన్నారు. సీడప్ చేస్తున్న కృషిని సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి అభినందించారు.అనంతరం సీడప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్‌రెడ్డిమాట్లాడుతూ ప్రభుత్వం దించిన నైపుణ్య శిక్షణలను ఉపయోగించుకోవాలని, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలను పొందాలని యువతకు సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ కె.అజయ్‌రెడ్డి మాట్లాడుతూ వివిధప్రాంతాల నుండి వచ్చిన యువకులను సేకరించి ఈ అద్భుతమైనసమావేశాన్ని నిర్వహించడంలో చేసిన కృషిని అభినందించారు.న యువత విద్యపై మరింత దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెలికాం సెక్టోర్‌స్కిల్ కౌన్సిల్ సిఇఒ అరవింద్‌బాలి, వైఎస్సార్‌సీపి రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు కొండారాజీవ్‌గాంధీ, మోటివేషనల్ స్పీకర్, ధా లాంగ్వేజ్ థియేటర్ వ్యవస్థాపకుడు చిరంజీవి విభిన్న సారూప్యాలతో యువతను చైతన్యపరిచారు.

ఈ నేపథ్యంలోనే ఎపి ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ డిడియుజికెవైలో శిక్షణ పొందుతున్న వారికి ఆన్లైన్లో ఒక గంటపాటు పర్సనాలిటీ డెవలప్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్‌తోపాటు ఇంటర్వ్యూలకు వెళ్ళే విధంగా తరగతులు చెప్పాలని మోటివేషనల్ స్పీకర్ చిరంజీవిని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సిఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కత్తిరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధన్యవాదాలు తెలిపారు.



## నంది నాటకోత్సవాలను విజయవంతం చేయాలి: 'పోసాని'

**అమరావతి, డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** డిసెంబరన 23 నుంచి 29 వరకువారం రోజులలపాటు జరిగే నంది నాటకోత్సవాలను ప్రణాళిక ప్రకారం చేపట్టి విజయవంతం చేయాలని రాష్ట్ర చలనచిత్ర, టివి, నాటకరంగ అభివృదినధ సంస్థచైర్మన్ పోసాని కృష్ణమురళి అధికారులకు సూచించారు. నంది నాటకోత్సవాల తుది ప్రదర్శనల పోటీలు నిర్వహించనున్న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, నాగార్జున గ్రాండ్‌ను గురువారం సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ, రాష్ట్ర చలనచిత్ర టివి, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.. విజ్ఞాన మందిరంలోని వేదిక, సీటింగ్ గ్యాలరీలు, ఆవరణను పరిశీలించి సూచనలు చేశారు. నాటకోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత జిల్లా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు వీక్షించే విధంగా విజ్ఞాన మందిరం బయట ఖాళీ స్థలంలోఎల్ఇడి డిస్ప్లేను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నాగార్జున గ్రాండ్‌లో కళాకారుల బస కోసం ఏర్పాటు చేసిన ఏసిగదులను పరిశీలించి, కళాకారులకు బస, భోజన ప్రయాణ వసతులు ఎలాంటి రిమార్కులు లేకుండా చేపట్టాలన్నారు. ఎఫ్‌డిసి జనరల్ మేనేజర్ శేషసాయి,. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకరరెడ్డి, జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఉపసంచాలకులు అబ్దుల్ రఫీక్, రిటైర్డ్ సమాచారశాఖ ఆర్జేడీ జాన్సన్, రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలి: కలెక్టర్

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** భారత సర్వోన్నత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం) సహాయంతో ఎలాంటి తటబాటు లేకుండా ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు మరింత మెరుగైన అవగాహనతో భవిష్యత్తులో ఓటు వేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా 2024, జనవరి 1 అర్హత తేదీతో 18 ఏళ్లు నిండిన వారు కొత్తగా ఓటు నమోదు చేయించుకుంటున్నారని. ఇలా కొత్తగా నమోదు చేయించుకున్న వారికి ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈవీఎం, వీవీప్యాట్‌లపై ఏవైనా సందేహాలున్నా సిబ్బంది సహాయంతో నివృత్తి చేసుకోవచ్చునన్నారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా విజయవాడలో ప్రజలకు ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ (ఈవీయం)లపై షెడ్యూల్ ప్రకారం అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. బుధవారం కేర్ అండ్ షేర్ స్కూల్ పరిధిలో దేవినేని వెంకటరమణ స్కూల్ పరిధిలో దేవినేని వెంకటరమణ స్కూల్ పరిధిలో, 234 వార్డ్ సెక్రటేరియట్ న్యూ రాజరాజేశ్వరి పేట, కుమార్ టీ స్టాల్ సెంటర్ న్యూరాజరాజేశ్వరి పేట పరిసర ప్రాంత ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పించి. ఓటు వేసే విధానాన్ని వివరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, స్థానిక ప్రజలు, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సమక్షంలో ఓటర్లు ఈవీఎంలపై సందేహాలను నివృత్తి చేసుకుంటున్నట్లు తెలిపారు. సదరు కార్యక్రమములో ప్రజలు పాల్గొని వారి సందేహములను ఏ విధముగా ఈవీఎంలను ఉపయోగించుకోవచ్చో తెలుసుకోనవచ్చును. అంతేకాకుండా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కూడా సెంట్రల్ ఎలక్షన్ సెల్లో ఆఫీస్ పనిదినాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఓటర్లకు ఈవీఎం లపై అవగాహన కల్పిస్తున్నారు కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

# నేడు భారత్‌బంద్‌కు మావోయిస్టుల పిలుపు

### జాతీయ రహదారిపై మావోయిస్టుల విధ్వంస కాండ

### దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** మావోయిస్టులు నేడు భారత్‌బంద్‌కు పిలుపునివ్వటంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో అలజడి మొదలైంది. పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు.ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుట్టారు.అయినా మావోయిస్టులు బంద్‌కు ఒక్క రోజు ముందుగానే తమ విధ్వంసకాండను ప్రారంభించారు. మావోయిస్టుల బంద్ నేపథ్యంలో భారీగా పోలీసు బలగాలు మోహరించటంతో పాటు దండకారణ్యాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి.ఎక్కడికి అక్కడ వాహనాల తనిఃలను ముమ్మరం చేయటంతో పాటు అనుమానిత ప్రాంతాల్లో నిఘాను పెంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను ఉన్నతాధికారులు పర్యావేక్షిస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో టార్గెట్‌గా ఉన్న వ్యక్తులు గ్రామాల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని హెచ్చరికలను జారిచేయటంతో పాటు ప్రభుత్వ,ప్రవేటు ఆస్తులకు నష్టం వాటిల్లకుండా గట్టి బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు.కేంద్రం సైతం మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు ఇప్పటికే పలు సూచనలు జారిచేసింది.ఈనెల 22న భారత్‌బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌లోన దంతెవాడ,సుకుమా జిల్లాలో పలు వాహనాలను దగ్ధం చేశారు.ఛత్తీస్‌ఘడ్-ఎపి సరిహద్దుల్లోని యన్.హెచ్.30 జాతీయ రహదారిపై వాహనాలను దగ్ధం చేశారు.ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్ నుండి విజయవాడ వైపు వస్తున్న గన్నవరం డిపోకు చెందిన ఎపియస్ ఆర్టీసి బస్సుతో పాటు ఒక లారీ,కారును కుంటకు సమీపంలోని వంది గుండ, ఆసిరిగూడ గ్రామాల మధ్య దగ్ధం చేయగ, ఎపిలోని అల్లూరి జిల్లా చింతూరు మండలం వీరాపురం సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఒక కారును దగ్ధం చేశారు.అది జాతీయ రహదారి యన్.హెచ్.30 కావటంతో అక్కడ కారును దగ్ధం చేసిన మావోయిస్టులు హిందిలో ప్రచురించిన కరపత్రాలు ,పోస్టర్లు, పాంప్లెట్లను అక్కడ వెదజల్లారు.అందులో సిపిఐ (మావోయిస్టు) దక్షిణ సభ జోనల్ బ్యూరో పేరుతో ఉన్నాయి.డిశంబర్ 16 నుంచి 22 వరకు ఆందోళనలు విజయవంతం చేయాలని,కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని రాసి ఉంది.బందుకు పిలుపునిచ్చిన మావోయిస్టులు ఒక్క రోజు ముందుగా వాహనాలను దగ్ధం చేయటంతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉద్రిక్త వాతవరణం నెలకొంది.



రాత్రి సమయంలో ఈ ప్రాంతాల్లో బిక్కు బిక్కు మానాల్సిన పరిస్థితి.మావోయిస్టులు జాతీయ రహదారిపై వాహనాలకు నిప్పు పెట్టంతో పోలీసులు దండకారణ్యాన్ని జల్లెపడుతున్నారు.

## రైతు బాంధవుడు మహానేత వైఎస్ఆర్

### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** రైతు బాంధవుడు మహానేత వైఎస్ఆర్ అని ఆయన మరణించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికొనియాడారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రం పేటలో ఎంఎస్ఎస్ సంస్థ వ్యవస్థాపకులు సాధిక్ ఎంపిటిసి మహబూబిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు పాల్గొని విగ్రహావిష్కరణను చేశారు. మహానేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను స్థానిక నేతలతో కలిసి కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అనంతపురం జిల్లాలో కృష్ణ జలాలను అందించి రైతుల కష్టాలను తీర్చారు. ముఖ్యమంత్రి నడుస్తూ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హత ప్రామాణికంగా ప్రజలందరికీ ఇస్తున్నారన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. మహానేత వైఎస్ఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి న్నారు. ఎంఎస్ఫ్ వ్యవస్థాపకులు సాధిక్ మహానేత సర్పంచు పద్మావతి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్ర, నాయకులు ఆదినారాయణనాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతినాయుడు, ఆలమూరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వార్త


మనం యుద్ధ ఫలితాన్ని అడుగుతామే కానీ, యుద్ధ కారణాన్ని అడగం.

- సెనెకా

# రాబడి కోసం భద్రతకు నీళ్లు!


దేశంలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతా భావం రోజురోజుకీ పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయేమోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, చట్టాల్లో మార్పులు తీసుకువస్తున్నా ప్రమాదాల సంఖ్య ఏడాదికేడాది పెరిగిపోతున్నాయి. 2021లో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల పన్నెండు వేల రహదారి ప్రమాదాలు చోటు చేసుకోగా లక్షా యాభై మూడు వేల మందిని పొట్టన పెట్టుకున్నాయి. ఇక గత ఏడాది దేశంలో నాలుగు లక్షల అరవై రెండు వేలకు పైగా జరిగిన ప్రమాదాల్లో లక్షా అరవై ఎనిమిది వేల మంది అసువులు బాసారు. ఏడాదికి సగటున లక్షన్నర మందికి పైగా మరణిస్తుండగా మరో నాలుగైదు లక్షల మంది వరకు క్షతగాత్రులవుతు న్నారు. గాయపడిన వారిలో కొందరు శాశ్వతంగా అంగవై కల్యంతో మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవు తున్నారు. 2005 నుండి 2012 వరకు దేశ వ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మొత్తం ఇరవై నాలుగు లక్షల డెబ్భై ఎనిమిది వేల మంది మరణించగా మరో ఎనభై ఆరు లక్షల మందికి పైగా క్షతగాత్రుల య్యారు. ఈ ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలోగానీ క్షతగాత్రులవుతున్న వారిలోగానీ అధిక శాతం యుక్త వయస్కులే. అందు లోనూ అత్యధికులు పేద, దిగువ మధ్య తరగతి వర్గాలవారే. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యు మార్గాలై మానవాళిని కబళిస్తుంటే ఈ ప్రమాదాల ను నివారించలేమా? దీనికి ఎవరు బాధ్యులు? లోపం ఎక్క డుంది? అనే ప్రశ్నలకు జవాబులు అందరికీ తెలిసినా ఆ కోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఎవరెలా పోయి నా ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా ఎన్ని లక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఎన్ని సార్లు నిబంధనలు ఉల్లంఘించినా ఆ నిబంధనలకు విరుద్ధంగా కాలం చెల్లిన వాహనాలతో కాసులు దండుకుం టున్నా తమకు డబ్బు కడితే చాలన్నట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్టమైన శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనను అతిక్రమించి నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే వారి నుండి జరిమానాలు వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యం నిర్దేశిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా చూడటం కంటే నిబంధనలను అతిక్రమించే వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడి ముబ్బడిగా పెంచడమే ఉద్దేశంగా కన్పిస్తున్నది. నెలనెలా ఎన్ని కేసులు పెట్టాలో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్దేశిస్తు న్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. దీంతో ప్రమాదాల నివారణ అందుకు కారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా అటువంటి వాహనాలకు పరిమిట్ లు, లైసెన్సులు ఇష్టాను సారంగా జారీ అవుతున్నాయి. ఇక, ప్రమాదాలకు మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరో ముఖ్య కారణంగా చెప్పవచ్చు. దేశంలో నూటికి తొంభై శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. వాటిల్లోకూడా అధిక శాతం ప్రమాదాలు డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపడం వల్లనే ప్రమాదాలు పెరుగుతున్నాయనే విషయం పాలక పెద్దలతో సహా అందరికీ తెలుసు. రహదారుల సమీపంలో మద్యం షాపులు పెట్టి అమ్మేం దుకు పాలకులే కొన్ని రాష్ట్రాల్లో ప్రోత్సహిస్తు న్నారు. దీనివల్ల ఆదాయం అంచనాకు మించి వస్తుండ వచ్చు. మద్యాదాయమే మహా ప్రసాదంగా భావించే పాలకులు జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టక రం. ఇంకొక పక్క వాహనాల సంఖ్య రోజురో జుకు పెరిగిపోతున్నది. వేలాది కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పదిహే నుకు పైగా జాతీయ రహదారులు నాలుగు వేల ఏడు వందల కిలోమీటర్ల పొడవున విస్తరించి వున్నాయి. అలాగే ఎనిమిది వేల రెండు వందల కిలో మీటర్ల పరిధిలో ఉన్నాయి. మరో యాభై మూడువేల ఇతర రోడ్లు ఉన్నాయి. వీటిలో తరచూ ప్రమాదాలకు గురయ్యే రహదారులను, ప్రదేశాలను గుర్తించారు. అయితే ఆయా ప్రాంతాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో ఐదేళ్లలో పెరుగుతున్న వాహనాల సంఖ్య వేగం దృష్ట్యా యేటా పది లక్షల వరకు ప్రమాదాలు జరిగినా ఆశ్చర్య పడాల్సిన పని లేదు. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశం. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు.. ఇలా ఒక్కరేమిటి దేశంలో లక్షలాది కుటుంబాలు పడిన పడుతున్న మానసిక వేదన వర్ణణాతీతం. ఆ అభాగ్యులకు ఏమిచ్చినా ఎంత ఊరట కలిగించినా ఆ లోటు తీర్చలేం పూడ్చలేం. ఇప్పటి కైనా కేంద్ర రాష్ట్ర పాలకులు కళ్లు తెరవాలి. అన్నిటి కంటే ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు జారీ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలి. ముఖ్యంగా మద్యం సేవిం చో లేక అలక్ష్యంగా వాహనాలు నడిపి ఎంత మందినా చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొ ట్టాలి. కొన్ని విదేశాల్లోలాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడు నెలల లైసెన్సు సస్పెన్షన్, ఆ తరువాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలు అమలు చేయాలి.

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

# ప్రజావాక్కు



## నోటిఫికేషన్లు జారీ చేయాలి

దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా నిర్మూలించడానికి ఎన్నిచట్టాలు తీసుకొచ్చినా నేరాల సంఖ్య పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. అలాగే వీటిని ఎదుర్కోవడానికి కీలకమైన మహిళా పోలీసుఅధికారుల కొరత ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా ఉందని ఇటీవలే కేంద్రం తమ నివేదికలో వెల్లడించింది. పోలీసు శాఖలో కనీసం 33 శాతం మంది మహిళలు ఉండాలని 2013 నుంచి ఐదుసార్లు అడ్వైజరీలు కేంద్రప్రభుత్వం జారీచేసిన అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. కావునా స్త్రీల రక్షణ కోసం ప్రవేశపెట్టిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. అలాగే పోలీసు సిబ్బంది నియామకాల్లో మహిళల సంఖ్య పెరిగేలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లు జారీ చేయాలి. అప్పుడే వారికోసం తీసుకొచ్చిన చట్టాలకు సార్థకత ఏర్పడుతుంది.

-జక్కుల నేహా, ముప్కాల్, నిజామాబాద్

## వీరిని ఆదర్శంగా తీసుకోండి

గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుంచి ప్రతిపక్ష నాయకులుగా ఉన్నవారు చట్టసభ లోపలవెలుపల కూడా హుందుగా ప్రవర్తించేవారు. ప్రభుత్వం ఏర్పడిన చాలా రోజుల పాటు వేచి చూసేవారు ఆ తరువాతే విమర్శలు చేసేవారు. అది కూడా నిర్మాణాత్మకంగాను సహేతుకంగాను ఉండేవి. అయితే తెలంగాణ ఎన్నికలలో ఓటమి పాలైన బిఆర్ఎస్ పార్టీవారు మాత్రం అధికారం పోయిందన్నబాధతో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యవాదులెవరూ వీరి చర్యలను సమర్థించరు.

-మిథునం, హైదరాబాద్

## వాగ్దానాల అమలుపై ఆసక్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్‌ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాల అమలుపై ఇప్పుడు ఆసక్తిమొదలైంది.మహిళలు, రైతులు,యువత, ఆరుగ్యారంటీ పథకాలను పూర్తిగానమ్మి కాంగ్రెస్ వెంట నిలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్‌రెడ్డి కూడా ఆరు గ్యారంటీ పథకాల అమలు దస్త్రంపై తొలి సంతకం చేశారు విద్యకు భరోసా కల్పించే యువ వికాసం పథకంఅమలు కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.విద్యార్థులను నిరాశపరచకుండా నోటిఫికేషన్లనుజారీచేయాలి. పరీక్షలు నిర్వహించేటప్పుడు అన్నిజాగ్రత్తలు తీసుకోవాలి.

-సి.చంద్రశేఖరరావు, నెల్లూరుజిల్లా

## అప్రమత్తంగా ఉండాలి

మావన మనుగడకు ముప్పుగా మారిన అంటువ్యాధి కరోనా మళ్లీ పంజా విసురుతోంది. దాంతో వివిధ రాష్ట్రాలలో కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ప్రజల ముందు జాగ్రత్తగా ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా విధిగా కొవిడ్ నిబంధనలను పాటించాలి. ఇలా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటనే కరోనా నుండి పూర్తిరక్షణ పొందవచ్చు. ఈ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,దాన్ని నివారించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు తీసుకుంటున్న చర్యలకు తోడుగా ప్రజల సహకారం ఉంటే ఈ మహమ్మారిని ధైర్యంగా ఎదుర్కోవచ్చు. కరోనాపట్ల ప్రజలకు వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. కరోనా నివారణను, ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగాపాటిస్తూ వ్యాధి నివారణలో భాగస్వాములు కావాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైళ్లలో సౌకర్యాలు కల్పించాలి

రైళ్లు భారతీయ ఆర్థికవ్యవస్థకు జీవనాడి లాంటిది.ప్రతి సంవత్సరం ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా అదే సంఖ్యలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు పెరగడం లేదు. ప్రతిరోజూ లక్షలాదిప్రయాణికులు తమ ప్రాణాలుచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. రద్దీ సమయాలలో లిఫ్ట్, ఎక్స్‌లేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం. సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వుడ్ బోగీలసంఖ్య తక్కువగా ఉండటంవలన స్లీపర్‌కోచ్‌లలో సామాన్య ప్రయాణికులు ఎక్కడంతో ఎక్కువ ధరచెల్లించి రిజర్వు టికెట్ తీసుకున్నవారు అసౌకర్యం గా ప్రయాణం చేస్తున్నారు. బోగీలలో కెపాసిటీకిమించిన ప్రయాణికులుఉండటం మూలాన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. నీటి కొరత కారణంగా వాటిని ఉపయోగించుకోలేకపోతున్నారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించబడ్డవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించాలి.

-కె.రామారావు, జనగామ

## ప్రజాతీర్పుని గౌరవించండి

బిఆర్ఎస్, బిజెపిలు నచ్చక ప్రజలు కాంగ్రెస్‌ను గట్టెక్కించారు. వీరు నచ్చకపోతే తరువాత ఎన్నికల్లో వీరిని దింపేస్తారు. ఎవరినైనా గద్దెదింపే వారు ప్రజలు. ఆ పనిని ఎన్నికలలో ఓడిపోయిన పార్టీలు చేస్తే అది అప్రజాస్వామిక చర్య అవుతుంది. పాలకులు ప్రజలను మెప్పించే పాలన చేయాలి. అసెంబ్లీ సమావేశాల్లో కేవలం ప్రజాసమస్యలపై చర్చలు జరగాలి. ఒకొరికొకరు విమర్శించుకొని కాలం వృధా చేయరాదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార సంక్షోభాన్ని ఎదుర్కోవడం ఎలా?

దేశం పేదది కాకపోయినా దేశంలోఇంకా పేదవాళ్లున్నారు. అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్, కులాల అసమానతలున్నాయి. మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈదేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూతరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘికార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. దేశంలో ఇటీవలి కాలంలో ఎన్నో సంస్కరణలు, మరెన్నో పథకాలు లెక్కలేనన్ని వస్తూనే ఉన్నాయి. కానీ పేదరికం మాత్రం తరగడమే లేదు. నిరుపేదల ఆకలి కేకలు అసలు తగ్గడమే లేదు.

**మోటె చిరంజీవి**

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్లు.. ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలు కాదు. ఆకలి ఎరుగని సమాజం. వస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమ్మీద ప్రతీ ఏడు గురిలో ఒకరు నిత్యం ఖాళీ కడుపుతోనే నిద్రపోతుండటం కలవరపెట్టే అంశం. కోవిడ్ మహమ్మారి ఈ పరిస్థితులను మరింత జటిలం చేయగా పేదరికం,ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం.. చిక్కిపోయిన పిల్లలు, ఎదుగుదలలేని పిల్లలు, పిల్లల మరణాలు,వంటి నాలుగు పారమీటర్స్‌ను ఉపయోగించి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అనే సంస్థ చేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్‌లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహార లోపాల్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లలసంఖ్యలో మొత్తం 116 దేశాల్లో భారతదేశం టాప్‌ర్యాంక్‌లో ఉంది.వ్యవసాయం రంగంలోవినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా,నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలిబాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి.ఒకవైపు కరోనా విపత్తు,మరోవైపు పర్యావరణ విధ్వంసం,వీటికి తోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతితొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడంలేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేదదేశాలతోపాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికి ప్రపంచ జనాభా పెరుగుతున్నందున ఆహార భద్రత అనేది అత్యంత ప్రాధాన్యత గల సమస్యగా పరిణమించింది మలేరియా,క్షయ, హెచ్ఐవి వ్యాధుల కంటే పోషకాహార లోపంతో నీరసించిమృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండడం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తిలేని పేద వర్గాలవారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు.అలాంటి దుర్భర పరిస్థితుల వల్లనే గత దశాబ్ద కాలంలో ఆకలి సమస్య కారణంగా పేదదేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలుపోతూ శరణార్థులుగా మారుతున్నారు. ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీసం మానవ హక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహార పదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకు లోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు.ప్రపంచ జనాభాలో 11శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా, మరోవైపు 40శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం.పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం. శరీరం శుష్కించి పోవడం,ఊబకాయం, ఈ రెండూ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఇవాళ ప్రపంచ జనాభాలో 30శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు.దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు ఖరీదైన వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజలు నాణ్యత లేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనక తప్పడం లేదు. సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తి పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓ ప్రహసనంగా మారింది. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడం లేదు.అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహనకల్పించాలని, వారిలో కొనుగోలు శక్తి పెంచేలా, నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపు నిచ్చింది. ప్రపంచ దేశా



లన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన దేశం రెండవ స్థానం ఉండడం ఒకవైపు, మరోవైపు పోషకాహారం లోపంలో అగ్రస్థానంలో ఉంటూనే ఆకలికేకల్లో భారత్ తొలిస్థానంలో నిలువడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలు,పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమ స్థానంలోఉండగా బియ్యం,గోధుమలు,చక్కెర,కూరగాయలు,పండ్లు, చేపల ఉత్పత్తుల్లో ద్వితీయ స్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేణా పెరిగినా అదే క్రమంలో ఆకలి కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.2021 అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో,30 శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు.కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. 2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19 లో 285 మిలియన్ టన్నులు భారతదేశం ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహార లోపం 2018లో 18.8శాతంఉండగా 2020లో 15.8శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం, ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. ఇండియాలో దాదాపు 14 శాతం (అనగా 190 మిలియన్ల) ప్రజలు పోషకాహార లోపంతో,20శాతం 5ఏళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతం పిల్లలు స్టూండెంట్ గ్రోత్ 52శాతం 15-40 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు.ప్రపంచ దేశాల సగటు కంటే భారత్‌లో ఆకలి చావులు ఎక్కువ ఉందని పలునివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతి రోజూ దాదాపు 19కోట్ల మంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని, ప్రతి దినం 1500 మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆ విధంగా ఏటా 3 లక్షల మంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక నిగ్గుతేల్చింది. పోషకాహార లేమి ఉన్నమాటల నిజమేని అంగీకరించిన మోడీ ప్రభుత్వం ఆకలిచావుల సమాచారం తమ వద్దలేదంటున్నాది. పేదల కోసం ఇప్పటికే చాలా చేశామంటున్నది.ఇక ఎంతమాత్రం భారం మోయలేనంటోంది.ఏ చావుమీద ఆకలి చావు అని రాసి ఉండదు. పేదరికం, పోషకాహార లేమి,సరైన విద్య, చికిత్స చేయించుకోలేని స్థితి అలాగే సామాజిక న్యూనతను అనుభవించే నేపథ్యం తప్పనిసరిగా అకాలఆకలి చావులకు దారితీస్తాయి. 2022 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం116 దేశాల్లో భారత్ 107వ స్థానంలో,2021లో 101వ స్థానంలో, అంతకు ముందు ఏడాది 94వస్థానంలో ఉన్నది. ఎత్తుకు తగిన బరువుకన్నా చాలా తక్కువ గలపిల్లలున్న దేశాల్లో భారత్ ఒకటయింది.మన దేశ బాలబాలికల్లో పౌష్టికాహారం లోపం, శిశుమరణాల రేటు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నదని జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే-5తేల్చింది. ఇలా ఏ జాతీయ, అంతర్జాతీయ సర్వే లేదా అధ్యయన నివేదికలన్నీ మన దేశ పరిస్థితి అంతకంతకూ కుంగిపోతున్నదని స్పష్టం చేస్తున్నాయి.నరేంద్ర మోడీ చెప్పిన అచ్చేదిన్, సబ్ కా వికాస్ వంటి మాటలు నీటి మూటలై ఆకలి భారతం అయిపోయింది. రేషన్ కార్డులున్నవారిలో 90శాతం మంది ఆహారధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలో చెప్పారు. కనుక ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. కాని,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహార ధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఎ) కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది. మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సి వస్తోంది. మొత్తంగా చూస్తే సుమారు 40 కోట్ల మంది ప్రజలు ప్రజా పంపిణీ వ్యవస్థకు వెలుపలనే ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయడం మానేసి ఒక రేషన్ కార్డువంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం. దీనికి కారణం మూడున్నర దశాబ్దాలుగా అమలుచేస్తున్న ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు ఆర్థిక అసమానతలను నిరుద్యోగాన్ని పెంచాయి.ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ ప్రపంచ దేశాలు సైనికవ్యయానికి 5100కోట్ల (రూ.3,82,500 కోట్లు) డాలర్లు యేటా ఖర్చుచేస్తున్నాయి.దేశం పేదది కాకపోయినా దేశంలోఇంకా పేదవాళ్లున్నారు. అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్, కులాల అసమానతలున్నాయి.మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈదేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూతరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘికార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. దేశంలో ఇటీవలికాలంలో ఎన్నో సంస్కరణలు, మరెన్నో పథకాలు లెక్కలేనన్ని వస్తూనే ఉన్నాయి. కానీ పేదరికం మాత్రం తరగడమే లేదు.నిరుపేదల ఆకలి కేకలు అసలు తగ్గడమే లేదు. ●

# 'భూమాత' కోసం ఎదురు చూపులు?

**చిలగాని జనార్ధన్**

ధరణి పోర్టల్ రద్దు చేసి దాని స్థానంలో భూమాతను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించినట్లుగానే ఆ దిశగా సమీక్షలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.సంవత్సరాలుగా పేరుకుపోయిన ఫైళ్ల పరిష్కారం అంత తేలిక కాదనేది తెలిసిందే. దీనిపై రేవంత్ సర్కార్ తీసుకునే నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ధరణిలో భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతు ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. లక్షలాది మంది రైతులు రెవెన్యూ, కలెక్టర్ ఆఫీసులచుట్టూ తిరిగివేసారిపోయారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారు భూ బాధిత రైతులు. ధరణి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వ దారులు వెతుకుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులు చూస్తే అర్థమవుతుంది. అయితే అవి ఎంత మేరకు ఫలిస్తాయనేది రానున్న కాలంలో తేలనుంది.ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, నిర్లక్ష్యంపై సిఎం అధికారుల నుండి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది.ఇందులో భాగంగా ఉన్నతస్థాయి సమావేశంలో పలు అంశాలు ప్రస్తావించినట్లుగా తెలుస్తుంది. సిసిఎల్‌లో 2.31లక్షల ఫిర్యాదులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధిత అధికారి నవీన్ మిట్టల్ ప్రకటించారు. లక్షలాది మంది బాధితులు ఆన్‌లైన్‌లో పలుమార్లు దరఖాస్తు చేసుకుని ఫీజు చెల్లించారు.వాటిని పరిష్కరించకపోగా రిజెక్టు చేసిన సందర్భాలు కోకొల్లలు. రైతుల నుండి ఫీజుల రూపంలో వసూలు చేసిన ఆదాయం ఎక్కడికి వెళ్లిందనేది తెలియాల్సి ఉంది. దీంతోపాటు భూ భారతి కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.83 కోట్లు దేనికి ఖర్చు చేశారనేదానిపై సమాధానం రావాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి భూ సమస్యలే ఎక్కువగా వచ్చాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురు చూస్తున్నారు రైతులు.ఆ దిశగా ప్రభుత్వ చర్యలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. గ్రామ, మండల స్థాయిలో తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరిగే వేలాది మంది రైతులు ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఒకరి భూమి మరొకరికి, తప్పుగా సర్వేనెంబర్ల ముద్రన, పట్టా భూమి ప్రభుత్వభూమిగా, అసైన్డ్, భూదాన్, ఎండోమెంట్,వక్ఫ్ భూములు,ఇలా ధరణితో వందలాది రకాలుగా తప్పులు నమోదయ్యాయి. ఆ సమస్యలు గత ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోలేదు. ధరణి పోర్టల్‌కు ముందు, ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ జరిగినా, వాటి మ్యుటేషన్‌ను అడ్డుకునే అధికారం తహసీల్దార్‌కు ఉండేది.కానీ ధరణి వచ్చాక రికార్డులు సరిగ్గా ఉంటే తిరస్కరించడానికి వీల్లేదన్న నిబంధనతో ప్రభుత్వ భూముల మ్యుటేషన్ జరగకుండా అడ్డుకునే అవకాశం పోయింది. జారీ చేసిన పాస్‌పుస్తకం రద్దు చేయాలని ఎవరైనా ఆర్డీవోను, జాయింట్ కలెక్టర్‌కు గతంలో నివేదించే అవకాశం ఉండగా, ధరణిలో ఆ అవకాశమే లేదు. ధరణి పోర్టల్‌లో కాస్తు కాలంతోపాటు పలుఅంశాలు లేకుండాపోయాయి. వీటిని పరిగణనలోకి తీసుకుని రైతులకు మేలు చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నా కార్యాచరణలో సాధ్యాసాధ్యాలపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. భూ సమగ్రసర్వే చేపట్టి కొత్తగా ఆన్‌లైన్‌లో రికార్డునమోదు అందచేసి రైతులకు పాసు పుస్తకాలు అందచేయాలనే డిమాండ్ ఉంది. సర్వే నెంబర్ గ్రామం యూనిట్‌గా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలనే సూచనలు చేస్తున్నారు. అయితే ఈ ప్రక్రియ పూర్తిగా కనీసం సంవత్సరకాలం పట్టే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లోనే సమస్యలు పరిష్కరిస్తారా లేక భూమాత పోర్టల్ వచ్చాకే పరిష్కారం అవుతాయానేది ప్రభుత్వంస్పష్టం చేయాల్సి ఉంది. ●

# మహిళలపై దాడులను ఆపలేమా?

**డి.జె.మోహనరావు**

డిసెంబర్ 11వ తేదీన కర్ణాటక రాష్ట్రం బెలగావి జిల్లాలో వంతమూరి గ్రామానికి చెందిన ఒక మహిళపై కొంతమంది దాడిచేసి నగ్నంగా ఊరేగించిన ఎలక్ట్రిక్ స్తంభానికి కట్టివేసిన సంఘటనను గౌరవ కర్ణాటక హైకోర్ట్ తీవ్రంగా తప్పు పడుతూ సుమోటాగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. మహిళ మాన రక్షణకు చుట్టూ ఉన్న వారెవరూ మానవత్వంతో స్పందించకుండా ఎవరూ ముందుకు రాని పరిస్థితి దయనీయం. చట్టం పట్ల నిందిలకు భయం లేదని ఈ సంఘటన బట్టి తెలుస్తుంది. 'ఇలాంటి సమాజంలో బతకడం కంటే చావడం మేలు అనే స్థితి రాకుండా చూసుకోవాలి' అని ధర్మాసనం అభిప్రాయపడింది. మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ చేపట్టిన దర్యాప్తు వివరాలతో నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఇటువంటి సంఘటన వింటే మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నామా? ఇంకా ఆటవిక సమాజంలో ఉన్నామా? అనే సందేహం కలుగక మానదు.వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, అంతరిక్షం,సాంకేతికలో అగ్రగామిగా ఉన్న పరిస్థితులలో మహిళలపై హింసకు పాల్పడటం మానవ జాతికే కళంకం. మహిళల హక్కులను దెబ్బతీసే ఇటువంటి ఘటనలు సమాజానికి హానికరం. భారత రాజ్యాంగం అధికరణం 14ప్రకారం చట్టం ముందు అందరూ సమానమని ఆర్టికల్ 15 ప్రకారం కుల, మత, లింగ వివక్షతకు తావులేదని,అలాగే ఆర్టికల్ 21 ప్రతీ ఒక్కరికీ జీవించే హక్కు కలిగిఉంటారని చెబుతుంది. కన్నార్పకుండా చూడడం, సైగలు చేయడం, తాకడం లేదా అసభ్యకరమైన వ్యాఖ్యానాలు చేయడం వంటి 'సెక్స్' పరమైన అనుచిత ప్రవర్తనను లైంగిక వేధింపులు అని వ్యవహరించవచ్చు. ఎవరైనా స్త్రీపై దాడి చేసినా లేదా నేరపూరిత బలాన్ని ప్రయోగించినా లేదా ఆమెను నగ్నంగా ఉండేలా బలవంతం చేయాలనే ఉద్దేశ్యంతో లేదా అటువంటి చర్యలకు సహకరించే వ్యక్తులు శిక్షార్హులు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 354 అనేది మహిళల గౌరవం, నిరాడంబరతను కాపాడేందుకు ఉద్దేశించిన కీలకమైన చట్టపరమైన నిబంధన. ఒక మహిళ నమ్రతను ఆగ్రహానికి గురిచేసే ఉద్దేశ్యంతో ఆమెపై దాడి లేదా నేరపూరిత బలాన్ని ఉపయోగించడంపై ఇది జరిమానా విధిస్తుంది. లింగ-ఆధారిత నేరాల నుండి మహిళలను రక్షించడానికి,సమాజంలో వారి హక్కులు, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయవ్యవస్థ యొక్క నిబద్ధతను ఈ విభాగం ప్రతిబింబిస్తుంది.ఎవరైనా స్త్రీపై దాడి చేసినా లేదా నేరపూరిత బలాన్ని ప్రయోగించినా లేదా ఆమెను నగ్నంగా ఉండేలా బలవంతం చేయాలనే ఉద్దేశ్యంతో లేదా అటువంటి చర్యకు సహకరించే వ్యక్తికి మూడు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా పొడిగించబడే కాలానికి వివరణతో కూడిన జైలు శిక్ష విధించబడుతుంది.ఏడు సంవత్సరాల వరకు, జరిమానా కూడా విధించబడుతుంది. ఇది నాన్ బెయిలబుల్, గుర్తించదగిన నేరం.



నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదిక 2022లో ఒక బాధాకరమైన విషయాన్ని వెల్లడించింది. 2022సం.లో భారతదేశంలో మహిళలపై నేరాలు 4 శాతం పెరిగాయని తెలిపింది. ఇందులో భర్తలు, బంధువుల క్రూరత్వం, అపహరణలు, దాడులు, అత్యాచారాలు ఉన్నాయి.ఈ నివేదిక మహిళలపై నమోదైన నేరాలలో గణనీయమైన పెరుగుదలను వివరించింది. 2020లో 3,71,503 కేసుల నుండి 2022లో 4,45,256 కేసులు పెరిగాయి. 2021 నాటి 4,28,278 కేసులతో పోలిస్తే, 2022 గణాంకాలు భారతీయ శిక్షాస్మృతి ప్రకారం మహిళలపై నేరాలలో గణనీయమైన నిష్పత్తిలో 'భర్త లేదా అతని బంధువుల ద్వారా క్రూరత్వం 31.4శాతం, మహిళల కిడ్నాప్,అపహరణ 19.2 శాతం ఆమె నిరాడంబరతకు ఆగ్రహాన్ని కలిగించే ఉద్దేశ్యంతో మహిళలపై దాడి 18.7 శాతం,అత్యాచారాలు 7.1 శాతం నమోదయ్యాయి. ఢిల్లీలో మహిళపై 14,158 నేరాలు నమోదయ్యాయి. ముంబైలో అత్యధికంగా 80.6శాతం చార్జిషీట్ రేటుతో 6,176 కేసులు నమోదయ్యాయి, బెంగుళూరులో 74.2శాతం ఛార్జిషీట్ రేటుతో 3,924 కేసులు నమోదయ్యాయి. ఐపిసి, ప్రత్యేక స్థానిక చట్టాల కింద మహిళలపై నేరాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 65,743 కేసులు నమోదయ్యాయి, మహారాష్ట్రలో 45,331 కేసులు నమోదయ్యాయి, రాజస్థాన్‌లో 45,058 కేసులు నమోదయ్యాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(యన్ ఎఫ్‌హెచ్‌యస్) యొక్క ఐదవ రౌండ్ ప్రకారం, భారత ప్రజానీకంలో ప్రముఖ భాగం భర్తను సమర్థిస్తుంది. సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లడం, అత్తమామలను అగౌరవపరచడం, భర్త విధేయతను అనుమానించడం వంటి కారణాలతో భార్యను కొడుతున్నారు. ఇవి చట్టరీత్యా నేరం.యు.యన్ ఉమెన్ నివేదిక ప్రకారం 2022లో, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 48,800 మంది మహిళలు, బాలికలు వారి సన్నిహిత భాగస్వాములు లేదా ఇతర కుటుంబ సభ్యులచే చంపబడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా,6 శాతం మంది మహిళలు తమ భర్త లేదా భాగస్వామి కాకుండా వేరొకరి నుండి లైంగిక హింసకు గురయ్యా రని నివేదించారు.ప్రపంచ వ్యాప్తంగా 15-19 సంవత్సరాల వయస్సుగల పదిహేను మిలియన్ల కౌమార బాలికలు బలవంతపు సెక్స్‌ను భరించారు. బయటకు చెబితే లేనిపోని ఇబ్బందులు ఎదురవుతాయేమో అని భయపడుతున్నారు. మహిళలు భయం వదిలి ఫిర్యాదు చేసే స్థాయికి రావాలి. మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలుసుకోవాలి. అశ్లీల చలనచిత్రాలు, ఇంటర్నెట్ సైట్‌లను నిషేధించాలి. చట్టపరమైన శిక్షలు గురించి అవగాహన కలిగించాలి. అత్యాచారాలు చేసినవారికి వేగంగా శిక్షపడాలి.సామాజిక మార్పు రానంత వరకు ఇటువంటివి జరుగుతూనే ఉంటాయి. అందరం మంచి సమాజం నిర్మించడంలో భాగస్వాములం కావాలి. ●

# సిఐఎస్ఎఫ్‌కు పార్లమెంటు భద్రత బాధ్యత



## కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఇటీవల లోక్‌సభలోకి దుండగులు ప్రవేశించి రంగుల పొగతో సృష్టించిన అలజడితో యావత్ దేశం ఉలిక్కిపడింది. ఈ ఘటనతో పార్లమెంట్ భద్రతపై అనేక సందేహాలు తలెత్తాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై పార్లమెంట్ భవన సముదాయంలో సమగ్ర భద్రత బాధ్యతలను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)కు అప్పగించాలని కేంద్రం నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడించాయి. పార్లమెంట్ భవన సముదాయంలో సర్వే చేపట్టాలని కేంద్ర హోంశాఖ బుధవారం ఆదేశించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ సర్వే అనంతరం పార్లమెంట్ ప్రాంగణంలో సిఐఎస్ఎఫ్ సిబ్బందిని మొహరించనున్నట్లు తెలుస్తోంది. సిఐఎస్ఎఫ్‌కు చెందిన గవర్నమెంట్ బిల్డింగ్ సెక్యూరిటీ (జిబిఎస్) యూనిట్ నిపుణులు, ఫైర్ యూనిట్ సభ్యులు ప్రస్తుత పార్లమెంట్ భద్రతా బృందాలతో కలిసి ఈ వారాంతంలో సర్వే చేపట్టనున్నారు.

ఈ ప్రక్రియ అనంతరం పాత, కొత్త పార్లమెంట్ కాంప్లెక్స్‌లు, వాటి అనుబంధ భవనాలు అన్నింటికీ సిఐఎస్ఎఫ్ భద్రత కిందకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. దీని కిందే ప్రస్తుతం పార్లమెంట్ వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసు, సిఆర్పీఎఫ్‌కు చెందిన పార్లమెంట్ డ్యూటీ గ్రూప్ బృందాలు కూడా పని చేయనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. సిఐఎస్ఎఫ్ అనేది కేంద్ర సాయుధ పోలీసు దళం. ప్రస్తుతం ఈ దళం ఢిల్లీలోని పలు కేంద్ర మంత్రిత్వ శాఖల భవనాలతో పాటు అణు, ఏరోస్పేస్ డొమైన్, సివిల్ ఎయిర్‌పోర్టులు, ఢిల్లీ మెట్రో వద్ద భద్రత కల్పిస్తోంది. డిసెంబరు 13న పార్లమెంట్‌లో చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. లోక్‌సభలో జీరో అవర్ జరుగుతుండగా, ఇద్దరుదుండగులు విజిటర్స్ గ్యాలరీలోనుంచి సభలోకిదూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వెదజల్లారు. అదే సమయంలో పార్లమెంట్ భవనం వెలుపల ఇద్దరు వ్యక్తులు స్మోక్ క్యానిస్టర్లతో ఆందోళన చేశారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారందరినీ అదుపులోకి తీసుకున్నాయి.




# ఆగని విపక్ష ఎంపీల ఆందోళన

## మూకుమ్మడి సస్పెన్షన్లపై తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ప్రస్తుతం జరుగుతోన్న పార్లమెంట్ సెషన్‌లో 143 మంది విపక్ష ఎంపీలపై వేటుపడిన విషయం విదితమే. ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై గురువారం ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు నిరసన ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ భవనం నుంచి సెంట్రల్ ఢిల్లీలోని విజయ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాసిన బ్యానర్, ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముందుండి నడిపించారు. అధికార బిజెపికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని ఆయన విమర్శించారు. భద్రతా వైఫల్యంపై చర్చించడానికి అనుమతి ఇవ్వాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌ను కోరుతున్నాం. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా దీనిపై పార్లమెంట్‌లో ప్రకటన చేయాలి. ప్రధాని లోక్‌సభ మినహా బయట మీడియాతో, సభల్లో దీని గురించి మాట్లాడారు. భద్రతా వైఫల్యం ఘటన ఎందుకు జరిగింది? ఎవరు బాధ్యులు?'అనిఖర్గే ప్రశ్నించారు. ఇండియా కూటమికి చెందిన సభ్యులు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్నారని ఆయన చెప్పారు. డిసెంబర్ 13న పార్లమెంట్‌లో చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోంమంత్రి ప్రకటన చేయాలని గత వారం నుంచి విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. దాంతో నాటి నుంచి వరుసగా ఉభయసభల ఎంపీలపై సస్పెన్షన్ల వేటు పడుతోంది. ఇప్పటి వరకు ఆ సంఖ్య 143కు చేరింది. మరోవైపు బుధవారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య (బిఎస్) బిల్లులకు ఆమోదం లభించింది.



# వందేభారత్ థీమ్డ్ రెస్టారెంట్

### భిన్న రుచులు, అపరిమిత ఆహారం

**అహ్మదాబాద్, డిసెంబరు 21:** గుజరాత్‌లోని సూరత్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ థీమ్‌తో ఏర్పాటు చేసిన రెస్టారెంట్ వినియోగదారులను అమితంగా ఆకట్టుకుంటోంది. మంచి యాంబియెన్స్‌తో నోరూరించే ఆహారం అందించే రెస్టారెంట్లకు ఆదరణ ఉంటూనే ఉంటుందని ఈ రెస్టారెంట్ మరోసారి చాటిచెప్పింది. వేగానికి, ఆధునిక సౌకర్యాలకు పేరొందిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు తగ్గట్టుగానే సూరత్‌లో ఏర్పాటైన ఈ వందేభారత్ థీమ్డ్ రెస్టారెంట్‌లో ఎన్నో వంటకాలను వేగంగా సర్వ్ చేస్తూ ఆకట్టుకుంటున్నారు. చటోరా అంకిత్ నే యూజర్ ఇన్‌స్టాగ్రామంలో ఈ రెస్టారెంట్ విశేషాలను పంచుకున్నారు. ఈ రెస్టారెంట్‌లో రెండు రకాల సూప్స్, ఏడురకాల చాట్స్, పదిరకాల కోల్డ్ సలాడ్, రెండు రకాల గార్లిక్ బ్రెడ్, మూడు రకాల పిజాతోపాటు సౌతిండియన్, పంజాబీ ఆహారం, అపరిమిత కూల్‌డ్రింక్స్, ఎంచుకున్న ఓ డెజర్ట్‌ను భోజనప్రియులకు ఇస్తున్నారు. లంచ్ మెనూ సగటు ధర రూ. 268 కాగా, డిన్నర్ సగటు ధర రూ. 289గా నిర్ణయించారు. అందుబాటు ధరలను ఆఫర్ చేస్తున్న ఈ రెస్టారెంట్ భోజనప్రియులను ఆకట్టుకుంటోంది.


# బయటపడ్డ హామాస్ అతిపెద్ద కమాండ్ సెంటర్!



**జెరూసలెం, డిసెంబరు 21:** హమాస్‌ను సమూలంగా నాశనంచేయడమే లక్ష్యంగా గాజాలో భీకర భూతల దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ దళాలు, ఆ ముఠా నెట్‌వర్క్‌ను ఛేదిస్తున్నాయి. తాజాగా గాజా సిటీలో హమాస్ అతిపెద్ద కమాండ్ సెంటర్ బయటపడింది. దీని నుంచే హమాస్ తమ భూగర్భ సొరంగ నెట్‌వర్క్ మొత్తాన్ని నిర్వహిస్తున్నట్లు ఐడిఎఫ్ తెలిపింది. అయితే ఈ కమాండ్ సెంటర్ ఎక్కడ గుర్తించిందో మాత్రం ఇజ్రాయెల్ వెల్లడించలేదు. ఇదిలా ఉండగా, బందీల విడుదల కోసం మరో ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రతిపాదించగా, హమాస్ దాన్ని తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఒక కథనం వెల్లడించింది. హమాస్ చెరలో ఉన్న మరో 40 మంది విడుదల కోసం 7 రోజుల ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రతిపాదించినట్లు తెలిసింది. అయితే గాజా పట్టీలో ఇజ్రాయెల్ తమ దాడులను పూర్తిగా నిలిపివేస్తేనే సంధిపై తాము చర్చిస్తామని మధ్యవర్తిగా ఉన్న ఈజిప్టు ప్రతినిధులకు హమాస్ చెప్పినట్లు సదరు కథనం పేర్కొంది. అంతేకాకుండా ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా ఖైదీలందరినీ అప్పగిస్తే, బందీలను విడిచిపెడతామని హమాస్ షరతు పెట్టినట్లు తెలుస్తోంది. అటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా దీనిపై స్పందించారు. సమీప భవిష్యత్తులో ఇజ్రాయెల్-హమాస్ మధ్య డీల్ జరిగే అవకాశాలు కనిపించట్లేదని అన్నారు. అయితే ఒప్పందం కోసం తాము ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే యుఎస్ సిఐఏ, ఇజ్రయెల్, మొస్సాద్, ఖతార్ ప్రధాని సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులపై అంతర్జాతీయంగా కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దాడుల్లో సామాననయ పౌరుల మరణాలపై పలు దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఇజ్రాయెల్ వెనక్కి తగ్గాలని సూచిస్తున్నాయి.

తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ దీనిపై స్పందిస్తూ ఇజ్రాయెల్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం అంటే, గాజాను పూర్తిగా నేలమట్టం చేయడమో లేదా సామాన్యులపై విచక్షణా రహితంగా దాడులు చేయడమో కాదు. తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. కానీ సామాన్యుల ప్రాణాలు కూడా ముఖ్యమే. గాజాలో దాడులను వెంటనేఆపాలని మేంకోరుకుంటున్నాం. కాల్పుల విరమణ, మానవతా సాయం కోసం ఒప్పందం జరగాలి' అని మేక్రాన్ అన్నారు. అక్టోబర్ 7 నాటి హమాస్ దాడికి ప్రతీకారంగాగాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో గాజా వైపు ప్రాణనష్టం భారీగా ఉంది. ఇప్పటి వరకు 20వేల మంది గాజావాసులు మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో దాదాపు 8వేల మంది చిన్నారులే. ఇక గాజాలో భూతల దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇజ్రాయెల్ వైపు 130 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది.

# తాజ్ మహల్ కంటే అందంగా అయోధ్య మసీదు నిర్మాణం!



**న్యూఢిల్లీ. డిసెంబరు 21:** హిందువుల ఆరాధ్యదైవం రాముడి జన్మస్థలమైన ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యనగరం మరో మతపరమైన ప్రార్థనా మందిరానికి నిలయంగా మారబోతోంది. ఇప్పటికే అక్కడ రామమందిరాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మసీదును అయోధ్య సమీపంలో నిర్మించబోతున్నారు. ఈ మసీదు ఆగ్రాలోని పాలరాతి కట్టడం తాజ్‌మహల్ కంటే అందంగా ఉంటుందని మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తెలిపారు. అయోధ్య నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న దన్నీపూర్ గ్రామంలో దేశంలోనే అతిపెద్ద మసీదును నిర్మిస్తున్నట్లు మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, బీజేపీ నేత హాజీ ఆరాఫత్ షేక్ తెలిపారు. రామమందిరానికి 25 కిలోమీటర్ల దూరంలో నిర్మించబోయే ప్రముఖ పత్రిక అజ్‌తక్‌తో ఆయన గురువారం ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మసీదు ప్రత్యేకతలను వివరించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మసీదు ప్రజలకు నమాజ్ చేసుకోవడానికి మాత్రమే కాకుండా.. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మసీదు 500 పడకల ఆసుపత్రి కూడా కలిగి ఉండేలా నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇకపై యూపీ నుంచి క్యాన్సర్ చికిత్స కోసం ఎవరూ ముంబై వెళ్లరని ఆయన తెలిపారు. కాగా, యూపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో మసీదు నిర్మాణం జరగుతుంది. 21 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పు ఉండే ప్రపంచంలోనే అతి పెద్ద ఖురాన్‌ను ఈ మసీదులో ప్రదర్శనకు ఉంచనున్నట్లు ఆయన వివరించారు. ఈ మసీదుకు మక్కాలోని కాబాలో ప్రార్థనలు చేసే ఇమామ్ సహా పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తామన్నారు. వారు ఇక్కడ మొదట ప్రార్థన చేస్తారని ఆరాఫత్ షేక్ వెల్లడించారు.

# నా గురించి తెలిసిందే.. దాచేదేమీ లేదు

## ఇడి సమన్లపై కేజ్రీవాల్




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** మద్యం కుంభకోణం కేసులో ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల సమన్లు జారీచేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయన గురువారం వాటికి బదులిచ్చారు. తన జీవితంలో దాచడానికి ఏమీ లేదని పేర్కొన్నారు. 'ఈ సమన్లు స్వీకరించడానికి నేను సిద్ధం. కానీ గతంలో ఇచ్చిన వాటివలే ఈ సమన్లు కూడా చట్టవిరుద్ధమే. ఇవి రాజకీయంగా ప్రేరేపితమైనవి. వీటిని ఉపసంహరించుకోవాలి. నేను నిజాయతీతో పారదర్శకంగా జీవిస్తున్నారు. నా జీవితంలో దాచడానికి ఏమీ లేదు' అని కేజ్రీవాల్ తన సమాధానంలో పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. యేటా మాదిరిగానే ఈ చలికాలంలో కూడా విపాసన ధ్యానానికి వెళ్ల నున్నట్లు గతంలోనే కేజ్రీవాల్ వెల్లడించారు. మరోవైపు సోమవారం ఆయనకు ఈడీ సమన్లు వచ్చాయి.

గురువారం విచారణకు హాజరుకావాలని దర్యాప్తు సంస్థ అందులో పేర్కొంది. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి మంగళవారమే విపాసనకు వెళ్లాల్సి ఉంది. అయితే ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి భేటీతో బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయల్దేరి వెళ్లారు. అయితే ఈ సమయంలో సమన్లు ఇవ్వడాన్ని పార్టీ విమర్శించింది. తమ న్యాయవాదులు నోటీసుల్ని పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# అవినీతి కేసులో తమిళ మంత్రికి మూడేళ్ల జైలు



**చెన్నై, డిసెంబరు 21:** ఆదాయానికి మించి ఆస్తుల కేసులో డిఎంకె నేత, తమిళ మంత్రి కె పొన్ముడిని మద్రాసు హైకోర్టు దోషిగా తేల్చింది. మూడేళ్ల జైలును విధించింది. రూ.50 లక్షల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. పొన్ముడి ఆయన భార్యపై డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ 2002లో కేసు నమోదు చేసింది. ఎఐఎడిఎంకె ప్రభుత్వం 1996-2001 వరకు అధికారంలో ఉన్నప్పుడు కేసు నమోదైంది. అప్పట్లోనే పొన్ముడి ఆయన భార్య ఆదాయం రూ.1.4 కోట్లుగా ఉంది. ఆర్థిక వనరులకు మించి వారి వద్ద డబ్బు ఉందని తేలింది. 1996-2001 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సమయంలో పొన్ముడి అక్రమ సంపదను కూడబెట్టారని అధికారులు ఆరోపించారు. తగిన సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమైందని పేర్కొంటూ జూన్ 28న వెల్లూరులోని ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు పొన్ముడి ఆయన భార్యను నిర్దోషులుగా ప్రకటించింది.

పొన్ముడి ఆయన భార్యను నిర్దోషులుగా విడుదల చేసిన తీర్పును ఆగస్టులో మద్రాసు హైకోర్టు సుమోటోగా తీసుకుంది. అయితే కేసు చాలా పాతదని, ప్రస్తుతం పొన్ముడికి 73 యేళ్లు కాగా, ఆయన భార్యకు 60 యేళ్లు. వృద్ధాప్యం కారణంగా కనీస శిక్ష తగ్గించాలని దంపతులు కోరారు.



# ఆధార్‌తో ఆస్తుల అనుసంధానం

### కేంద్రానికి హైకోర్టు కీలక ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి స్థిర, చరాస్తులను ఆధార్‌తో అనుసంధానం చేసే విషయమై పరిశీలించి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. వివరాల ప్రకారం దేశంలో ప్రతి ఒక్కరి ఆస్తులను ఆధార్‌తో అనుసంధానం చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఢిల్లీ హైకోర్టు ఈ రోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రానికి కీలక ఆదేశాలను జారీ చేసిందది. కాగా విచారణ సందర్భంగా ప్రతి ఒక్కరి స్థిర, చరాస్తులను ఆధార్‌తో అనుసంధానం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. దీంతో జస్టిస్ రాజీవ్ శక్ధేర్, జస్టిస్ గిరీష్ కత్పాలియాలతో కూడిన డివిజన్ బెంచ్ కేంద్రాన్ని పైవిధంగా ఆదేశించింది.

### ఉపాన్యాసాల్లో నేతలు ఉపయోగించే

# భాషపై ఇసి కీలక సూచనలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21:** రాజకీయ పార్టీలు, నేతల ఉపన్యాసాల్లో ఉపయోగించే భాషపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. దివ్యాంగుల వైకల్యాన్ని తెలిపే పదాలను సాధ్యమైనంత వరకూ ఉపయోగించకుండా ఉండాలని స్పష్టం చేసింది. మూగ, పాగల్, సిర్ఫిరా, అంధ, గుడ్డి, చెవిటి, కుంటి వంటి పదాలను నేతలు వాడకుండా ఉండాలని ఈసీ సూచించింది. రాజకీయ ప్రసంగాల్లో ఇలాంటి పదాలు నిషేధించాల్సిన అవశ్యకత ఉందని తెలిపింది. ఇది అవమానకరమైన భాష కాబట్టి అన్ని పార్టీలు సహకరించాలని, తమ నేతలకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. రాజకీయ ప్రసంగాల్లో దివ్యాంగులకు న్యాయం, గౌరవం కల్పించాలని ఇసీ తెలిపింది. రాజకీయ పార్టీలు, వాటి ప్రతినిధులు ఏదైనా బహిరంగ ప్రసంగంలో, రాజకీయ ప్రచారంలో మానవ ప్రతినిధులు ఏదైనా బహిరంగ ప్రసంగ సమయంలో దివ్యాంగులపై చెడు అవమానకరమైన పదాలు ఉపయోగించకూడదు. రాజకీయ పార్టీలు, అవమానకరమైన పదాలు ఉపయోగించకూడదు, రాజకీయ పార్టీలు, వాటి ప్రతినిధులు ఏదైనా బహిరంగ ప్రసంగంలో, రాజకీయ ప్రచారంలో మానవ అసమర్థత సందర్భంలో దివ్యాంగులు, వైకల్యం ప్రతిబించే విధమైన పదాలు వాడకూడదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రతినిధులు వికలాంల వైకల్యానికి సంబంధించిన వ్యాఖ్యలను ఖచ్చితంగా నివారించాలన్నారు. అవి అభ్యంతరకరమైనవి. పక్షపాతాలను శాశ్వతం చేస్తున్నాయని ఇసీ పేర్కొంది. ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు, ప్రకటనలు, పత్రికా ప్రకటనలతో సహా అన్ని ప్రచారం సామాగ్రిలో వికలాంగుల పట్ల అసహ్యకరమైన లేదా వివక్షతతో కూడిన భాషాపరంగా.. ఉన్న పదాలను గుర్తించి వాటిని సరిదిద్దడానికి రాజకీయ పార్టీ అంతర్గత సమీక్ష ప్రక్రియను తప్పనిసరిగా నిర్వహించాలని ఇసీ సూచించింది. అన్ని రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్‌లో వైకల్యం, లింగ సున్నితమైన భాషను ఉపయోగిస్తాయని నిర్ధారించుకున్నట్లు ప్రకటించాలని తెలిపింది. అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగులను గౌరవిస్తున్నట్లు తమ పార్టీ వెబ్‌సైట్‌లో ప్రధానంగా ప్రచురించాలనిఇసీ సూచించింది.

# యుకెలో శవమై తేలిన భారతీయ విద్యార్థి




**లండన్, డిసెంబరు 21:** యునైటెడ్ కింగ్‌డమ్‌లో గత వారం అదృశ్యమైన భారతీయ విద్యార్థి తూర్పు లండన్‌లోని కానరీ వార్ఫ్ సరస్సులో శవమై కనిపించాడు. ఈ నెల 14న అదృశ్యమైన గురష్మాన్‌సింగ్ భాటియా (23) మృతదేహాన్ని కానరీ వార్ఫ్ సరస్సులో ఈతగాళ్లు బుధవారం గుర్తించారు. లాఫ్‌బరో యూనివర్సిటీకి చెందిన విద్యార్థి గురష్మాన్‌సింగ్ భాటియా ఈ నెల 14న రాత్రి స్నేహితులతో కలిసి బయటకు వెళ్లాడు. ఆ క్రమంలో కానరీ వార్ఫ్ ప్రాంతంలో అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చివరిసారిగి సౌత్‌క్వే ప్రాంతంలోని సిసిటివిలో ఈ నెల 15న కనిపించాడు కానీ, ఆ తర్వాత ఆయన జాడ తెలియలేదు. చివరిగా బుధవారం కానరీ వార్ఫ్ ప్రాంతంలోని సరస్సులో డైవర్లకు గురష్మాన్ సింగ్ మృతదేహం కనిపించింది. గురష్మాన్‌సింగ్ మరణవార్త సమాచారాన్ని పంజాబ్‌లోని ఆయన కుటుంబానికి అందించామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో సమగ్రంగా దర్యాప్తు చేపడుతామని డిటెక్టిక్ చీఫ్ సూపరింటెండెంట్ జేమ్స్ కాన్వే చెప్పారు. గురష్మాన్ సింగ్ అదృశ్యంపై భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఇప్పటికే స్పందించారు. గత నెలలో కూడా యుకెలో భారతీయ విద్యార్థి థేమ్స్ నది ఒడ్డున శవమై కనిపించాడు.

# 'సిఇసి, ఇసీ'ల బిల్లుకు పార్లమెంటు ఆమోదం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21:** ప్రధాన ఎన్నికల కమిషన్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది. ఇప్పటికే రాజ్యసభ దీన్ని ఆమోదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకాలను నియంత్రించడంతో పాటు వారి సర్వీసులకు నిబంధనలు రూపొందించే బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభించింది. 'ది చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్స్ బిల్లు-2023ను గురువారం స్వల్పకాలిక చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించింది. ఇదిలా ఉండగా.. ఈ బిల్లుకు రాజ్యసభ ఇప్పటికే పచ్చ జెండా ఊపిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు సీఈసీ, ఇసీలను ప్రభుత్వమే నియమించేది. కొత్త బిల్లు ప్రకారం.. ఇకనుంచి సెర్చ్, ఎంపిక కమిటీలు ఈ బాధ్యతలను నిర్వహించనున్నారు.

# దేశంలో కొత్తగా 594 కరోనా కేసులు



## ఆరుగురు మృతి

### ఒక్క కేరళలోనే 300 కేసులు, ముగ్గురు మృత్యువాత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** దేశవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. గురువారం ఉదయం 8 గంటల వరకు దేశంలో నమోదైన మొత్తం కరోనా కేసుల సంఖ్య 594గాఉంది. ఇందులో 300 కేసులు కేరళలోనే ఉన్నాయి. వీటిలో 21 కేసులు జెఎన్.1కి చెందినవి. గడిచిన 24 గంటల్లో కేరళలో ముగ్గురు మృతిచెందారు. కర్ణాటకలో ఇద్దరు, పంజాబ్‌లో ఒకరు చనిపోయారు. ఇలా దేశ వ్యాప్తంగా మొత్తంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణలో ఆరు కేసులు నమోదు కాగా, ఆ కేసులన్నీ హైదరాబాద్‌లోనే వెలుగు చూశాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఒక కేసు నమోదైంది. ప్రస్తుతం దేశంలో 2,669 యాక్టీవ్ కేసులు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జ్ మాట్లాడుతూ... 'కేరళలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. వైరస్‌ని అడ్డుకునేందుకు ఆసుపత్రులు సిద్ధం చేశాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని అన్నారు. వ్యాధి సోకిన వారికి జలుబు తీవ్రంగా ఉంటుంది. విపరీతమైన దగ్గు, ఆయాసం వస్తుంది. జ్వరంతో ఈలక్షణాలు మొదలవుతాయి. గొంతు మారుతుంది. న్యూమోనియా తరహా లక్షణాలు కనిపిస్తాయి. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం కట్టిడి చర్యలు చేపట్టింది. జెఎన్.1 వేరియంట్ కేసులు వ్యాప్తి తెలిపేలా హెల్త్ వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించింది. అయితే ఈ వేరియంట్ ప్రమాదకరమైందేమీ కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ప్రజలు మాస్కులు ధరిస్తూ... ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని సూచించింది. కొత్త వేరియంట్ గురించి భయపడాల్సిన అవసరం లేదని తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. జెఎన్.1అనేది ప్రజల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం చూపించదని ప్రకటించింది.

# పంజాబ్ కేబినెట్ మంత్రికి రెండేళ్ల జైలుశిక్ష!



**అమృత్‌సర్, డిసెంబరు 21:** పంజాబ్ కేబినెట్ మంత్రి అమన్ అరోరాకు సునమ్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. కుటుంబ వివాదాల కేసులో అమన్ అరోరాకు ఈ శిక్ష విధించింది. అమన్ అరోరాతో సహా తొమ్మిది మందికి రెండేళ్ల జైలు శిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. మంత్రి అమన్ అరోరా బావ రాజిందర్ దీప 2008లో కోర్టులో ఫిర్యాదు చేశారు. అమన్ అరోరాతో పాటు ఆయన సహచరులు తన ఇంట్లోకి ప్రవేశించి తనపై దాడికి పాల్పడ్డారని రాజిందర్ దీపా కోర్టులో ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో అమన్ అరోరా, రాజిందర్ దీపా ఇద్దరూ కాంగ్రెస్‌లో ఉన్నారు. సునామ్‌లో ఇద్దరు నేతల ఇళ్లు ఎదురెదురుగా ఉండగా ఇద్దరి మధ్య రాజకీయ వైరం ఉన్నది. అయితే ప్రస్తుతం ఇద్దరు నేతలు కాంగ్రెస్ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం అమన్ అరోరా ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు కాగా కేబినెట్ మంత్రిగా కొనసాగుతున్నారు. రాజిందర్ దీపా అకాలీదళ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# డాక్టర్ వైయస్సార్ ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభం

## -కాకినాడ పాత్రికేయుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే ద్వారంపూడి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

కాకినాడ రెవెన్యూ కాలనీలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ ప్రెస్ క్లబ్ భవనాన్ని కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. కొన్ని దశాబ్దాల కాలంగా ప్రయత్నం చేస్తున్న పాత్రికేయుల కల ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి నెరవేర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ కలిగిన పాత్రికేయ మిత్రులందరు సమిష్టిగా వారి యొక్క వృత్తిపరమైన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని పాత్రికేయులకు ఎటువంటి అవసరమొచ్చినా తాను వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ద్వారంపూడిని పాత్రికేయులు ఘనంగా సన్మానించే సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులు, పాత్రికేయులు పాల్గొన్నారు.






# కాకినాడ జిల్లాలో మూడు రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించాలి

## -ప్రధాని మోడీ కి ఎంపి గీత వినతి

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లాలో ముఖ్యమైన మూడు రాష్ట్ర రహదారులు కాకినాడ టు అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం వయా కోటిపల్లి మీదుగా,.కాకినాడ టు జొన్నాడ వయా రామచంద్రపురం మీదుగా,కాకినాడ టు తూర్పుగోదావరి జిల్లా వయా సామర్లకోట కెనాల్ రోడ్డులు, ఈ మూడు రాష్ట్ర రహదారులు అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రములు అయినా పంచారామక్షేత్రం,అష్టదశశక్తిపీఠ%శీ%, గయాక్షేత్రం,దత్తక్షేత్రములను కలుపుతూ వర్తక వాణిజ్యపరంగా మూడు జిల్లాలను కలుపుతూ ప్రధానమైన ఈ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని గతంలో కేంద్ర రాష్ట్ర రహదారుల శాఖ మాత్యులు నితిన్ గట్కారి ప్రతిపాదనలు సమర్పించామని కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ తెలిపారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి స్పందించి కేంద్ర రాష్ట్ర రహదారుల శాఖ సంబంధిత అధికారులకు ప్రతిపాదనలనకు సంబంధించి రిపోర్టు తయారు చేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ మర్యాదపూర్వకముగా కలిసి కాకినాడ పార్లమెంట్ అభివృద్ధిపై చర్చించి ముఖ్యమైన ఈ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని విన్నవించడం జరిగిందని తెలిపారు.



# రాజవొమ్మంగిలో అంగన్వాడీలు రిలేదీక్షలు ప్రారంభం

**రాజవొమ్మంగి, డిసెంబర్ 21,ప్రభాతవార్త.**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల యూనియన్ అధ్యక్షులు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీలనిరవధిక సమ్మె కార్యక్రమం గురువారం పదో రోజుకు చేరుకోగా, రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. యుటిఎఫ్, సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు మరం ఉదయ్ మనోహర్, పుట్టా రామరాజు, తాటితూరి శ్రీనివాసు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో 4 వేల మంది అంగనవాడీలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ వివిధ దశలో కార్యక్రమం చేస్తున్నా, ప్రభుత్వం స్పందించడం లేదని ఉదయ్ అన్నారు. యూటీఎఫ్ తరఫున తమ మద్దతు ఉంటుందన్నారు. అంగనవాడీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్ని కుమారి, వెంకటలక్ష్మి, ఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రాజేశ్వరి, మంగ, రాధ, అన్ని కేంద్రాల వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ట్యాబ్ లు

## -జెసి ఇలక్కియా

**కాకినాడ కలెక్టరేట్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):**



విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ చేస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. బుధవారం కాకినాడ సాలిపేటలోని మున్సిపల్ కార్పొరేషన్ బాలికల పాఠశాలలో రెండో విడత 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను అందించే కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ట్యాబ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ జగనన్న ట్యాబ్ ల పంపిణీకి సంబంధించి రెండో విడతలో భాగంగా కాకినాడ జిల్లాలో 2016 మంది ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ ట్యాబులు అన్నింటిలో 12 వ తరగతి వరకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ బడుల్లో పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందిస్తోందని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బాల బాలికలు విద్యను కొనసాగించేలా పిల్లలకు ఇచ్చే యూనిఫామ్ దగ్గర నుంచి అన్ని విషయాలు స్వయంగా పరిశీలించి అత్యంత నాణ్యతతో కూడినవే విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమాకిష్టమైన రంగాల్లో రాణించి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని జేసీ ఈ సందర్భంగా తెలిపారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.. విద్యా, వైద్యం, గృహం వంటి మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అనేక విప్లవాత్మకమైన నూతన సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల కారణంగా తల్లిదండ్రులకు తమ పిల్లల చదువుల భారం తగ్గిందన్నారు. సాధారణ తరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలకు కొనివ్వలేని ట్యాబ్లను నేడు సీఎం పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా ట్యాబులు పంపిణీ చేస్తున్నారన్నారు. చదువు అనే ఆస్తిని రాష్ట్రంలోని పిల్లలందరికీ అందించేందుకు ఎంత ఖర్చైనా భరించేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. మనబడి నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారని.. జగనన్న గోరుముద్ద ద్వారా పోషకాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని జగనన్న అమ్మ ఒడి పథకాన్ని అమలుచేస్తున్నారన్నారు.

ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్ లు విలువ బైజూస్ కంటెంట్ తో కలిపి రూ.32 వేలని ఎమ్మెల్యే తెలిపారు. గడపగడపకు కార్యక్రమంలో దుమ్ములుపేట, రాజీవ్ గృహకల్ప, పర్లవపేటకు చెందిన తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు సుమారుగా 500 మంది విద్యార్థులకు పాఠశాలకు వచ్చేందుకు నాలుగు బస్సులును ఏర్పాటు చేశామన్నారు. భావితర విద్యార్థులకు బాల్యం నుంచి అవసరమైన ప్రతి అవసరాన్ని ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తున్నారన్నారు. విద్యార్థుల అందరి తరపున ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కాకినాడ పట్టణ ప్రజలకు 33వేల గృహాలు ముంజలు చేయడం జరిగిందని త్వరలోనే 10వేల గృహాలు నిర్మాణ నిర్మాణ పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని జేసీ, ఎమ్మెల్యే కేకు కట్ చేసి విద్యార్థులకు అందించారు. అనంతరం కాకినాడ పట్టణానికి సంబంధించి వివిధ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జీ నాగమణి, డిప్యూటీ డీఈవో డానియల్ రాజు, డీ. సుభద్ర, హాకీ కోచ్ రవిరాజు, మాజీ కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరులో ఘనంగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం హోంమంత్రి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనతంరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సభా ప్రాంగణమంతా జయ జయ ధ్వానాలతో మారుమ్రోగింది.

ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. నవరత్నాల సృష్టికర్త, సంక్షేమ సారథి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనతో రాష్ట్రంలో స్వర్ణ యుగం వచ్చిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వైద్య రంగాల్లో కీలక సంస్కరణలు తీసుకొచ్చి జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను నభూతో నభవిష్యత్ అన్నవిధంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేశారని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించడానికి విద్య ఒక ఆయుధంగా భావించి అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రంలో 12 శాతం నుంచి 6 శాతానికి పేదరికాన్ని తగ్గించారని తెలిపారు. అలాగే వైద్యరంగంలో తండ్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి ఆరోగ్య సేవలను పెంచడమే కాకుండా.. ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షలకు పెంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అప్పుల భారం ఉన్నా, కరోనా విపత్తుతో అధిక భారం పడినా వెనుకంజ వేయకుండా ప్రతి హామీని నెరవేర్చారాన్నారు. అలాగే మహిళా సాధికారిక కోసం వైఎస్ఆర్ ఆసరా, చేయూత, కాపునేస్తం, ఈ బీసీ నేస్తం వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 32 లక్షల మహిళలకు పుట్టింటి కానుకగా ఇంటి స్థలం, ఇల్లు ఇచ్చామన్నారు. పేదల కోసం ఆలోచించే వై.ఎస్. జగన్ కు ప్రజల ఆశీస్సులు, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని.. ఆయురారోగ్యాలతో చిరకాలం సీఎంగా ఉండాలని హోంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కొవ్వూరులో స్థానికంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు డాక్టర్లు, సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు తెలియజేసేందుకే

## -జనం కోసం జనసేన మహాపాదయాత్ర

## -జనసేన పార్టీ రాజానగరం ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

సీతానగరం మండలం వంగలపూడి లో రెండవ రోజు జనం కోసం జనసేన మహాపాదయాత్రను యువజన నాయకులు తోట పవన్ కుమార్ చేపట్టారు.మహా పాదయాత్రలో త్రిముఖ వ్యూహంతో స్పీడ్ పెంచారు.రాజానగరం జనసేనపార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ నాయకత్వంలో మూడు మండలాలను బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి , అల్లుడు తోట పవన్ కుమార్, కుమార్తెలు తోట ప్రత్యూష దేవి, వందనాంబికలి త్రిముఖ వ్యూహంతో రెండవ రోజు మహాపాదయాత్ర కొనసాగించారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాపాదయాత్ర సీతానగరం మండలం వంగలపూడిలో ప్రజలు ఇంటిల్లిపాది అడుగడుగున బ్రహ్మరథం పడుతు స్వాగతించి తీరుతో బత్తుల విజయం కళ్ళ ముందు ఆవిష్కృతమైంది..కుల మత బేధం లేకుండా ముఖ్యంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అధికార పార్టీ చేస్తున్న దుర్మార్గాలను స్థానిక ఎమ్మెల్యే తీరును ప్రజలు దుయ్యబడుతుంటే వారికి అండగా ఉంటామని మాట ఇస్తూ ప్రజలను ఆత్మీయంగా అక్కున చేర్చుకున్న తీరు పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శాలను పార్టీ సిద్ధాంతాలను వాస్తవ రూపంలో జనం ముందుంచారు. అదేవిధంగారాజానగరం మండలం చక్రద్వారబంధం లో బత్తుల



బలరామకృష్ణ బత్తుల వెంకటలక్ష్మి కుమార్తె తోట ప్రత్యూష దేవి గ్రామంలో ప్రతీ ఇంటికీ, ప్రతీ గడపకూ వెళుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, పోకెట్ బ్యాడ్జ్, బొట్టు బిళ్ల ప్యాకెట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, చక్రద్వారబంధం గ్రామ ప్రజలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# వీరవరం లో ఇంటింటికి కాంగ్రెస్

**కిర్లంపూడి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేస్తూ రాబోవు రోజుల్లో జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ జెండాలు చేతబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం సాగించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులుగా ప్రజలకు రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటానని, అవసరమైనప్పుడు వివిధ సమస్యల పరిష్కారం కోసం కరపత్రం లో గల నా ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ప్రజలకు శివ గణేష్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు బాబు,నక్కా సత్యనారాయణ, చంద్రమౌళి వెంకటరత్నం చిన్నారి,యేలేటి సూరిబాబు, బుద్దా యతి రాజులు, కాటే జయ, తంగెళ్ల గణేష్, సైనం కిషోర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విపక్ష ఎంపీ ల సస్పెండ్ కు నిరసన

## రేపు అమలాపురం లో ధర్నా....

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22 శుక్రవారం జిల్లా కేంద్రం అమలాపురం లో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు తెలిపారు.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి నాయకులు, రాష్ట్ర నాయకులు జిల్లాలోని వివిధ విభాగాల నాయకులు నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ,నియోజక వర్గాల కన్వీనర్ లు, నియోజక వర్గ స మన్వయ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్త లు అభిమానులకు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఏ ఐసిసి, పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 22 వ తేది శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అమలాపురం పట్టణంలోని గడియారం స్తంభం వద్ద కాంగ్రెస్, ఇండియా కూటమి మిత్రులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పార్లమెంట్ లో భద్రత వైఫల్యాల పై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ మంత్రి నుండి సమాధానానికి పట్టుబట్టిన కాంగ్రెస్ ఇండియా కూటమి కి చెందిన 141 మంది విపక్ష ఎంపి లను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులందరూ అమలాపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్దకు 22 వ తేది శుక్రవారం మధ్యాన్నం 2 గంట లకు హాజరుకావాలని ఆయన ఈ ప్రకటన లో కోరారు.

# రామానుజన్ కు గణిత చదరం తో శుభాకాంక్షలు

**గండేపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మీడియా మేనేజర్ టి.గంగాధర్ కుమారుడు భారత బాల భూషణ్ అవార్డు గ్రహీత బాల గణితావధాని తోటకూర సాయి వంశీ డిసెంబర్ 22 గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి సందర్భంగా గణిత చదరం తో శుభాకాంక్షలు తెలిపారు. గణిత మేధావి రామానుజన్ 136 వ జయంతి పురస్కరించుకొని ఎటు కూడిన 136 వచ్చే విధంగా మాయా చదరం రూపొందించడం ద్వారా సాయి వంశీ గణితం పట్ల రామానుజన్ పట్ల తన కు గల అభిమానాన్ని చాటుకున్నారు. అడ్డు వరుసలు మొత్తం, నిలువు వరుసలు మొత్తం, కర్ణాల మొత్తం,ఒకే రంగులో ని అంకెల మొత్తం ఇలా పలు విధాలుగా ఎటు కూడిన ఆ సంఖ్యల మొత్తం 136 వచ్చే విధంగా గణిత చదరం తయారు చేయడం విశేషం. ఆదిత్య లో ఇంటర్ మీడియేట్ పూర్తి చేసిన వంశీ ప్రస్తుతం గాయత్రి విద్యా పరిషత్ విశాఖపట్నం నందు ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజనీరింగ్ చదువుచున్నారు. . జాతీయ పర్వదినాలలో, ప్రముఖుల పుట్టిన రోజు తదితర ప్రత్యేక రోజుల్లో ఈ విధంగా గణిత చదరాలను రూపొందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ తన గణిత అభిమానాన్ని చాటుతూ ఉంటాడు. సాయి వంశీ కి పలువురు అభినందనలు తెలియజేశారు.

| | | | |
|---|---|---|---|
| 41 | 26 | 37 | 32 |
| 36 | 33 | 40 | 27 |
| 30 | 35 | 28 | 43 |
| 29 | 42 | 31 | 34 |

# జనహృదయనేత జగన్మోహన్ రెడ్డి

## పర్వత జానకి దేవి

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**శంఖవరం డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలను కష్టాలనుండి గట్టెక్కించాలని, వారు సుఖ సంతోషాలతో ఉండాలని, పేదలకు భరోసాగా నిలిచి అభివృద్ధి ఫలాలు అందివ్వాలనే ఆశయంతో, సంక్షేమమే అజెండాగా ఆవిర్భవించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని వైసిపి నేత పర్వత జానకి దేవి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శంకవరం లోగల స్వగృహంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ వైకాపా అధికారం చేపట్టినప్పటినుండి జన సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తోందని, దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను ప్రజలకు దిగ్విజయంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి క్షణం ప్రజల కోసం పని చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కలిసి పని చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పై పూర్తి నమ్మకం ఉందని తనకే ప్రత్తిపాడు నియోజకవర్గ టికెట్ కేటాయిస్తారని ఆశిస్తున్నాననీ అన్నారు ఎంపీపీ పర్వత రాజు బాబు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రదాత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి తపిస్తున్నారని తండ్రికి మించిన తనయుడిగా పాలన అందించారన్నారు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సేవ చేసే భాగ్యం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు



# ఇర్రిపాక లోకోటి మట్టి శివలింగాల తయారి

## -రోజురోజుకీ పెరుగుతున్న మహిళలు

**జగ్గంపేట డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద కోటి మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కోటి మట్టి శివలింగాల తయారీకి అనేక ప్రాంతాల నుంచి మహిళా భక్తులు తరలివస్తు కోటిమట్టి శివలింగాలు తయారీలో పాల్గొంటున్నారు. వీరికి దగ్గరుండి భోజనాల ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లామాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి వచ్చిన మహిళ భక్తులు అందరితో మట్టి శివలింగాలు తయారు చేస్తున్నారు.



# ప్రజల మనస్సులో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకొన్న వ్యక్తి సిఎం జగన్

## -ఎమ్మెల్యే చంటిబాబు

**జగ్గంపేట డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా ఆధ్వర్యంలో జగ్గంపేట కాకినాడ రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సీఎం జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతులు చంటిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ సిఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మ ఒడి, ఇంగ్లీష్ మీడియం, వృద్ధులకు పెన్షన్ పెంపు, అలాగే ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.కేక్ కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నాలుగు మండలాల నియోజవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# ఆదిత్య లో విజయవంతంగా ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే

**గండేపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

భారతదేశం అంతటా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే 36 గంటలపాటు నిర్విరామంగా జరిగిన కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాకరమైన 47 నోడల్ కేంద్రాలలో ఒకటిగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో 27 టీములు పాల్గొని వివిధ అంశాలపై నూతన ఆలోచనలతో రూపొందించిన ఆవిష్కరణలు విజ్ఞానదాయకంగా ఉన్నాయి అని డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఏ.ఐ.సి.టి.ఈ నిర్వహించిన ఈ దేశవ్యాప్త ఈవెంట్, వినూత్న సాంకేతిక పరిష్కారాలు ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా ఉన్న వినూత్నమైన ఆలోచనలు కలిగిన యువ ఇంజనీర్లు విజ్ఞానదాయక ఆలోచనలకు,ఆవిష్కరణలకు వేదికగా నిలిచిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రాండ్ ఫినాలేలో 27 జట్లు ఒక్కొక్కటి 5 సమస్య ప్రకటనలను పరిష్కరిస్తూ అందించిన నూతన ఆలోచనలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ సామర్థ్యంతో సృజనాత్మక పరిష్కారాలను కనుగొనడానికి వారి నైపుణ్యాలను వర్తింపజేయడం లక్ష్యంగా ది. 19-12-2023 ఉదయం 8-00 గంటల నుండి ది.20-12-2023 రాత్రి వరకు ఆద్యంతం నిర్విరామంగా 36 గంటల పాటు జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐఐటి ఖరగ్ పూర్ ఐ.టి.వర్క్స్ ఆన్ లోకల్ టీమ్ కు లక్ష రూపాయలు, నైల్ గోగ్టే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తెలంగాణా,టీమ్ కు లక్ష రూపాయలు, ద్రోణాచార్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హర్యానా,బన్సీలాల్ రాంనాథ్ అగర్వాల్ చారిటబుల్ ట్రస్ట్ విశ్వకర్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూణే కళాశాలలకు చెందిన టీములు సంయుక్త విజేతలు గా 50 వేలు చొప్పున లక్ష రూపాయలు అలాగే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లక్నో టీమ్బన్సీలాల్ రాంనాథ్ అగర్వాల్ చారిటబుల్ ట్రస్ట్ విశ్వకర్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూణే కళాశాలలకు చెందిన టీములు సంయుక్త విజేతలు గా 50 వేలు చొప్పున లక్ష రూపాయల నగదు బహుమతులు అందించారు. .ఈ ముగింపు కార్యక్రమంలో ఎ. ఐ.సి.టి.ఇ ప్రతినిధులు "యుక్తి" అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, ఐ 4 సి కంపెనీ మేనేజర్. సౌరభ్ ఉబాలే, ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్. డా.ఎస్.రమాశ్రీ, డీన్. జె.డి.వెంకటేష్, కో.ఆర్డినేటర్ ఏ. లక్ష్మణరావు, విభాగాధిపతులు వివిధ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# దమ్మున్న నేత జగన్...

## ఎమ్మెల్సీ తోట...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దమ్మున్న నేత గా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినోత్సవ కార్యక్రమం పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడి వరపు బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజారత్న సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాపిరాజు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్సీ తోట కట్ చేశారు. కార్యకర్తలకు కేక్ ను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణిలు, బాలింతలకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గణేష్, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కార్పోరేషన్ డైరెక్టర్లు షేక్ అలీఖాన్ బాబా, మీగడ శ్రీనివాస్, కౌన్సిలర్ లు మొండి భవానీ మురళి, పిల్లి శ్రీనివాస్, మారిశెట్టి సత్యనారాయణ, నీలం దుర్గ, , చిట్టూరి సతీష్, మందపల్లి రవి కుమార్, గ్రంధి శ్రీనివాస్, శెట్టి కళ్యాణి, మలసాని సీతా మహాలక్ష్మి, బొక్కా సరస్వతి, మెండు బాపిరాజు, జొన్నపల్లి విజయలక్ష్మి సత్తిబాబు, సహకార సొసైటీ ప్రెసిడెంట్ పెంకే గంగాధర్, శెట్టిబలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొప్పిరెడ్డి పద్మావతి, షేక్ మస్తాన్, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వైసీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, సిరంగు శ్రీనివాస్, కుక్కల రామారావు, ముక్కా సుబ్రహ్మణ్యం, ముక్కా దాలయ్య, దాసరి సత్యనారాయణ, చావ శిరీష్, కంది శ్రీదేవి, సీలమంతుల సత్యనారాయణ, సాధనాల శివ భగవాన్, పసుపులేటి వెంకట్రావు, పెకేటి మాణిక్యం, దాసరి బాబి, దాసరి వెంకన్న, , కొల్లి చిన్నారావు, జెట్టి స్వప్న, జెట్టి బాబూరారావు, పొలమాల సత్తిబాబు, ఉండ్రాజపు అర్జున్, సన్మాల ధనరాజ్, కోనాల చంద్రబోస్, షేక్ గౌస్, సాహస్తే హుస్సేన్, అడబాల వీరబాబు, ఈలి తాతాజీ, దుగ్గిరాల రాంబాబు, పెంకే వెంకట్రావు, కాలా రామకృష్ణ, యాండ్ర ప్రభాకరరావు, బొడ్డపాటి మంగరాజు, లేగా వెంకన్న, గెద్దాడ అన్నవరం, కాసిన వెంకటేశ్వరరావు, ముషిణి మోహన్, వీరి కిరణ్ గౌడ్, బత్తిన దొరబాబు, పిల్లి శివ వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో భాష్యం విజేత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (ప్రభాతవార్త)**

జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో భాష్యం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం లోకేశ్వరరావు తెలిపారు. ఆర్ దేవి చైత్రిక పదవ తరగతి, ఎస్ ఎం అభిరామ్ తొమ్మిదవ తరగతి, పి కనిష్కక 8వ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో విజేతలగా నిలిచారని వీరు విజయం సాధించడం పట్ల ఛాంప్స్ మేడం రమా జ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.




# భాష్యం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**దేవరపల్లి డిసెంబర్ 21(ప్రభాతవార్త):**



దేవరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టేలెంట్ టెస్ట్ నందు ప్రతిభ కనబరచి దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన భాష్యం స్కూల్ విద్యార్థులు ఎస్. దుర్గా మల్లేష్ (పదవతరగతి), ఎన్. జ్యోతికాకాసాయి (తొమ్మిదవ తరగతి) కె.రాంచరణ్ (ఎనిమిదవ తరగతి) లను భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు

# ముచ్చటగా మూడోసారి

## జాతీయ పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా పని చేయడం అదృష్టం..

**అంబాజీపేట డిసెంబర్ 21 ప్రభాతవార్త..**

కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా నెల్లి వెంకటరమణ ముచ్చటగా మూడోసారి నియమితులయ్యారు.అంబాజీపేట మండలం గంగలకుర్రుకు చెందిన నెల్లి వెంకటరమణ తొలి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగారు. పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ వెంకటరమణను 2014లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా నియమించింది. ఆదేశాలను పాటిస్తూ,పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వెంకటరమణను మండల శాఖ అధ్యక్షుడిగా మూడోసారి నియమించింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ కార్యాలయంలో పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని వెంకటరమణ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా మూడవసారి మండల శాఖ అధ్యక్షుడిగా నియమించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు,తన నియామకానికి సహకరించిన జంగా గౌతమ్,కామన ప్రభాకర రావులకు కృతజ్ఞతలు తెలిపారు. తొమ్మిదేళ్లుగా ప్రజా సమస్యలపై అనేక కార్యక్రమాలు చేపట్టానని, పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మరింత ఉత్సాహంతో పని చేస్తానన్నారు. అలాగే మండలంలో నాకు సహకరిస్తూ నాకు తోడుగా ఉన్న నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంగన్వాడీల సమ్మె ఉధృతం

**మామిడికుదురు.డిసెంబరు21 ప్రభాతవార్త.**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే దీక్షలు పదవ రోజుకు చేరాయి. తొమ్మిది రోజుల నుండి రిలే దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు గురువారం నుండి సమ్మెను ఉధృతం చేసి రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ రిలే నిరాహారదీక్షలో 30 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొనగా మిగతా అంగన్వాడీలు వీరికి మద్దతు పలికారు.ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని లేని పక్షంలో అంచెలంచెలుగా దీక్షలను ఉధృతం చేస్తామన్నారు.ఎన్. అన్నపూర్ణ, ఎం.టి.రమాబాయి,కుమారి ఈకార్యక్రమానికి నాయకత్వం వహించారు.



# కనకాల తాతయ్యకు నివాళులు అర్పించిన పరిపాలన అధికారి

**యానాం డిసెంబర్ 21,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం ఫ్రెంచికాలంలో యానాం పరిధిలోని కనకాలపేట నియోజకవర్గ శాసనసభ్యుడిగా సేవలు అందించిన కనకాల తాతయ్య జయంతిని సమాచారశాఖ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక రాజీవ్బీచ్ వద్ద తాతయ్య విగ్రహానికి రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కనకాల రామదాను, ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ ఖండవిల్లి రామకృష్ణ, పిఏ కొల్లు ప్రసాద్, తాతయ్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# ధనుర్మాసం సందర్భంగా విశేష అలంకరణలో స్వామివారు..

**యానాం డిసెంబర్ 21,ప్రభాతవార్త :**

యానాం నియోజకవర్గం యానాంలో కొలువైన శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ధనుర్మాసం మహోత్సవాలలో భాగంగా 5వరోజు గురువారం స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా మూలవిరాట్ స్వామివారు, అమ్మవారు, ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్దింటి నర్సింహాచార్యులు, పెద్దింటి లక్ష్మణాచార్యులు, పెద్దింటి రఘురామ్ వినోద్ పాల్గొన్నారు.



# ఘనంగా పుట్టిన రోజు వేడుకలు

**చాగల్లు,డిసెంబర్21,ప్రభాత వార్త**

తూర్పు గోదావరి జిల్లా, చాగల్లు మండలం, స్థానిక చాగల్లు గ్రామం మండల వైసిపి అధ్యక్షులు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా చాగల్లు మండలం వై ఎస్ ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ అనంతరం భారీ బైక్ ర్యాలీ జరిపారు. అనంతరం చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పేషెంట్స్ వృద్ధులకు వికలాంగులకు పండ్లు దుప్పట్ల పంచిపెట్టరు.. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే మళ్ళీ వచ్చే ఎన్నికల్లో కూడా మన జగనన్న నే గెలిపించుకోవాలని ప్రజల పక్షపాతిగా నిస్వార్ధమైన సేవలను అందిస్తున్న మన జగనన్నకి నిండు నూరేళ్లు ఆరోగ్యాలు ప్రసాదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# మేట్లకు శిక్షణా కార్యక్రమం

**మామిడికుదురు.డిసెంబరు21 ప్రభాతవార్త.**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మేట్లకు శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో జె.ఇ. పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మండల పరిధిలో 1,75,000 పనిదినాలు కల్పించాలన్నారు.ప్రతీ ఉపాధి హామీ కూలీకి 100 రోజుల పని దినాలు కల్పించాలని,నేషనల్ మొబైల్ మోనిటరీస్ సిస్టం కొలతల ప్రకారం పనికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.మండల పరిధిలో ఉన్న 60 మంది మేట్లకు శిక్షణ నిచ్చారు. అంతర్ పంటలు వేసుకునే రైతులకు జామ,బత్తాయి, సపోట,మునగ,సీతాఫలం మొక్కలను ప్రభుత్వం తరపున ఉచితంగా అందిస్తామన్నారు. ముప్పై సెంట్ల భూమి నుండి ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు.ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు,ఏపీఓ వి.రమేష్ బాబు,టి.ఎ. ఎస్.ప్రశాంతి పాల్గొన్నారు.



# 'చెకుముఖి'తో విద్యార్థుల ప్రతిభ గుర్తింపు..

**అంబాజీపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త..**

విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాఠవాలను వెలికి తీసేందుకు చెకుముకి ప్రతిభా పోటీలు దోహదపడతాయని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కన్వీనర్ ఉప్పుగంటి భాస్కర రావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూలు లో హెచ్ఎం కడలి సాయిరాం అధ్యక్షతన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం జరిగాయి. మండలంలోని తొండవరం, ఇసుకపూడి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, అంబాజీపేట హైస్కూళ్లకు చెందిన ముగ్గురు చొప్పున 15 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. గంగలకుర్రు హైస్కూల్ కు చెందిన కె.హారిక, ఆర్.ఎస్.అన్నపూర్ణ, జి. లక్ష్మీలోహితలు ప్రధమ స్థానాన్ని,అంబాజీపేట హైస్కూలుకు చెందిన ఎస్ కె. బహుదూర్, పి. రోహిత్, కె.యశశ్వినీశ్రీలు ద్వితీయ స్థానాన్ని, తొండవరం హైస్కూలుకు చెందిన వి.భవ్య శ్రీ,ఎన్. ప్రియాంక, ఎస్.శ్రీరామ్ లు తృతీయ స్థానాన్ని పొందారు. గెలుపొందిన విజేతలకు మెమోంటోలు, ప్రసంసాపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్తులు వి.సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ ఎం.సూర్య నారాయణ, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, బి.ఎస్.ఎన్.మూర్తి, బి.ఎస్.రామాంజనేయులు, ఎ.ఎన్.వి.ఎస్.ప్రసాద్,పి.రాంబాబు లు పాల్గొన్నారు.



# ఘనంగా సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

**గండేపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ చల్లగళ్ళ దొరబాబు, మండల జీసిఎస్ కన్వీనర్ తాళ్లూరు మధు కుమార్, మద్దిపట్ల రామకృష్ణ, కేతిన బాబి,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు.మరోసారి ముఖ్యమంత్రి కావడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.



# మహిళా పాడి రైతులకు లాంగ్ టర్మ్ రుణాలు

**రౌతులపూడి, డిసెంబర్ 21 ( ప్రభాతవార్త ):**

జగనన్న పాల వెల్లువలో అమూల్ కు పాలు పోసే మహిళా పాడి రైతులకు లాంగ్ టర్మ్ రుణం లక్ష రూపాయలు ఇవ్వడానికి బ్యాంకులు సంసిద్ధంగా ఉన్నాయని పి కే సి సి రుణ విభాగ మండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ జెడి సూర్యప్రకాశ్రావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎం డి ఓ ఎం గోవిందు అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ సిబ్బంది, వెలుగు సిబ్బందితోఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. లాంగ్ టర్మ్ రుణాల మంజూరులో రౌతులపూడి మండలం వెనుకబడి ఉందన్నారు. అందుకు గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 2024 జనవరి మొదటి వారానికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మండలంలో 96 మందికి 35 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి రుణం ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా లాంగ్ టర్మ్ రుణాలపై పాల రైతులకు అవగాహన కల్పించి త్వరితగతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎండిఓ ఎం గోవిందు, పశువైద్యాధికారి ముద్రగడ వీర రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.




# మండల స్థాయి చెకిముకి టాలెంట్ టెస్ట్

**రౌతులపూడి, డిసెంబర్ 21 ( ప్రభాతవార్త ):**

రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి చెకిముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టెస్ట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు సీల్డ్, ప్రశంసా పత్రం అందజేశారు, ఆయా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ టెస్ట్ లో పాల్గొన్న పాఠశాలలకు జన విజ్ఞాన వేదిక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోళ్ల రాంబాబు, ములగపూడి హై స్కూల్ ఫిజిక్స్ మాస్టర్ బేతా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్య అందించేందుకే ట్యాబ్ లు

## -ఎంపిపి చలగళ్ళ దొరబాబు

**గండేపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ లు అందిస్తున్నట్లు ఎంపిపి చలగళ్ళ దొరబాబు అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గండేపల్లి ఎంపీపీ చల్లగళ్ళ దొరబాబు ఆధ్వర్యంలో మల్లేపల్లి హై స్కూలు, గండేపల్లి గ్రామహై స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు బైజుస్ ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగ రాజు, ఉప సర్పంచ్ దొమ్మా శ్రీను,ఎంపిటీసీలు బిత్రా వెంకటలక్ష్మి రమణ, బత్తుల వరలక్ష్మి వీరబాబు, గండేపల్లి సర్పంచ్ రుత్తుల లలిత గణేష్, మల్లేపల్లి హైస్కూల్ హెచ్.ఎం.సుధామాధురి,పిడి నవీన్, చిన్న, కృష్ణ, వైఎస్ఆర్సిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ అంగన్వాడీల మానవహారంతో నిరసన

**శంఖవరం డిసెంబర్ 21 ప్రభాత వార్త**



తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలంటూ శంఖవరం మండలం అంగన్వాడీలు గురువారం మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా శంఖవరం మండలంలోని అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్ష పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ నేతలు బుల్లమ్మ, సీత, రాజేశ్వరి, రత్నకుమారి మాట్లాడుతూ తమకు కనీస వేతనాలు ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించాలని, కారుణ్య నియమకాలకు అనుమతి ఇవ్వాలని, ఫించన్ సౌకర్యం కల్పించాలనే పలు అంశాల అమలు కోసం గడిచిన పది రోజులుగా ఉద్యమిస్తున్నామన్నారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపకుండా సచివాలయ, వైద్య సిబ్బందితో అంగన్వాడీ కేంద్రాలను నడిపేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఇది తమ ఉద్యమాన్ని అణగద్రొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం తమ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. నేటికి పది రోజులు గడిచినా ప్రభుత్వం చర్చలను వేగవంతం చేయకపోవడం దారుణమన్నారు. అందువల్లే ఆర్ అండ్ బి రహదారిపై మానవహారం నిర్వహించి, తమ నిరసన తెలియజేశామన్నారు. కార్యక్రమంలో శంఖవరం మండలంలోని 116 అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నేడు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**



భారతీయ గణిత ప్రభావాన్ని విశ్వవ్యాప్తం చేసి,సున్నను ప్రపంచానికి అందించిన ఆర్యభట్టుస్థానం తో పాటు గణిత మేధావి గా గుర్తింపు పొంది గణిత ప్రపంచ పటం లో మన దేశా నికి సుస్థిర స్థానాన్ని సంపాదించి పెట్టిన లెక్కల ప్రేమికుడు శ్రీనివాస రామానుజన్ జయంతి ని నేడు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం.శ్రీనివాస రామానుజన్ 22 డిసెంబర్ 1887.న తమిళనాడు లోని ఈరోడ్ లో జన్మించారు.తల్లి కోమ లత్తమ్మాల్,శ్రీనివాస అయ్యంగార్. విద్యాభ్యాసం అంతంత మాత్రమే అయినా,గొప్ప గొప్ప డిగ్రీలు లేక పోయినా ,20వ శతాబ్దం లో ప్రపంచ ఖ్యాతి గడించిన గణిత వేత్తల లో ఒకరిగా నిలిచారు.వీరి బార్య జానకి అమ్మాల్ ..చిన్నతనం నుండి లెక్కల పై మక్కువ కనబరుస్తూ అంకెల ప్రేమికుడిగా అనితర సాధ్యమైన గణిత సిద్ధాంతాలు కనుగొన్నారు.అతను రూపొందించిన సిద్ధాంతాలు నేటికీ ప్రపంచ వ్యాప్తం గా విద్యార్థుల చే అధ్యయనం చేయ బడటం విశేషం.మద్రాస్ నుండి ప్రాథమిక విద్య అభ్యసించారు.కళాశాల స్థాయిలో గణితం పి ఉన్న అపారమైన మక్కువ మిగతా సబ్జెక్ట్ లు నిర్లక్ష్యం చేయడంతో కళాశాల చదువు కొనసాగించ లేక పోయారు.చిన్న వయస్సు లోనే లోనీ త్రికోణ మితి లోని అనేక సిద్ధాంతాలను స్వయంగా సాధించడం విశేషం.పేదరికం తో గుమాస్తాగా అతి తక్కువ జీతానికి పనిచేశారు.అయినప్పటికీ తను గణితం లో పురోగతి నీ పొందే వరకు గణిత సిద్ధాంతాలు భావనల పై పనిచేస్తూనే ఉన్నారు.1912 లో మద్రాస్ పోర్ట్ లో క్లర్క్ గా ఉన్నపుడు తన మేనేజర్ ప్రోత్సాహం తో తన సిద్ధాంతాలను కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో ప్రసిద్ధ ప్రొఫెసర్ జి.హెచ్ హార్డీ కి పంపడం తో ,హార్డీ రామానుజన్ పనితనాన్ని విశ్లేషించి అపర మేధావి గా గుర్తించారు.వీరి గుర్తింపు తో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో లిటిల్ వుడ్ తదితర గణిత జ్ఞుల సావాసం తో గణితం లో అవిరళ కృషి చేశారు.1911 లో జర్నల్ ఆఫ్ ఇండియన్ మాథెమాటికల్ సొసైటీ లో రామా నుజన్ రాసిన బెర్నోలి సంఖ్యల పై మొదటి రచన ప్రచురించబడింది.1916 లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో పరిశోధనల ద్వారా బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ పొందారు.1918 లో రాయల్ సొసైటీ ఫెలో గా గౌరవింపబడిన మొదటి భారతీయుడు అయ్యారు.లండన్ లో అనారోగ్య పరిస్దితి లో ఉన్న రామానుజన్ ను చూడటానికి వచ్చిన హార్డీ బాధపడుతూ ఈ రోజు నిరాశ జనిక మైన రోజని,తాను ప్రయంచిన క్యాబ్ నంబర్ కూడా డల్ నంబర్ అని తెలిపారు.దానితో ఆ నంబర్ 1729 గా తెలిసికొని అది డల్ నంబర్ కాదని రెండు ఘనాల మొత్తంగా రెండు రకాలుగా రాయగల అతి చిన్న సంఖ్య అని చెప్పి హార్డీ నీ ఆశ్చర్య పరిచారు.అప్పటినుండి 1729 రామానుజన్ నంబర్ గా పేరొంద డం విశేషం.కానీ అనారోగ్యం వల్ల భారతదేశం తిరిగి వచ్చిన రామానుజన్ అతి పిన్న వయస్సులో లోనే ఏప్రిల్,26,1920 లో మరణించడం మన దురదృష్టం.ఆయన 125 వ జయంతి నీ పురస్కరించుకొని 2012 నుండి డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాము.రామానుజన్ ను కనుగొనడం తను చేసిన అతి గొప్ప పరిశోధన అని పేర్కొన్న హార్డీ ద్వారా రామానుజన్ ప్రతిభ అర్థమవుతుంది.ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన శ్రీనివాస్ రామానుజన్ ను స్ఫూర్తి గా తీసుకుని నేటి విద్యార్థులు గణిత శాస్త్రం లో నైపుణ్యం పొంది దేశ ప్రతిష్ట పెంపొందించడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పించాలి.

# ఆత్రేయపురం మణిముత్యం డాక్టర్ వేగేశ్న రామకృష్ణంరాజు.

## - అమెరికా పెన్సిల్ వే నియాలో ఫార్మా పారిశ్రామిక దిగ్గజం.

**ఆత్రేయపురం, డిసెంబర్ 21( ప్రభాతవార్త )**



మండల కేంద్రమైన ఆత్రేయపురం కు చెందిన డాక్టర్ వేగేశ్న వెంకట రామకృష్ణంరాజు అమెరికా పెన్సిల్ వేనియా రాష్ట్రంలో ఫార్మా కంపెనీని స్థాపించి ఎం దరికో సహాయ సహకారాలు అందిస్తూ ఆణిముత్యంగా ఖ్యాతిగాంచారు. ఈయన నార్త్ అమెరికా క్షత్రియ సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రవా సఆంధ్రుడిగా తెలుగు వ్యక్తులకు విశ్వవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ఈయన ఆంధ్ర యూనివర్సిటీలో ఎం ఫార్మసీ, కెనడాలో డాక్టరేట్ పూర్తి చేసి అమెరికాలో జాన్సన్ అండ్ జాన్సన్ లో ఉద్యోగంతో ప్రారంభమై ఫార్మా రంగంలో నిపుణుడిగా ఖ్యాతిగాంచారు. ఫార్మాలో పరిశ్రమలు ప్రారంభించి దిగ్గజంగా గుర్తింపు పొందారు. పుట్టిన పుట్టగానే పరిమళిస్తుందన్నట్లుగాచిన్నతనం నుంచి చదువులో టాపర్ గా, క్రమశిక్షణతో ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మహోన్నత వ్యక్తిత్వం కలిగి ఉన్నారు. ఆత్రేయపురంలో చక్కటి గృహాన్ని నిర్మించి తమ పిల్లలకు ఈ ప్రాంతంపై మక్కువ ఉండే విధంగా సొంత వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడే తన ఇంటి ముందు తల్లిదండ్రుల విగ్రహాలు,వారి జ్ఞాపకార్థం స్మృతి మందిరాన్ని, చక్కటి గెస్ట్ హౌస్ నిర్మించి చేశారు. ఈయన తరచూ ఆత్రేయపురం వచ్చి వెళుతూ కుటుంబంతో పాటు బంధుమిత్రులు స్నేహితులు ను పలకరిస్తుంటారు. ఇక్కడికి వచ్చినప్పుడు పలు విద్యాసంస్థల్లో మోటివేషనల్ ప్రసంగాలు చేస్తారు. ఈయన బహుము ఖ ప్రజ్ఞాశాలి అనడంలో సందేహం లేదు. ఈయన తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ ప్రాంతంలో ఎందరో విద్యార్థులకు ఆర్థిక సాయం, దీర్ఘకాల రోగులకు వైద్య, ఆర్థిక సాయం, తన చుట్టూ ఉన్న పేద ప్రజలకు నెలవారి సాయాలు అందిస్తున్నారు. ఈయన పెద్ద కుమా రుడు, కోడలు వైద్య వృత్తిలో హైదరాబాదులో ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు రెండవ కుమారుడు వైద్య వృత్తిలో రాణిస్తున్నారు. ఈయన వాసాంధ్రుడిగా ఈ ప్రాంత అభివృద్ధిలో పాలుపంచుకుంటూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## బస్సు యాత్ర విజయవంతం చేయండి...

## చైర్ పర్సన్ రాణి...

**మండపేట రూరల్ డిసెంబర్ 21, ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే బీసీ సాధికారిక బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు.మండపేట పురపాలక సంఘం లోని చైర్ పర్సన్ చాంబర్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక పేదలు, బడుగు వర్గాలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఆయా వర్గాలకు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఈ బస్సు యాత్ర చేపట్టారని పేర్కొన్నారు. మంత్రులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. మండపేట లో శుక్రవారం నిర్వహించే యాత్ర ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండపేట లో భారీ ర్యాలీ, అనంతరం కలువపువ్వు సెంటర్ లో బహిరంగ సభ నిర్వహిస్తారని చెప్పారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని వివిధ వర్గాల ప్రజలతో పాటు కార్యకర్తలను కోరారు. జగన్ ముఖ్యమంత్రి గా తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గంలో అత్యధిక, అఖండ మెజార్టీ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. బీసీలకు గుర్తింపు ఇచ్చింది కేవలం తమ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్%ఏ%షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా,కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్,కౌన్సిలర్ నీలం దుర్గ,వైస్సార్సీపీ నాయకులు మొండి మురళి పాల్గొన్నారు.



# సిఎం జగన్ ను కలిసిన కర్రీ పాపా రాయుడు...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు గురువారం కలిశారు.ఆ జిల్లా పర్యటనలో ఉన్న జగన్ ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాపారాయుడు తో కొద్దిసేపు ముచ్చటించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. జిల్లా లోని నియోజకవర్గాల తాజా పరిస్థితి పాపా రాయుడు సి ఎం కు వివరించారు.

# రాజవొమ్మంగి రేంజర్ ఎస్.డి.సయ్యద్ సహాన్

**రాజవొమ్మంగి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి ఇంచార్జి రేంజర్ గా ఎస్.డి సయ్యద్ సహాన్ గురువారం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ రేంజర్ గా పనిచేసిన మదకం అబ్బాయిదొర తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమండ్రి సోషల్ ఫారెస్ట్ రేంజర్ గా బదిలీపై వెళ్ళారు. నూతన రేంజర్ ఎస్.డి సయ్యద్ సహాన్ పాత్రికేయులతో మాట్లాడుతూ అడ్డతీగల రేంజర్ గా తాను విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో అడవుల సంరక్షణలో, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో ఈ ఏడాది టేకు ప్లాంటేషన్ 54.5 హెక్టార్లు పక్వదశలో ఉందన్నారు. ఈ వనాలను నరికి వేలంకు తరలించడానికి ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. వయ్యెద బీట్లో 40 హెక్టార్లు, వీరభద్రపురంలో 6 హెక్టార్లు, తిమ్మాపురంలో 8.5 హెక్టార్ల టేకు వనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కలప అక్రమ రవాణా జరుగుతున్న ఏ విధమైన సమాచారం ఉన్న ప్రజలు నేరుగా తెలియజేయ వచ్చునని అన్నారు. రాజవొమ్మంగి రేంజ్ ఏర్పడిన తర్వాత 20వ రేంజర్ గా ఎస్.డి సయ్యద్ సహాన్ విధుల్లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రాము, అర్జునుడు, డి.యస్.ఎన్. మూర్తి, ప్రసాద్, ఆనంద్, రైటర్ మధు, సిబ్బంది పాల్గొన్నారు.



# వాడ వాడలా ఘనంగా సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

## - సంక్షేమ రథసారథికి ప్రజలందరూ రుణపడి ఉండాలి - రాంజీ

**జగ్గంపేట డిసెంబర్ 21 (ప్రభాతవార్త ):**

సీఎం జగన్ జన్మదిన వేడుకలు జగ్గంపేటలో అట్టహాసంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్తులూరి సాయిబాబా ఆధ్వర్యంలో ఈ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.పంచాయతీరాజ్ అతిథి గృహం నుండి ర్యాలీగా సెంటర్ కు చేరుకుని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంచాయతీ రాజ్ అతిథి గృహం వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట శ్రీ రాంజీ మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా మార్చి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. నవరత్నాలతో సంక్షేమ బలహీన వర్గాల వారికి మరి అనుక్షణం వారి అకౌంట్లో డబ్బులు వేస్తూ వారి జీవనోపాధికి బాటలు వేస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని రేపు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా మళ్ళీ చేసుకోవాల్సిన అవసరం ప్రజలందరిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె గఫూర్,తుల రాము,రామకుర్తి జగ్గాలు, సప్ప రఘునాథ్ ,భూమాడ గణపతి, కరుటూరి శ్రీను,బోడ విజయ్ కుమార్,ఓలేటి రాజు,తదితరులు పాల్గొన్నారు



# ఎంపీపీ ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు

**గోకవరం డిసెంబర్ 21 ప్రభాత వార్త**

గోకవరం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భవిత సెంటర్లో దివ్యాంగుల పిల్లలకు వీల్ చైర్స్ అందజేసి హెడ్ ఫోన్స్ పంపిణీ చేశారు. పిల్లలకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తూ ఎన్నో అభివృద్ధి సంక్షేమాలను అందించి మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుని ప్రజల హృదయాల్లో నిలిచారని తెలిపారు. ఎంపీపీ శ్రీవల్లి మాట్లాడుతూ జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పది కాలాలపాటు జగనన్న చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని తెలియజేశారు, స్వయంగా ఎంపీపీ దివ్యాంగుల పిల్లలకు భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తులో పాల్గొన్నారు,



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది

## జెసి ఇలక్కియా

**కాకినాడ కలెక్టరేట్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):.**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తెరిగి పురుషులతో సమానంగా ప్రతి మహిళ విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పేర్కొన్నారు. కాకినాడ పట్టణ నియోజకవర్గానికి సంబంధించి ఓటు హక్కు వినియోగంపై మహిళల్లో చైతన్యం, అవగాహన కల్పించే ఉద్దేశంతో కాకినాడ నగరపాల సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆనంద భారతి గ్రౌండ్ లో నిర్వహించిన రంగోలి పోటీల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ రంగోలి పోటీల్లో కాకినాడ పట్టణానికి చెందిన సుమారు 178 మంది మహిళలు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతను అద్దంపట్టేలా మహిళలు పెట్టిన రంగవల్లికలను ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ.. మున్సిపల్, డీఆర్డీఏ, మెప్మా తదితర శాఖల అధికారులు కలిసి పరిశీలించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పట్టణ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ సీహెచ్ నాగనరసింహా రావు, ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, మెప్మా పీడీ బి ప్రియంవద, ఎంహెచ్వో డా. పృథ్వీచరణ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నోటీసు...

## ఈ నెల 26 నుండి విధులు బహిష్కరణ...

**మండపేటరూరల్ డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మండపేట మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ నెల 26 నుండి విధులు బహిష్కరించి సమ్మె లో పాల్గొంటామని నాయకులు పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 26 నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని మునిసిపల్ కార్మికుల సంఘం నాయకులు బంగారు రాజు, కొమారపు నరేంద్ర కుమార్, వార నాగేంద్రప్రసాద్ , కాటే విజయ్ పారిశుధ్య కార్మికులు హెచ్చరించారు.మండపేట పురపాలక సంఘం కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ ఛాంబర్ లో గురువారం కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరు నెలలుగా కనీస వేతనం అమలు వంటి సమస్యలపై దశల వారీ పోరాటాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభకు సైన్స్ ఫెయిర్ ప్రత్యక్ష నిదర్శనం

## -విద్యార్థుల్లో సృజనాత్మకత అభినందనీయం -కలెక్టర్ డా. మాధవీలత.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి వారి ఆలోచనలు సమాజ హితానికి తోడ్పడేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహద పడుతుందని జిల్లాకలెక్టర్ డా. కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ సత్యసాయి గురుకులంలో రెండవ రోజు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా కలెక్టర్ డా. మాధవీలత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. మాధవీలత మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభ పదును పెట్టేందుకు జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల సైన్స్, గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్యం చేసి నూతన ప్రాజెక్టులను రూపొందించే విధంగా ప్రోత్సహించడం మంచి కార్యక్రమంగా పేర్కొన్నారు. జిల్లా లో 19 మండలాల నుండి జిల్లా స్థాయికి ఎంపికైన 57 ప్రాజెక్టులు, అటల్ టింకరింగ్ లాబ్ ల నుండి 20 ప్రాజెక్ట్ లు ఈ ప్రదర్శనకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. జిల్లా లో 500 పైగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థుల ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భాను,ప్రసన్న తయారు చేసిన బయోమెట్రిక్ ఓటింగ్ మెషిన్ ను సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టు తయారు చేసిన లక్ష్యం గైడ్ టీచర్ రమ్య సుధను అభినందించారు. జేగురు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వివిధ ప్రసాద్ తయారు చేసిన రోబో మెడల్ పనితీరు అడిగి తెలుసుకున్నారు.జిల్లా విద్యా శాఖాధికారి ఎస్ అబ్రహాం కలెక్టరుకు వివరిస్తూ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ఎంపికైన మూడు ప్రాజెక్టు లు ఈ నెల 28 న కడప లో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శన కు వెళతాయన్నారు. అనంతరం శ్రీ సత్య సాయి గురుకులం కరెస్పాండెంట్ కలెక్టర్ డా. కే.మాధవీలత కు జ్ఞాపిక నుబందజేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఈ వి బి ఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డి ఐ.బి.దిలీప్ కుమార్, రూరల్ ఎమ్ ఈ ఓ ఏ.దుర్గా తులసీదాస్, శ్రీసత్యసాయి గురుకులం కరెస్పాండెంట్ శ్యామ్ సుందర్, ప్రిన్సిపాల్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

### వికసిత భారత్ సంకల్పయాత్ర

# ప్రయోజనాలు ప్రజలకు చేకూరేలా సాగాలి



మీర్ఖాన్‌పేటలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై

## మీర్ఖాన్‌పేటలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై పిలుపు

**కందుకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా గురు వారం మండల పరిధిలోని మీర్ఖాన్‌పేట పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సంకల్ప (ప్రతిజ్ఞ) చేయించి క్యాలండర్ ఆవిష్కరించారు.

కేంద్రం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి డ్వాక్రా గ్రూపులకు రుణాలను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథాన నిలపడానికి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదన్నారు. పిఎం జన్‌ధన్ యోజన, పిఎం జనఆరోగ్య యోజన, పిఎం జీవన్ జ్యోతి బీమాయోజన, పిఎం సురక్షా భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం స్వానిధియోజన, పిఎం ముద్ర యోజన, ఉజ్వల్‌యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. ఈ సంక్షేమ పథకాలు మారుమూల ప్రాంతాలలోని లబ్ధి దారులకు అందాలనేదే ప్రభుత్వ అశయమని, దానికోసం వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహిసున్నారన్నారు. మీర్ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ వారు డ్రోన్ ద్వారా పంటపొలాలలో మందులు ఎరువులు వెదజల్లే కార్యక్రమాన్ని ఎలా చేయాలనే విదమైన డెమోను ప్రదర్షనద్వారా ప్రజలకు రైతులకు చూపించారు.

**బిజెపి నాయకుల ఆక్రోశం**

గురువారం మీర్ఖాన్‌పేటలో ఘనంగా నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వ హణ తీరుపైన బిజెపి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

కేంద్రం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవుతుందని కార్యక్రమ వివరాలు ప్రజలు వివరించకుండానే మమ అనిపిస్తున్నారని గురు వారం మీర్ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరైన ఈ కార్యక్రమం ద్వారా కార్యక్రమ లక్ష్యాన్ని పూర్తిచేయలేక పోయారని వాపోయారు.

# పదేళ్లలో రెట్టింపైన తలసరి విద్యుత్ వినియోగం

### 15,497 మెగావాట్లకు చేరిన గరిష్ట డిమాండ్

### 2031-32కు 27,059 మెగావాట్లకు చేరనున్న వినియోగం

### ఉమ్మడి ప్రభుత్వం నుండే విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

### అసెంబ్లీ శ్వేతపత్రంలో వెల్లడించిన రేవంత్‌రెడ్డి సర్కార్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి ఇప్పటి వరకూ ఈ పదేళ్లలో విద్యుత్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించింది. విద్యుత్ ఉత్పత్తి నుండి తలసరి వినియోగం వరకూ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో వృద్ధి నమోదైంది. శాసనసభలో గత ప్రభుత్వ హయంలో విద్యుత్ రంగానికి సంబంధించి రేవంతరెడ్డి సర్కార్ గురువారం విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 2014 జూన్ 2వ తేదీ నుండి 2023 ఈ నెల 1వ తేదీ వరకూ విద్యుత్ ఒప్పంద సామర్థ్యం 7778 నుండి 19475 మెగావాట్లకు, సౌర సామర్థ్యం 74 నుండి 6123 మెగావాట్లకు, గరిష్ట డిమాండ్ 5661 నుండి 15497 మెగావాట్లకు పెరిగింది. అలాగే ఒక రోజు గరిష్ట వినియోగం 128 నుండి 298 మిలియన్ యూనిట్లకు, తలసరి విద్యుత్ వినియోగం కిలోవాట్ పర్ అవర్‌కు 1356 నుండి 2126కు వినియోగదారులకు సంబంధించి 1.11 కోట్ల నుండి 1.82 కోట్లకు పెరుగుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో విద్యుత్ నిమిత్తం సబ్సిడీ మొత్తం 3,600 కోట్ల నుండి 11,500 కోట్ల రూపాయలకు పెరిగింది. జాతీయ స్థాయిలో విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ 13 నుండి 10వ స్థానంలోకి పెరిగింది. దేశ వ్యాప్తంగా తలసరి విద్యుత్ వినియోగం 2014-15లో కిలోవాట్ పర్ అవర్‌కు 1010 ఉండగా, 2021-22లో 1255కు చేరుకోగా, తెలంగాణలో 1356 నుండి 2126కు పెరుగుదల చోటు చేసుకుంది. కాగా విద్యుత్ ఉత్పత్తి, ఒప్పం సామర్థ్యాన్ని పరిశీలిస్తే రాష్ట్రం ఏర్పడే సమయానికి థర్మల్ 7778 మెగావాట్లు ఉండగా అది ఈ నెల 1వ తేదీ నాటికి 19475 మెగావాట్లకు పెరిగింది. ఇందులో థర్మల్ పవర్‌కు సంబంధించి 2282.50 నుండి 4042.5 మెగావాట్లు, హైడెల్ 2082.76 నుండి 2442.76 మెగావాట్లకు చేరింది. అయితే విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరుగుదలకు 2014కు ముందే ప్రణాళిక ప్రారంభించడం జరిగింది. అయితే వీటిని రాష్ట్రం ఏర్పడిన తర్వాత పూర్తి చేయడం జరిగింది. వీటిలో కొత్తగూడెం టిపిఎస్ స్టేజ్ 7కు సంబంధించి 800 మెగావాట్ల యూనిట్, సింగరేణి టిపిపిలో 1200 మెగావాట్ల యూనిట్, కాకతీయ టిపిపి 600 మెగావాట్ల యూనిట్, 240 మెగావాట్ల సామర్థ్యం కలిగిన దిగువ జూరాల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, 120 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పులిచింతల హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్‌తో కలిపి మొత్తంగా రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 2980 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటు ప్రక్రియ జరిగినా, తదుపరి రాష్ట్రం ఏర్పడిన తర్వాత అవి పూర్తి అయ్యాయి. ఇక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన గత ప్రభుత్వ హయంలో 1080 మెగావాట్ల సామర్థ్యం కలిగిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పూర్తి చేయబడింది. రెండేళ్లలో మెగావాట్‌కు 6.75 కోట్ల రూపాయలతో పూర్తి చేయాలని తొలుత భావించినా, ఏడు సంవత్సరాల్లో ఒక్క మెగావాట్ 9.74 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేసింది.

ఇదే సమయంలో 800 మెగావాట్ల కెటిపిఎస్ స్టేజి 7ను 48 నెలల్లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో మెగావాట్‌కు 8.01 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తి చేసింది. కాగా ప్రస్తుతం 7495 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో 4000 మెగావాట్ల యాదాద్రి ప్రాజెక్టు 2024-25 నాటికి, 800 మెగావాట్ల సమార్థ్యం కలిగిన ఎన్టీపీసీ 2024 ఫిబ్రవరి, సౌరశక్తికి సంబంధించి 2695 మెగావాట్ల ప్రాజెక్టు 2024-25 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఇదే సమయంలో విద్యుత్ డిమాండ్ 2021-22 నాటికి 70871 మిలియన్ యూనిట్లు ఉండగా, 2026-27కు 92967 మిలియన్ యూనిట్లు, 2031-32 నాటికి 120549 మిలియన్‌యూనిట్ల మేర అవసరం ఉంటుందని అంచనా వేసింది. కాగా గరిష్ట డిమాండ్ ఇదే కాలానికి 14176 మెగావాట్లు ఉండగా, అది 19529 మెగావాట్లు, 27059 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు శ్వేతపత్రంలో వెల్లడించింది.

## బస్సులో సీటు లేదని కండక్టర్ చెంప కొరికాడు!

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ ఆర్టీసి డిపో కండక్టర్‌పై ప్రయాణికుడు దాడి చేసి చెంప కొరికిన ఘటన చోటుచేసుకుంది. మహారాష్ట్రలోని



కండక్టర్ ఎన్ఎ ఖాన్ చెంపపై గాయం

సాంద్రకవడకు ఆదిలాబాద్ డిపో ఆర్టీసి బస్సు వెళ్లి తిరిగొస్తోంది. మహారాష్ట్ర పరిధి బోరి బస్టాప్ వద్ద ఉట్నూరు సమీపంలోని హస్నాపూర్‌కు చెందిన అజీంఖాన్ ఎక్కి ఆదిలాబాద్‌కు టికెట్ తీసుకున్నాడు. ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో సీటు దొరకలేదు. దీంతో కండక్టర్ ఎన్ఏ ఖాన్‌తో గొడవకు దిగి తన డబ్బులు తిరిగి వచ్చేయాలని డిమాండ్ చేశాడు. కండక్టర్ డబ్బులు తిరిగి ఇచ్చేసి బస్సులో నుంచి దింపేశాడు. అజీంఖాన్ మరో వాహనంలో టిప్పల్‌కోటి వరకు వచ్చి బస్సును ఆపి ఎక్కి మళ్లీ గొడవ పడ్డాడు. కండక్టర్‌ను నెట్టేసి చెంప కొరికాడు. బస్సులో అలాగే వాగ్వాదం చేస్తూ ఆదిలాబాద్‌కు చేరుకున్నాడు. ఈ విషయపై బాధిత కండక్టర్ ఆదిలాబాద్ రెండు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

# ఆరు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు

### ఎవరినీ కించపర్చేందుకు శ్వేతపత్రాలు విడుదల చేయలేదు

### అక్బరుద్దీన్, ఇతర సభ్యులకు స్పీకర్ ద్వారా వివరాలు ఇస్తాం

### శాసనసభ సమావేశాలు ముగిశాక మీడియాతో శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఆరు రోజుల పాటు జరిగాయని, ఎవరినో కించపర్చేందుకు శ్వేతపత్రాలు విడుదల చేయలేదని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు చెప్పారు. గురువారం శాసనసభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడిన అనంతరం మీడియా పాయింట్‌లో మీడియాతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఆర్థిక, విద్యుత్ రంగాలలో ప్రజలను ఎలా మోసం చేశాయో శ్వేతపత్రాలు బయటపెట్టాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే శ్వేతపత్రాలు విడుదల చేశామని అన్నారు. మాజీ సిఎం కేసిఆర్ ప్రభుత్వం తలకు మించిన అప్పులు చేశారని, వాటివల్ల ప్రయోజనం లేదుకదా ప్రజలపై వేలకోట్ల భారం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇష్టారాజ్యంగా డబ్బులు అందునా ఎక్కువ వడ్డీలకు రుణాలు తీసుకుని ప్రజల భవిష్యత్తును అంధకారంలో పడే ప్రమాదంలోని నెట్టారని ఆరోపించారు. అంతేగాక చేసిన అప్పుల వల్ల ప్రయోజనం లేకపోగా ఒక్కో వ్యక్తిపై లక్షల కోట్ల భారం మోపిందని శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004 లో 7 గంటలు, 2009 లో 9 గంటల కరెంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నాళ్లు ప్రజల కనీస అవసరాలు తీర్చలేదని, రేషన్ కార్డులు కూడా ఎందుకు ఇవ్వలేదంటే సమాధానం లేదని విమర్శిం చారు. విద్యావ్యవస్థకు సంబంధించిన నిధులు



ఇవ్వకుండా ఎందుకివ్వలేదని అడిగితే తెల్లమొహాలు వేసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, ఎస్సి సబ్ ప్లాన్ పై జవాబు ఇవ్వలేని పరిస్థితుల్లో కేసిఆర్ పార్టీ ఉందని నిప్పులు చెరిగారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఈ విషయంలో ప్రజలను తప్పుదోవపట్టించడాన్ని నమ్మవద్దని సూచించారు. 2018 ఎన్నికల్లో గెలిచిన అనంతరం 36 రోజులకు శాసనసభ సమావేశాలు నిర్వహించిందని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. కొన్నిశాఖలకు సంబంధించిన సమాచారం కోరిన ఎంఐఎం పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులకు స్పీకర్ కార్యాలయం నుంచి సమాచారం పంపిస్తామని తెలిపారు.

# యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో భారీ అవినీతి

### జగదీశ్‌రెడ్డి రూ.10వేల కోట్లు తిన్నాడు!

### సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యుత్ రంగం పరిస్థితులపై లఘు చర్చలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మధ్య ఢీ అంటే ఢీ అన్నట్లు చర్చజరిగింది. యదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో పెద్ద కుంభకోణం జరిగిందని, రూ.10వేల కోట్ల రూపాయలు జగదీష్‌రెడ్డి తిన్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. టెండర్ పెట్టకుండా ఇవ్వకుండా పెద్ద కుంభకోణం జరిగిందన్నారు. బిఆర్ఎస్ సర్కారు 24గంటల విద్యుత్ ఎప్పుడు ఇవ్వలేదన్నారు. సబ్‌స్టేషన్‌లలో లాగ్‌బుక్‌లను చూస్తే తెలిసిందన్నారు. తాను స్వయంగా వెళ్లి లాగ్‌బుక్‌లు చూస్తుంటే అవి లేకుండా చేశారన్నారు. రూ.10వేల కోట్ల కుంభకోణం జరిగిందని అందుకే నష్టాలు వస్తున్నాయన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పెటెంట్ అన్నారు. బిఆర్ఎస్ నేతలకు, ట్రాన్స్‌కో మాజీ చైర్మన్ ప్రభాకర్‌రావు దోచిపెట్టారన్నారు. దొంగలు, అవినీతి అంటే భుజాలు తడుముకుంటున్నారన్నారు. ఎవరు ఎంత తిన్నారో అంత కక్కిస్తామన్నారు. వదిలేస్తామా అన్నారు. టెండర్ లేకుండా పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. ఎవరు ఎంత తిన్నారో అంత కక్కిస్తాం, వదిలేస్తామా అన్నారు. టెండర్ లేకుండా పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. బిఆర్ఎస్ 24గంటల విద్యుత్ ఇచ్చిందని పచ్చి అబద్ధమన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో రూ.20వేల కోట్ల స్కాం జరిగిందన్నారు. ఇందులో రూ.10వేల కోట్ల తిన్నారన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పలు అంశాలపై స్పందిస్తూ తాము ప్రాధాన్యత క్రమంలో తీసుకున్నామంటూ సమాధానం ఇచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలపై జుడిషియల్ విచారణ జరుపుకోవచ్చునని ప్రభుత్వానికి జగదీష్‌రెడ్డి సవాల్ విసరగా, అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేను ఏ పార్టీలో ఉన్నా, కెసిఆర్ పాలన పోవాలని కొట్లాడా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### జగదీశ్‌రెడ్డి వర్సెస్ రాజగోపాల్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసు కుంది. విద్యుత్‌పై స్వల్పకాలిక చర్చలో భాగంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు కౌంటర్ ఇచ్చారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లా డుతూ అధికారం పర్మినెంటు అనుకుం టున్నారు, ప్రజలు ఇచ్చిన షాక్‌తో దిమ్మదిరిగింది. ఇంకా బయటకు రాలేకపోతు న్నారన్నారు. అహంకార మాటలు చూసి బుద్ధి రావాలని బిఆర్ ఎస్ నేతలకు పక్కన పెట్టారని అయినా బుద్ధి రాలేదన్నారు.

ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి, ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి మారు తున్నారని వ్యాఖ్యనించగా, రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తూ కెసిఆర్ ఎన్ని పార్టీలు మారారని ప్రశ్నించారు.

కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్ మారలేదా అంటూ ప్రశ్నించారు. తాను ఏ పార్టీలో ఉన్న కెసిఆర్ పాలన పోవాలని కొట్లాడు తున్నానన్నారు. పార్టీ మారింది ప్రజల కోసమే అన్నారు. పదవుల కోసం జీ హుజూర్‌కోసం పనిచేయలేదన్నారు. సిఎం ఏదైనా నిర్ణయం తప్పు తీసుకుంటే సర్ది చెప్పే ధైర్యంమాకు ఉందని, మీకు ఆ ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు.

దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారని, మీలాగా కాంగ్రెస్‌లో గెలిచిన 12 మందిని తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయలేదన్నారు. రాజీనామా చేసి పార్టీ మారానన్నారు. ఖబడ్దార్ మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దన్నారు. కమిషన్‌ల కోసం, కాంట్రాక్టుల కోసం అప్పులు చేశారని, అభివృద్ధి చేయలేద న్నారు.

యదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్‌పై విచారణకుసిఎం ఆదేశించారని, భయంకరమైన పరిస్థితుల్లో బిఆర్ఎస్ వాళ్లు ఉంటారని అన్నారు. కిరసనాయిల్ దీపం, కిరాయి ఇంట్లో ఉన్న అని చెప్పిన జగదీశ్‌రెడ్డికి వెయ్యికోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూములు, ఇసుక మాఫియా చేసిన చరిత్ర ఆయనది అన్నారు.

## జైళ్ల శాఖ డిజిగా బాధ్యతలు చేపట్టిన సౌమ్య మిశ్రా



డిజిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ సౌమ్య మిశ్రా

**హైదరాబాద్ (సైదాబాద్), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ జైళ్ల డిజిగా డాక్టర్ సౌమ్యమిశ్రా బాధ్యతలు స్వీకరించారు. హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న డాక్టర్ జితేందర్‌ను జైళ్ల శాఖ అదనపు బాధ్యతల నుంచి తప్పించి డాక్టర్ సౌమ్య మిశ్రాను ప్రభుత్వం డిజిగా నియమించడంతో గురువారం ఆమె బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా డిజి సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్ల శాఖలో సంస్కరణలు చేపడుతామని, ఖైదీల పునరావాసం, సంక్షేమంతో పాటు వారు సొసైటీలో పునరేకీరణ అయ్యేలా చర్యలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజిలు వై.రాజేష్, ఎన్.మురళిబాబు, డిఐజిలు డాక్టర్ డి.శ్రీనివాస్, ఎం.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్ ..

### మాయమాటలు చెప్పి కాంగ్రెస్ గెలుపొందింది

#### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆరుగ్యారెంటీల పేరుతో మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను మరిపించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రతినెలా 4వేల చొప్పున భృతి ఇస్తామని హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ సభలో ప్రియాంకాగాంధీ చెప్పారని, కాంగ్రెస్ మెనిఫెస్టోలో కూడా దానిని పొందు పరిచారని గుర్తుచేశారు. అయితే ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మాత్రం నిరుద్యోగ భృతిగురించిన హామీ తాము ఎక్కడా ఇవ్వలేదంటున్నారని విమర్శించారు. రైతులకు రూ.2లక్షల పంట రుణాలు డిసెంబర్ 9న మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాల అమలుకు సంవత్సరమైనా ఓపికపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర అదాయ వనరులపై సమీక్ష లేకుండానే అమలు కానీ హామీలిచ్చారని కడియం విమర్శించారు.

### అసెంబ్లీలో కాంగ్రెస్ బొక్కబోర్లా పడింది

#### శ్వేతపత్రాలతో కొండను తవ్వి

#### ఎలుకను కూడా పట్టలేదు: మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాలతో కొండను తొవ్వి ఎలుకను కూడా పట్టలేక బొక్కబోర్ల పడిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు గురువారం శాసనసభ వాయిదా అనంతరం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేతో కలిసి మాట్లాడారు. కెసిఆర్ సిఎం అయిన కొన్ని నెలల్లోనే విద్యుత్ రంగంలో అద్భుతమైన విజయాలు సాధించామన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 3గంటల కరెంట్ కూడా ఇవ్వలేయపోయిందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలోనే విద్యుత్ పరిస్థితి మెరుగుపడిందన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అసెంబ్లీలో మంత్రుల మధ్య సమన్వయం లేదని ..వాస్తవాలు చెబితే బెదిరింపులకు దిగుతున్నారని కొందరు కాంగ్రేస్ నేతలు గుండాయిజం ప్రదర్శించారని విమర్శించారు. తాము శ్వేతపత్రంలో ఉన్నవాటి గురించే మాట్లాడామని కెసిఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు 50వేల కోట్ల మేర చేయూత అందించిందన్నారు. దేశంలో ఎక్కడా వ్యవసాయానికి 6గంటల కరెంట్ ఇవ్వలేకపోతున్నారని కర్ణాటకలో రైతులతో అధికారులు చెప్పుదెబ్బలు తింటున్నారన్నారు. జెన్‌కో ప్రాజెక్టులను ప్రభత్వసంస్థలకే అప్పగించామన్న ఆయన తమకు బద్నాం చేసే ప్రయత్నం చేస్తే ప్రజలు హర్షించరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినపనులు తెలంగాణ ప్రజలందరికీ తెలుసని 200యూనిట్లఉచిత కరెంట్ ఎప్పుడిస్తారో సిఎం,మంత్రులు చెప్పలేదని విమర్శించారు.

### శ్వేతపత్రాల్లో తప్పుడు గణాంకాలు : పల్లారాజేశ్వర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికశాఖ శ్వేత పత్రానికి ..విద్యుత్ శ్వేత పత్రానికి తేడాలున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పల్లారాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ మీడియాపాయింట్‌లో మాట్లాడుతూ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పుల్లో తేడాలు గుర్తించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పాలక పక్షం మొండి పట్టుదల ప్రదర్శించిందన్నారు. అప్పుల్లో రెండు శ్వేతపత్రాల్లో 4వేలకోట్లకు పైగా తేడా కనిపించిందని పేర్కొన్నారు.

### హోదాకు తగినట్లు మాట్లాడని సిఎం రేవంత్‌రెడ్డి : ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన హోదాకు తగినట్లుగా అసెంబ్లీలో మాట్లాడలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 2014,2018,2023లో జూబ్లీహిల్స్ నుంచి ప్రజలను తనను గెలిపించారని..ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించే విధంగా రేవంత్ మాట్లాడటం జరిగిందన్నారు. ఎంఐఎంతో కుమ్మక్కు అయ్యారని విమర్శించడం సరైన పద్దతి కాదని విమర్శించారు. మీడియా పాయింట్ వద్ద ఎప్పుడు ఇలాంటి ఆంక్షలు లేవని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు ..బయటకు వచ్చి మీడియాతో మాట్లాడితే వద్దు అంటున్నారని మండిపడ్డారు. ఈకొత్తరూల్ ఎవరు తెచ్చారో అసెంబ్లీ సిబ్బంది చెప్పాలన్నారు. తమ నాయకుడి గెలుపును అవమాన పరిచే విధంగా మాట్లాడటం సరికాదని ఆయన పేర్కొన్నారు. .

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చరిత్రలో నమోదు చేయాలి



అభివాదం చేస్తున్న ప్రముఖ వక్తలు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వహించిన పాత్ర చరిత్రలో నమోదు చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు చెప్పారు. అలాగే ఒక దశాబ్ధకాలంపాటు ఎన్నడు ఊహించని విధంగా ఇబ్బందులకు గురయ్యారని వారు విచారం వ్యక్తం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమించిన జర్నలిస్టులలో ఒక్కొక్కరి ఒక్కో గాధ ఉందని, నిరంకుశ త్వాన్ని అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలతో మార్పు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజలు నియంతృత్వాన్ని సహించరన్నారు. తమ అకాంక్షలు, డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలు అప్రకటిత ఎమెర్జన్సీని అనుభవించారని, వనరులు కొలగొట్ట బడ్డాయని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా ప్రజాస్వామిక తెలంగాణ కోసం, తెలంగాణ పునర్‌నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కోసం ఒక వేదిక అవసరమని గతంలో పలు సందర్భాలు చెప్పానని గుర్తు చేశారు. ఆనేక వేదికలపై సిఎం కెసిఆర్ తన అహంకారాన్ని ప్రదర్శించినా ఎవరూ నిరసన తెలిపిన పాపాన పోలేదని, జర్నలిస్టులలో ఉద్యమ స్ఫూర్తి కొరవడిందని, ఇలాంటి ఉదంతాలు గుర్తు చేస్తున్నాయన్నారు. తెలంగాణలో జరిగిన నిర్భందంపై డాక్యుమెంటరీని తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో తాటికొండ రమేష్‌బాబు, ఎంఎం రహ మాన్, ఎన్.వేణుగోపాల్, కందుకూరి రమేష్‌బాబు, మల్లయ్యగౌడ్, సుదర్శన్, రవీంద్ర, రఫీ, పసునూరి రవీందర్, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపే యువ వ్యాపారవేత్తలుగా..

ఆన్‌లైన్‌లో .. బర్రెలమ్మకం, యాప్‌ని నమ్మి సాగు.. వాట్సప్‌లో అమ్మకాలు.. వినడానికి కాస్త కొత్తగా ఉన్నా ఈ ఆలోచనలతోనే కోట్ల వ్యాపారం చేస్తున్నారీ అమ్మాయిలు. 30 ఏళ్లలోపు యువ వ్యాపారవేత్తలుగా హురున్ ఇండియా విడుదల చేసిన జాబితాలోకి చేరి శభాష్ అనిపించుకుంటున్నారు.

**వర్చువల్ సంతతో.... నీతూ యాదవ్,**

ఆన్‌లైన్ పశువుల సంత ఏర్పాటు చేస్తా అని నీతూ అన్నప్పుడు.. నీకేమైనా పిచ్చా.. ఇంత చదువూ చదివి బర్రెలముతావా' అన్నారంతా. ఆమె మాత్రం తన స్నేహితురాలు కీర్తిజంగ్రాతో కలిసి 'యానిమాల్' యాప్‌తో తమ స్టార్టప్ ప్రయాణాన్ని



మొదలుపెట్టింది. 2019లో మొదలైన ఈ వర్చువల్ సంతలో ఇప్పటివరకూ రూ.2500 కోట్లకు పైగా విలువైన పశువుల అమ్మకాలు జరిగాయి.నీతూది జైపుర్‌కి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవల్‌పుర్. కీర్తిది హరియాణాలోని హిసార్. ఇద్దరూ ఐఐటి ఢిల్లీలో చదువుకున్నారు. వేలు జాతి పశువుల్ని కొనాలనుకున్న రైతులే కాదు, అమ్మాలనుకున్నవారూ వీళ్ల రూపొందించిన 'యానిమాల్' యాప్ వేదికగా లావాదేవీలు సాగించొచ్చు. రాజస్థాన్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్‌లలో యానిమాల్ వ్యాపారం విస్తరించింది. ఇప్పటికి 80 లక్షల మందికిపైగా రైతులు 'యానిమాల్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్‌లో రైతులకు పాల దిగుబడి పెంచుకొనేందుకు సలహాలూ, వాటిని కొనేందుకు కావాల్సిన లోన్లు వంటి వివరాలు కూడా ఉంటాయి. ఈ యాప్ ఉత్తర భారతదేశంలో ఓ విప్లవాన్ని తీసుకొచ్చిందనే చెప్పాలి.

**అన్నదాతకు అండగా... సాయి గోలే,**

ప్రపంచం సాంకేతికత, కృత్రిమ మేధ చుట్టూ పెరుగెడుతోంది. సరికొత్త ఆవిష్కరణలెన్నో పుట్టుకొస్తున్నాయి. ఇవన్నీ అన్నదాతకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి అన్న ఆలోచనే నాగ్‌పుర్‌కి చెందిన సాయి గోలేని 'భారత్ అగ్రి'స్టార్టప్ దిశగా నడిపించాయి. మద్రాస్ ఐఐటీలోని తన సహ విద్యార్థి సిద్ధార్థ్‌దైలనీతో కలిసి వ్యవసాయం, సాంకేతిక ఆవిష్కరణలకు మధ్యనున్న దూరాన్ని తగ్గించాలనుకున్నారామె. 2017లో ఈ స్టార్టప్‌ని ప్రారంభించారు.



అయిదు భాషల్లో అందుబాటులోకి తెచ్చిన ఈ యాప్ అన్నదాతలకు భూమి, నీరు, వాతావరణ పరిస్థితులకు సంబంధించిన సమాచారం, సలహాలను ఇస్తుంది. ప్రతి రైతుకీ వారివారి భౌగోళిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని కస్టమైజేషన్ విధానంలో క్రాప్ క్యాలెండర్‌నీ ఏర్పాటు చేశారు. పదిలక్షల మంది రైతులకు చేరువైన ఈ యాప్ సాయంతో.. సాయిల్, వాటర్ టెస్టింగ్ వంటివాటిపై అవగాహన తెచ్చి రైతుల్లో చైతన్యం తీసుకొస్తోంది సాయిగోలే.

**సోనాక్షి నథాని .. బికాయి**

నూతన సాంకేతిక ఆవిష్కరణలతో వ్యాపార సంస్థలను బలోపేతం చేయాలనీ, వినూత్న మార్గాల్లో వినియోగదారులకు చేరువ కావాలన్న లక్ష్యంతో బికాయి యాప్‌ని తన స్నేహితుడు అశుతోష్ సింగ్లాతో కలిసి ప్రారంభించింది. సోనాక్షి. ట్రిపుల్‌ఐటి హైదరాబాద్‌లో ఇంజినీరింగ్‌పూర్తి చేసిన ఈమె.. బికాయి సాయంతో వ్యాపారుల వాట్సప్‌లో ఈ-స్టోర్‌ని ఏర్పాటు చేసి, ఉత్పత్తుల ప్రదర్శనకు కావాల్సిన తోడ్పాటును అందిస్తోంది. ఐదులక్షలకు పైగా డౌన్‌లోడ్‌లతో లక్షకు పైగా ఈ-స్టోర్ల నిర్వహణతో దూసుకుపోతోంది సంస్థ.



**ఏఐతో మార్కెటింగ్,, వృశాలీ ప్రసాదే**

కృత్రిమమేధ సాయంతో వ్యాపార సంస్థలకు వినూత్నమైన మార్కెటింగ్ నైపుణ్యాలని అందించే సంస్థ పిక్సిస్. దీన్ని వృశాలీ ప్రసాదే ప్రారంభించింది. కాలేజీలో చదువుతున్నప్పుడే వృశాలి టెక్నాలజీపై ఆసక్తి పెంచుకుంది. ఈసిజి/ఈకెజి పరికరాల అభివృద్ధి విషయంలోనూ వృశాలికి ఐదు పేటెంట్లు ఉన్నాయి. ఈమె అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి కూడా.



**ఆటలతో అభివృద్ధి ...**
**దేవాన్షి కేజ్రీవాల్**

ముంబయికి చెందిన దేవాన్షి కేజ్రీవాల్ స్కిల్ మాటిక్స్ కంపెనీకి కో ఫౌండర్‌గా పనిచేస్తోంది. ఈ సంస్థను 2017లో ధ్వనిల్ షేత్‌తో కలిసిప్రాకంభించిందిమె. పిల్లలకు అవసరమైన ఎడ్యుకేషన్ ఉత్పత్తులు, క్రీడా వస్తువుల్నీ రూపొందిసు_ంది సంస్థ వీటితో 3-9 ఏళ్ల వయసుగల చిన్నారులు తమ శారీరక, మానసిక ఎదుగుదలకి అవసరమైన కీలక నైపుణ్యాలను ఒంటపట్టించుకుంటారు. ఈ ఉత్పత్తులు 15 దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. దేవాన్షి న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన లియోనార్డ్ ఎన్. స్టెర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి బ్యాచిలర్స్ డిగ్రీ తీసుకుంది. ❑



# 6వ పాశురం

పుళ్ళుం శిలమ్బినగాణ్, పుళ్లరైయన్
కోయిల్,
వెళ్లై విళిశఙ్గిన్, పేరరవం కేట్టిలైయో?
పిళ్లాయ్!ఎఱున్దిరాయ్, పేయ్‌ములై
నంజుణ్డు
కళ్ళచ్చగడం, కలక్కఱియక్కాలోచ్చి
వెళ్ళత్తరవిల్, తుయిలమర్న్ద విత్తినై
ఉళ్ళత్తుక్కొణ్డు, మునివర్ గళుం
యోగిగళుమ్
ఉళ్ళం పుగున్దు, కుళిరన్దేలో రెమ్బావాయ్॥



## తిరుప్పావై

**ఆరవపాట**

పక్షులన్ని లేచి పరమేశు కీర్తించె
వెండి శంఖాల ధ్వనులు గుడి నుండి వినిపించె
బధిరురాలవేమి? బయటరావేమి?
దేవతార్చన వేళ, ఇంత జాగేమి?
పాల్కడలిపైన పవళించు స్వామి
పాల్‌గారు బాలుడై పడతి పూతనన్ చంపె
శేషతల్పముపైన శయనించు స్వామి
శకటాసురుని, వేయి శకలములు చేసె
మునులు, పెద్దలు, ఋషులు ముగ్ధులై పాడ
మదన గోపుని లీలలు మామదిని కుదిపె


**భావం:** తెలతెలవారుతున్నది. ఆహారము కొరకు కలకలా రావముతో పక్షులు బయల్దేరినవి. అది గరుడవాహనుని ఆలయం. అందులో నుండి పెద్దదైన శబ్దముతో తెల్లని శంఖు మ్రోగుచున్నది. పూతన స్తనములోని విషము ఆరగించినవాడు, కృత్రిమ శకటమును తన కాలుతో నుగ్గు చేసినవాడు, జగత్కారకుడు, శేషశయ్యపై యోగనిద్రలో ఉన్నవారు. అటువంటి విష్ణుదేవుని ధ్యానిస్తూ మునులు హరిహరియని పెద్దశబ్దముతో నామసంకీర్తన చేస్తున్నారు. మేము వింటున్నాము. నీకు వినరావటం లేదా? అని గోపికలు తన తోటి గోపికను మేలుకొలుపుతున్నారు.

**ఫలం:** భక్తులతో కలిసే భాగ్యం లభిస్తుంది. ❑

# చిటికెలో శుభ్రం !



అసలే చలికాలం. స్వెట్టర్లు, ఉన్ని దుప్పట్లు వాడుతుంటాం. వాటిపైకి దుమ్ము చేరడం.. కొద్దిరోజులకే దారపు పోగులు బయటికి రావడం మామూలే. అస్తమానం ఉతకలేం. ఆ పోగులు తీయడమూ ఇబ్బందే. ఈ చిన్న 'జెల్ లింట్ రోలర్‌ని తెచ్చుకోండి. దీనిని దుస్తుల మీద రుద్దితే చాలు చిటికెలో శుభ్రం అవుతాయి. వాడిని తర్వాత నీటితో కడిగి, తిరిగి వాడుకోవచ్చు. చేతిలో ఇమిడిపోయే ఈ పరికరాన్ని తీసుకెళడమూ సులువే. ❑



# మెదడుకు ఒమేగా - 3

**మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ స్థాయులు తగ్గుతున్నప్పుడు ఎముకలకు కావాల్సిన ఖనిజ సాంద్రతను ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అందిస్తా_యని నిపుణులు చెబుతున్నారు. తాజాగా చేపట్టిన ఓ అధ్యయనం ఒమేగా-3** ఫాటీయాసిడ్స్ మహిళల్లో జ్ఞాపక శక్తిని



పెంచడంతోపాటు మెదడు సృజనాత్మకంగా, విశ్లేషణాత్మకంగా పని చేసేలా దోహద పడుతుందని చెప్పింది. ఈ అధ్యయనం.. ఇంకా ఏం చెప్పిందంటే..

మెదడులో రక_ప్రసరణను మెరుగుపరచడం ద్వారా జ్ఞాపకశక్తి తగ్గకుండా ఒమేగా 3 కాపాడుతుంది. దీంతో వృద్ధాప్యంలో అల్జీమర్ వంటి వ్యాధులు దరికి చేరవు. జ్ఞా_పకశక్తికి సంబంధించి మెదడుపైన అర్ధ చంద్రాకారంలో ఎత్తుగా ఉండే భాగం (హిప్పోకాంపస్) అనుసంధానంగా పని చేస్తుంటుంది. అధ్యయనంలో 46 ఏళ్ల వయసున్న వారి మెదడును పరిశీలించినప్పుడు ఈ ప్రాంతంలో అత్యధికంగా ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్‌ను గుర్తించారు. మధ్య వయసు దాటుతున్నప్పుడు హిప్పోకాంపస్ పరిమాణం తగ్గుతూ వస్తుంది. ఈ సమయంలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాన్ని తీసుకుంటే ఆ ప్రాంతం శక్తిహీనం కాకుండా పని తీరును మెరుగుపరుసు_ంది. చిన్న విషయాల్నీ జ్ఞా_పకం పెట్టుకోగలగడం, ఇతరులను ప్రేమించడం, విజయం సాధించేలా ఉత్సా_మంగా ఆలోచించడం వంటి లక్షణాలు కోల్పోకుండా ఉండటానికి, మెదడును ప్రేరేపించడానికి ఫ్యాటీ యాసిడ్స్ దోహదపడతాయి. లేటు వయసులోనూ సమస్యలను తేలికగా పరిష్కరించుకోగల నైపుణ్యం అలవడుతుంది. సాల్మన్ చేప, ఫ్లాక్స్‌సీడ్స్, చియా సీడ్స్, అక్రోట్లు, సోయాబీన్స్, గుడ్లు, పాల ఉత్పత్తులు, ఆకుకూరలు, మొలకలు వంటివి నిత్యం ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలి. రోజూ ఏడు గంటల నిద్ర మెదడుకు ఒత్తిడిని దరి చేరనివ్వదు. ఇవన్నీ మెనోపాజ్‌లో కూడా మెదడు ఆరోగ్యంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి. ❑

# అమ్మాయిలూ పరుగెడదామా !

మహిళలు.. వ్యాయాయం అంటే మొదట నడకకే ప్రాధాన్యం ఇస్తారు. పరుగు పెట్టమంటే బోలెడు కారణాలు చెబుతారు. ఇందుకోసం గ్రౌండ్‌లోనే కాదు ఇంట్లో ఉన్న చోటే ఉండీ పరుగు తీయొచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజాలు అంటారు వ్యాయామ నిపుణులు.

- మొదట వేగంగా నడవండి. ఆపై పరుగు లాంటి నడకతో మొదలుపెట్టండి. రెండు రోజుల తర్వాత పరుగు వేగం అందుకుంటుంది. దీనివల్ల ఎక్కువ కెలోరీలు ఖర్చయి వేగంగా బరువు తగ్గుతారు. అంతే కాదు, కండరాలూ దృఢంగా మారతాయి.



- రక్తప్రసరణ సమస్యలు, అధికరక్తపోటు, గుండె సమస్యలూ అదుపులోకి వస్తాయి. శరీరం తీరైన ఆకృతి సంతరించుకుంటుంది. ఆరోగ్యకరమైన చర్మం సొంతమవుతుంది.
- కండరాలు దృఢంగా మారడంతోపాటూ, శరీరం కూడా తీరైన ఆకృతిలోకి వస్తుంది. పరుగు వల్ల మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం సగానికి తక్కువగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నాయి. ❑

# నేలపై కూర్చోవటం మంచిదే..

తినేటప్పుడూ, టివి చూసేటప్పుడూ కుర్చీల మీదో, మంచాలమీదో కూర్చుని తినేస్తుంటారు. గంటల తరబడి సోఫాలపై వాలిపోతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో వెన్ను, నడుము, తుంటిలో నొప్పి వంటివి తలెత్తుతాయి. అదే సమయంలో నేలమీద కూర్చోవడం వల్ల బోలెడు ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటంటే..



❖. నేలమీద కూర్చొని తినడం వల్ల.. ముందుకు వంగి తినాల్సి వస్తుంది. అలా చేసే క్రమంలో పొట్ట కండరాలు కదులుంటాయి. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సజావుగా సాగడానికి సాయపడే రసాలు విడుదలవుతాయి.

❖ గంటల తరబడి సోఫాల్లో కూర్చోవద్దు. ఆ అలవాటుని మానుకోలేకపోతుంటే గోడవారగా చాపవేసి కింద కూర్చుని వీపుని నిటారుగా ఉంచి, కాళ్లను చాచండి. దీనివల్ల నడుము కండరాలు బలపడతాయి. తరచూ కింద నుంచి లేవడం, కూర్చోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గుతుంది. ఆకలి అదుపులో ఉంటుంది. అలసట, శరీర బలహీనతలూ ఉకరతగ్గుతాయి.

❖ నేలమీద పద్మాసనంలో కూర్చోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. నడుము చుట్టూ ఉన్న కండరాల నొప్పి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేయటం వల్ల మిమ్మల్ని మీరు దృఢంగా మార్చుకో వచ్చు. ❑

# పనిని పద్ధతిగా చేద్దాం !

ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు.

◆ ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నదేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం.

◆ మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి. ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు.

◆ ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితోసమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు.

◆ మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి. ❑



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com

# సాబుదానా థాలీ పీట్




**కావలసినవి :** సగ్గు బియ్యం- ఒకటిన్నర కప్పు, బంగాళదుంపలు- రెండు, జీలకర్ర- అర టీస్పూన్, పల్లీలు- నాలుగు టేబుల్ స్పూన్లు, అల్లం-చిన్నముక్క, కొత్తిమీర- ఒక కట్ట, నిమ్మరసం-ఒకటీస్పూన్, పంచదార-ఒకటీస్పూన్, ఉప్పు- తగినంత, నూనె-తగినంత.

**తయారీ విధానం :** సగ్గుబియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టుకోవాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి. ఉదయాన్నే సగ్గుబియ్యంలో నీళ్లన్నీ తీసివేసి బంగాళదుంపల గుజ్జు వేసి కలుపుకోవాలి. జీలకర్ర, పల్లీలపొడి, అల్లం, కొత్తిమీర, పంచదార, నిమ్మరసం, తగినంత ఉప్పువేసి మరోసారికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి ఒక చెంచా నూనె వేసి పాన్‌పై సమంగా అంటేలా రాయాలి. అర చేతులకు కొద్దిగా నూనె రాసుకుని మిశ్రమాన్ని కొద్దిగా చేతుల్లోకి తీసుకుంటూ థాలీ పీట్‌లు ఒత్తుకోవాలి. వీటిని పాన్‌పై వేసి రెండు వేపులా కాల్చుకోవాలి. పాన్‌పెద్దగా ఉంటే ఒకేసారి రెండు మూడు థాలీ పీట్‌లు వేసి కాల్చుకోవచ్చు. చట్నీ లేదా టొమాటో కెచప్‌తో సర్వ్ చేసుకుంటే చాలా రుచిగా ఉంటాయి. ❑

## ముత్యాల ముగ్గు




16 చుక్కలు
6 వరుసలు
ఇటు అటే వదిలి
6 వరకు



- లక్ష్మీ ప్రసన్న
బి.ఎన్.రెడ్డి నగర్



15 చుక్కలు
8 చుక్కల వరకు మధ్య



ఎ. ప్రసూన్న
హన్మకొండ

# మళ్లీ భారత్ జోడో యాత్ర చేయాలి

## రాహుల్ గాంధీపై కాంగ్రెస్ ఒత్తిడి

### సిడబ్ల్యుసి సమావేశంలో ప్రత్యేక చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్21:** 2024 లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో జోష్ నింపేందుకు మరోసారి భారత్ జోడో యాత్ర నిర్వహించాలని రాహుల్‌గాంధీని కాంగ్రెస్ కోరింది. గతేడాది సెప్టెంబర్ నెలలో మొదలైన భారత్ జోడో యాత్ర తమిళనాడు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగింది. ఈసారి భారత్ జోడో యాత్రను రెండో దశను తూర్పు నుంచి పడమ వరకు నిర్వహించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు మరోసారి యాత్ర నిర్వహించాలని తామంతా రాహుల్ గాంధీని అభ్యర్థించామని కాంగ్రెస్ ఎంపీ కేసి



వేణుగోపాల్ గురువారం తెలిపారు. గురువారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో జోడో యాత్ర గురించి ప్రత్యేకంగా చర్చించారు. యాత్రపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో లోక్‌సభ ఎన్నికల వ్యూహం, ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటమి గురించి చర్చించారు. దీంతో పాటు పార్లమెంట్ నుంచి ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ గురించి నేతలు మాట్లాడారు. మరో రెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో కమిటీని ప్రకటిస్తామని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ తెలిపారు. 76 మంది కీలక నేతలు సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొన్నారని, 4 గంటల పాటు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. పార్లమెంట్ ఘటన, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సిడబ్ల్యుసీలో పలు తీర్మానాలు చేశామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడాది క్రితం తాము మూడో స్థానంలో ఉన్నామని, రాష్ట్రంలో జరిగిన అన్ని ఉప ఎన్నికల్లోనూ ఓడిపోయామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్,రాజస్తాన్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆశించామని కానీ, ఓడిపోయామన్నారు. మూడు రాష్ట్రాల్లో ఓటమి కాంగ్రెస్ పార్టీకి నిరాశ కలిగించిందని, ఎన్నికల ఫలితాల గురించి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు,ఇన్‌చార్జీలు వివరించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో బలంగా ఉందని, తమ ఓటు శాతం పదిలంగా ఉందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లడం తమకు ఆందోళన కలిగించడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారిస్తామని, ఆలస్యం చేయకుండా లోక్‌సభ అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నాగ్‌పూర్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఇది గుర్తుండిపోయే కార్యక్రమ అని చెప్పారు. ఐదు నుంచి పది లక్షల మంది ప్రజలు ఈ సభకు హాజరువుతారని తెలిపారు. సెప్టెంబర్ 7,2022న తమిళనాడు కన్యాకుమారి నుంచి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ప్రారంభించారు. దాదాపుగా 4080 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. జనవరి 2023లో జమ్మూ కాశ్మీర్‌లో ఆ యాత్ర పూర్తయింది. 126 రోజుల పాటు 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాల గుండా సుదీర్ఘంగా పాదయాత్ర చేశారు. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం గురించి రాహుల్‌గాంధీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.



## టి-20 పాక్ బ్యాటర్

# బాబర్ అగ్రస్థానం

### ర్యాంకింగ్స్‌ను విడుదల చేసిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** వన్డే ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ బ్యాటర్ అజామ్ వన్డేల్లో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇటీవల టాప్ పొజిషన్‌కి చేరుకున్న శుభమన్ గిల్ రెండో స్థానానికి పడిపోయాడు. అజామ్ 824 రేటింగ్స్‌తో టాప్ పొజిషన్‌కు చేరుకున్నాడు. టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ 810 రేటింగ్స్‌తో రెండో స్థానానికి పడిపోయాడు. స్టార్‌బ్యాటర్ విరాట్ కోహ్లి 775 రేటింగ్స్, కెప్టెన్ రోహిత్ శర్మకు 754 రేటింగ్స్‌తో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక టీ-20 బౌలింగ్ విభాగంలో ఇంగ్లాండ్ స్పిన్నర్ అదిల్ రషీద్ 715 రేటింగ్స్‌తో రెండు స్థానాలు మెరుగుపర్చుకుని నెంబర్ 1 ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.



## డోపింగ్‌లో పట్టుబడిన క్రికెటర్లు సస్పెన్షన్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** క్రీడ ఏదైనా క్రీడాకారులు నిషేధిత డ్రగ్స్ వాడటం నిషేధం. అలా వాడినట్లయితే డోపింగ్ పరీక్షల్లో దొరికిపోతారు. సాధారణంగా ఇలాంటి సంఘటనలు క్రికెట్‌లో బహు అరుదుగా ఉంటాయి. అలాంటిది ఇప్పుడు జింబాబ్వే ఆల్ రౌండర్లు వెస్లీ మాధేవెరే, బ్రాండన్ మవుతా డోపింగ్ పరీక్షల్లో పట్టుబడటంతో క్రికెట్ రంగంలో కలవరం మొదలైంది. ఇటీవల జరిగిన డోప్ పరీక్షల్లో వీరిద్దరూ నిషేధిత రిక్రియేషనల్ డ్రగ్ వాడినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో జింబాబ్వే క్రికెట్ బోర్డు వీరిద్దరిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. డోపింగ్ నిరోధక నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను జింబాబ్వే క్రికెట్ బోర్డు తక్షణమే వీరిద్దరినీ అన్ని క్రికెట్ కార్యాకలాపాల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించింది. విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో త్వరలోనే వీరిద్దరూ క్రమ శిక్షణా కమిటీ ముందు విచారణకు హాజరు కానున్నారు. కాగా ఇటీవల ఐర్లాండ్‌లో జరిగిన వన్డే, టీ-20 సిరీస్‌లో వీరిద్దరూ జట్టులో సభ్యులుగా ఉన్నారు. ఈ నెల 10వ తేదీన ఐర్లాండ్‌తో జరిగిన చివరి టీ-20 సిరీస్ మ్యాచ్‌లో వీరు తుది జట్టులో ఉన్నారు. 23 ఏళ్ల మాధేవెరే జింబాబ్వే తరపున మూడు ఫార్మాట్లలో 98 మ్యాచ్‌లు ఆడాడు. ఇక 26 ఏళ్ల మైతా 12 వన్డేలు, 10 టీ-20లు ఆడాడు.

## భారత్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా

# సంజయ్ సింగ్



### 40 ఓట్ల తేడాతో ఓడిన అనితషెరాన్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** భారత రెజ్లింగ్ సమాఖ్యకు (డబ్ల్యూఎఫ్ఐ) కొత్త అధ్యక్షునిగా సంజయ్ సింగ్ ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవికి గురువారం గట్టి పోటీ జరిగింది. ఈ పదవి కోసం 2010 ఢిల్లీ కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్, కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణం సాధించిన రెజ్లర్ అనిత షెరాన్‌కు, యూపీ రెజ్లింగ్ సమాఖ్య ఉపాధ్యక్షుడు సంజయ్ సింగ్‌కు మధ్య హోరా హోరీగా పోరు జరిగింది. అనితకు టాప్ రెజ్లర్లు మద్దతు ఇచ్చారు. అయితే 40 ఓట్ల తేడాతో చివరకు సంజయ్‌దే పై చేయిగా నిలిచింది. 47 ఓట్లలో సంజయ్ సింగ్‌కు 40 ఓట్లు పోలయ్యాయి. సంజయ్ రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు అనుచరుడిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం సంజయ్ కుమార్ సింగ్ ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సమాఖ్య ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు. 2019 నుండి భారత్ రెజ్లింగ్ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శిగాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఇదే ఎన్నికల్లో ఉపాధ్య పదవి కోసం రేసులో ఉన్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఓటమి పాలయ్యారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీ జనరల్, ట్రెజరర్, జాయింట్ సెక్రటరీస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోస్టులకు ఎన్నికలు జరిగాయి. కాగా అధ్యక్షునిగా ఎన్నికైన సంజయ్ సింగ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఇప్పటి వరకూ పనిచేసిన బ్రిజ్ భూషణ్ వివాదాస్పద వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ ఇటీవల బజ్‌రంగ్, వినేశ్, సాక్షి మల్లిక్ తదితరస్టార్ రెజర్లు ధర్నా చేశారు. ఇది దేశ వ్యాప్తంగా కలకలాన్ని రేకెత్తించింది. దీంతో కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ రెజ్లింగ్ సమాఖ్య పాలక వర్గాన్ని సస్పెండ్ చేసింది. వారి స్థానంలో రెజ్లింగ్ సమాఖ్య కార్యకలాపాలను పర్యవేక్షించే నిమిత్తం భారత ఒలింపిక్ సంఘం అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే ఈ కమిటీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రయత్నించగా కోర్టు కేసుల కారణంగా ఆ ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది మే 7వ తేదీన రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఆ సమయంలో క్రీడా మంత్రిత్వ శాఖ ఈ ఎన్నికలను నిలిపివేసింది. ఆ తర్వాత జూన్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. తదుపరి జూలై 4వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. కానీ జూలై 6వ తేదీన ఎన్నికలను నిర్వహించాలని రిటర్నింగ్ అధికిరి నిర్ణయించారు. కానీ తమకూ ఓటు హక్కు ఉందని గుర్తింపు కోల్పోయిన ఐదు సంఘాలు కోర్టును ఆశ్రయించడంతో అప్పుడు కూడా ఎన్నికలు వాయిదా వేశారు. ఇక పంజాబ్-హరియాణా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికలు మరో సారి వాయిదా పడ్డాయి. చివరకు ఈ నెల 21వ తేదీన రెజ్లింగ్ సమాఖ్య పాలకవర్గానికి ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఖరారైంది.

# రెజ్లింగ్ క్రీడ వదిలేస్తున్నా

## ఏడ్చేసిన సాక్షి మాలిక్


**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రెజ్లింగ్ క్రీడ అయిన కుస్తీని వదిలేస్తున్నట్లు ప్రముఖ రెజ్లర్ సాక్షి మాలిక్ ప్రకటించారు. భారత రెజ్లింగ్ సమాఖ్యకు జరిగిన ఎన్నికల్లో లైంగిక వేధింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇటీవల వరకూ అధ్యక్షునిగా పనిచేసిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌కు సన్నిహితుడైన సంజయ్ సింగ్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల సాక్షి మాలిక్ తీవ్ర ఆవేదనకు గురైంది. ఈ నేపథ్యంలో రెజ్లింగ్ ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా సాక్షి మాలిక్ ఏడ్చేసింది. లైకింగ్ వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు విజయం సాధించడం మహిళా రెజ్లర్లను కలిచివేసిందన్నారు. తమకు న్యాయం చేయలని 40 రోజులుగా రోడ్లపై ధర్నాలు చేపట్టామని, తమ ఆందోళనలకు దేశ వ్యాప్తంగా ప్రజలు అండగా నిలిచారన్నారు. కానీ రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల్లో తమ అభ్యర్థి అనిత ఓటమి చెందడం తామంతా తీవ్ర భావోద్వేగానికి లోనైనట్లు తెలిపారు. బ్రిజ్ భూషన్ బిజినెస్ భాగస్వామి విజయం సాధించారని, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఎన్నిక కావడంతోనే తాము రెజ్లింగ్ క్రీడకు వీడ్కోలు పలుకుతున్నట్లు స్పష్టం



చేశారు. సంజయ్ గెలుపును తట్టులోకపోయిన సాక్షి మాలిక్ మీడియా సమావేశం నుండి ఏడ్చుకుంటూ బయటకు వెళ్లిపోయారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా సంజయ్ సింగ్ ఎన్నిక కావడం రెజ్లింగ్ భవిష్యత్ అంధకారంలోకి వెళ్లినట్లు ఉందని రెజ్లర్ వినోశ్ పోగట్ తెలిపారు. తమకు స్వల్ప స్థాయిలో మాత్రమే నమ్మకం ఉందని, తమకు న్యాయం జరుగుతుందని ఆశ ఉన్నట్లు ఆమె వెల్లడించారు. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తాము ఇంకా పోరాడుతూనే ఉన్నామని చెప్పారు

# పాక్‌లో భారీగా క్షీణించిన కార్ల విక్రయాలు

**ఇస్లామాబాద్, డిసెంబరు 21:** పొరుగుదేశం పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. తీవ్ర ద్రవ్యోల్బణంతో విలవిల్లాడుతోంది. ప్రతి విషయం లోనూ భారత్‌లో పోటీపడే దాయాది దేశంలో గత నెల కారు సేల్స్ మరింత దిగజారిపోయాయి. పాక్‌లో నెలకొన్న గడ్డు చొప్పున పడిపోయాయి. అమ్మకాలు భారీగా పడిపోవడంతో టయోటా, సుజుకీ, హోండాతో సహా అనేక కార్ల తయారీదారులు గత నెలలో తమ ప్లాంట్లలో ఉత్పత్తిని నిలిపివేశారు. ఇక ఈ యేడాది జులై నుంచి అక్టోబర్ మధ్య పాక్‌లో మొత్తం 20,871 కార్లు అమ్ముడయ్యాయి. వీటితో పాటు మోటార్‌సైకిళ్లు, మూడు చక్రాల వాహనాల పరిస్థితి కూడా దాదాపు ఇదే స్థితిని ఈగణాంకాలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. నవంబరు నెల మొత్తంలో పాకిస్థాన్‌లో కార్ల విక్రయాలు 5వేల మార్కును దాటడం చాలా కష్టమైపోయింది. ఇదే సమయంలో భారత్ సగం రోజుల్లోనే ఆ సంఖ్య కంటే ఎక్కువ కార్లను అమ్మింది. సుజుకీ, ఇండస్‌మోటార్, హోండా అట్లాస్ కార్ వంటి ప్రధాన వాహన తయారీ సంస్థల విక్రయాలు వరుసగా 72, 71 మరియు 49శాతం రకంగా ఉంది. పాకిస్థాన్ ఆటోమోటివ్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రకారం నవంబరు 2023లో 4,875 కార్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే కాలంలో 15,432 కార్లను



స్థానిక డీలర్లు విక్రయించారు. ఇక భారత్ విషయానికి వస్తే, గతనెలలో 3.60లక్షల కార్ల విక్రయాలునమోదయ్యాయి. అంటే పాక్ నెల మొత్తం విక్రయాలు ఇండియాలో కేవలం 12 గంటల్లోనే జరిగాయన్న మాట. దేశంలోని ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న కార్ల ధరలు, కొనుగోలు శక్తి మందగించడం వంటి అనేక అంశాలు ఈ క్షీణతకు కారణమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. డిమాండ్ పడిపోవడం, కరెన్సీ తరుగుదల, అధిక పన్నులు, ఖరీదైన ఆటో ఫైనాన్సింగ్ కారణంగా పెరిగిన ధరల తో పాక్ ఆటోమోటివ్ పరిశ్రమ ప్రస్తుతం పోరాడుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు లాభాల్లో ముగిసాయి. అంత ర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల అమ్మకాలకు దిగడంతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, హెచ్‌డిఎఫ్‌సి,రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరికి సెన్సెక్స్ 358.79 పాయింట్లు పెరిగి 70,865.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104.90 పాయింట్లు పెరిగి



21,255.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.27గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సోనీతో విలీనం విషయంలో గడువు పొడిగింపు లభించే అవకాశం ఉండడంతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు 4శాతం మేర లాభపడ్డాయి. ఎన్ఎస్ఇలో రూ.12 పెరిగి రూ.266 వద్ద ముగిసాయి. పెప్సికో ఇండియా ప్రాంఛైజీ వరుణ్ బేవరేజెస్ షేర్లు కూడా రాణించాయి. దక్షిణాఫ్రికాకు చెందిన ది బేవరేజెస్ కంపెనీని కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. గురువారం కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో 3.56శాతం మేర రాణించి రూ.1298 వద్ద ముగిసాయి. కమర్షియల్ వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అశోక్ లేల్యాండ్‌కు తమిళనాడు రోడ్డు రవాణా సంస్థ నుంచి 552 బస్సుల సరఫరాకు ఆర్డర్ వచ్చింది. ప్రజారవాణా కోసం ఈ బస్సులను వినియోగించనున్నారు. మరికొన్ని నెలల్లో ఈ బస్సులను సరఫరా చేయనుంది. ఇప్పటికే 18,477 బస్సులను అశోక్ లేలాండ్ సరఫరాచేసింది.

## నిరాశపరిచిన బెంచ్‌మార్క్ సొల్యూషన్స్ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 21:** బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ ఐపిఒ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒ పెట్టుబడి దారులతో దోబూచులాట ఆడింది. వాస్తవానికి బిఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.80 ధర వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఇది



కంపెనీ గరిష్ట ఇష్యూ ధర రూ.66 కంటే 21.21 శాతం అధికం. అయితే కొద్ది సేపటికే స్టాక్ ధర 16శాతం మేర క్షీణించటంతో ఇన్వెస్టర్ల సంతోషం ఆవిరైపోయింది. ఐపిఒ ఊరించి ఉసూరుమరిపించడంతో ఐపిఒల్లో షేర్లు అలాట్ అయినవారు కూడా ఆందోళన చెందుతున్నారు. బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ ఐపిఒ పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందనను పొందినప్పటికీ డీలా పడింది. ఇష్యూ రిటైల్ కేటగిరీ 590.26 రెట్లు, ఇతర కేటగిరీలు 357.89 రెట్లు సబ్‌స్క్రైబ్ పొందాయి. అలాగే ఐపిఒలో పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించింది.

## రికార్డుస్థాయిలో ఇళ్ల విక్రయాలు

**ముంబై, డిసెంబరు 21:** ఈ యేడాది దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ జెఎల్ఎల్ ఇండియా గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఈ యేడాది 2008 తర్వాత అత్యధిక ఇళ్ల అమ్మకాలు జరిగాయి. ప్రస్తుత కేలండర్ యేడాదిలో 2008 కంటే రికార్డు స్థాయిలో 2,60,000 యూనిట్ల ఇళ్లు విక్రయం కావొచ్చని అంచనా వేసింది. జెఎల్ఎల్ ఇండియా 2023 విశ్లేషణ నివేదికలో మొదటి నెలల్లోనే 1,96,277 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఇవి 2022లో జరిగిన



మొత్తం అమ్మకాల్లో 91శాతానికి సమానం. జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణానికి సంబంధించి ఆర్‌బిఐ తీసుకునే చర్యల ఆధారంగా 2024లో తగ్గే అవకాశం ఉండడం వంటి పరిణామాలు నివాస రంగంలో మరింత వృద్ధికి వీలుంటుందని జెఎల్ఎల్ ఇండియా రీసెర్చ్ హెడ్ సమంతక్ దాస్ చెప్పారు. ఇదే సమయంలో కొనుగోలుదారుల నుంచి లభిస్తున్న స్పందనతో బలమైన అమ్మకాలను డెవలపర్లు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. రూ.50-70 లక్షల ధర కలిగిన మిడ్-సెగ్మెంట్ విభాగంలో అత్యధిక అమ్మకాలు నమోదయ్యాయి. ఈ యేడాది మొదటి 9 నెలల్లో 45,592 ఇళ్లు విక్రయించబడ్డాయి. దీని తర్వాత 42,919 యూనిట్లతో ప్రీమియం ఇళ్లు రూ.1.5-3 కోట్ల మధ్య, తక్కువసెగ్మెంట్‌లో రూ.50లక్షల కంటే తక్కువ ఇళ్లు 38,307 యూనిట్లు అమ్ముడయ్యాయి.

## ఐనాక్స్ ఇండియా లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 21:** క్రయోజెనిక్ ట్యాంక్ తయారీ కంపెనీ ఐనాక్స్ ఇండియా లిమిటెడ్ ఐపిఒ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. గురువారం ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో దాదాపు 44 శాతం ప్రీమియం ధర వద్ద జాబితా చేయబడింది. షేర్లు బిఎస్ఇలో 42శాతం రూ.933.15 ధర వద్ద లిస్టింగ్ కాగా, ఎన్ఎస్ఇలో 43.89 శాతం ప్రీమియం ధర రూ.949.65 వద్ద అడుగుపెట్టింది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధర 627-660గా నిర్ణయించింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబరు 14న తెరచుకోగా డిసెంబరు 18న ముగిసింది. ఇష్యూ ముగింపు రోజున ఐపిఒ 61.28 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం కంపెనీ ఇష్యూ చేసిన 1,54,77,670 షేర్లకు వ్యతిరేకంగా 94,84,24,268 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ వాటా 147.80 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్



కేటగిరీ 50.20 రెట్లు, రిటైలర్ల పోర్షన్ 15.29 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ లాట్ పరిమాణాన్ని 22 షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఇన్వెస్టర్ పాల్గొనాలంటే కనీసం రూ.14,520 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభంలో 17శాతం వృద్ధిని రూ.151.7 కోట్లకు నమోదు చేసింది. అదే కాలంలో ఆదాయం 23.4 శాతం పెరిగి రూ.966 కోట్లకు చేరుకుంది.

## భారీగా పెరిగిన యుపిఐ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నెల వారీ బులెటిన్ విడుదల చేసింది. తాజా డేటా ప్రకారం యుపిఐ ఆధారిత లావాదేవీలు డిసెంబరు 2023లో మొత్తంగా రూ.17.4 లక్షల కోట్లకు చేరుకున్నాయి. యుపిఐ ప్లాట్‌ఫారమ్‌లో వ్యాపారి లావాదేవీలు యేడాది ప్రాతిపదికన 74శాతం పెరిగినట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన బులెటిన్‌లో తెలిపింది. ఈ క్రమంలో మొత్తంగా 6.5 బిలియన్ల లావాదేవీలను నమోదు చేశాయి. డిసెంబరు 2023 ఆర్‌బిఐ బులెటిన్‌లో డిజిటల్ లావాదేవీలు నవంబర్ 2023లో ప్రధాన చెల్లింపు వ్యవస్థల్లో బలమైన వృద్ధిని నమోదు చేశాయని పేర్కొంది. పండుగ అమ్మకాల కారణంగా ఇ-కామర్స్ ఆర్డర్ వాల్యూమ్‌లు యేడాది ప్రాతిపదికన 37శాతం పెరిగాయి. సంవత్సరంలో మొత్తం అమ్మకాలలో 50శాతానికిపైగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా జరిగాయని నివేదిక పేర్కొంది. ఇటీవల రిజర్వ్ బ్యాంకు దేశంలోని విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కోసం యుపిఐ చెల్లింపుల లావాదేవీల పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు డిసెంబరు 8న మానిటరీ ప్రకటన సమయంలో స్పష్టం చేసింది. యుపిఐ చెల్లింపులు గడచిన 5యేళ్ల ప్రయాణాన్ని, పురోగతిని గమనిస్తే 2017-18 ఆర్థిక సంవత్సరంలో ట్రాన్సాక్షన్లు 92 కోట్ల నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 8,375 కోట్లకు పెరిగినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కె కరాద్ పేర్కొన్నారు.



# వాణిజ్యం

## 3 ఐపిఒలకు సెబి గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా మూడు కంపెనీల లిస్టింగ్ ప్రణాళికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జాబితాలో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్, బిఎల్ఎస్ ఈసర్వీసెస్, పాప్యులర్ వెహికల్స్ చేరాయి. పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు ఈ మూడు కంపెనీలూ సెబీకి ఆగస్టు-అక్టోబర్ మధ్యకాలంలో ముసాయిదా ప్రాస్పెక్టస్‌లను దాఖలు చేశాయి. తాజాగా అనుమతులు పొందాయి. ఐపిఒలో భాగంగా జ్యోతి సిఎన్‌సి ఆటోమేష్ రూ.1000 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేసే యోచనలో ఉంది. ప్రాస్పెక్టస్ ప్రకారం ఇష్యూ నిధులను



రుణ చెల్లింపులు, దీర్ఘకాలిక వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. కంపెనీ ప్రధానంగా కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ (సిఎన్‌సి) మెషీన్లను తయారుచేస్తోంది. జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ విభిన్న రంగాల నుంచి కస్టమర్లను కలిగి ఉంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా బిఎల్ఎస్ ఈసర్వీసెస్ 2.41 కోట్ల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. ప్రాస్పెక్టస్ ప్రకారం ఇష్యూ నిధులను టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పటిష్టపరచుకోవడం, నూతన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడం, ప్రస్తుతమున్న ప్లాట్‌ఫామ్స్‌ను కన్సాలిడేట్ చేసుకోవడం తదితరకార్యకలాపాలకు వినియోగగించనుంది. అంతేకాకుండా బిఎల్ఎస్ స్టోర్ల ఏర్పాటు, ఇతర సంస్థల కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కూడా వెచ్చించనుంది. వీసా, కాన్సులర్ సర్వీసులందించే బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్‌కు ఇది అనుబంధ కంపెనీ. ఆటోమోటివ్ డీలర్‌షిప్స్ కంపెనీ పాప్యులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.250 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి అదనంగా మరో 1.42 కోట్ల షేర్లను బన్యన్ ట్రీ గ్రోత్ కేపిటల్-2 ఎల్ఎల్‌సి విక్రయానికి ఉంచనుంది. ఈక్విటీ జారీ నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. ఆటో దిగ్గజాలు మారుతి, హోండా, జెఎల్ఆర్ ప్యాసింజర్ వాహనాల డీలర్‌షిప్స్ నిర్వహిస్తోంది. టాటా మోటార్స్ వాణిజ్య వాహన డీలర్ షిప్స్‌ను కూడా కలిగి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.